19-10-25 Samayam_Layout 1 10/19/2025 1:30 AM Page 1

S TV SAMAYAM

epaper.samayamdaily.net
APTEL/2006/18267
# సమయం
మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

సమయం
విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 19 | సంచిక: 18 | ఎడిటర్ : విక్రం కుమార్ | ఆదివారం 19 అక్టోబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |

# బీసీ బంద్ ప్రశాంతం

## రాష్ట్రవ్యాప్తంగా రోడ్డెక్కిన బీసీలు

- 42శాతం రిజర్వేషన్ల అమలుకు డిమాండ్
- పార్టీలకు అతీతంగా నిరసనలు, ఆందోళనలు
- బంద్‌లో పాల్గొన్న రాజకీయ పార్టీల నేతలు
- అంబర్‌పేటలో కిందపడ్డ హన్మంతరావు






**బీసీలకు రిజర్వేషన్లలో న్యాయమైన వాటా కోసం బీసీ ఐకాస చేపట్టిన బంద్ తెలంగాణవ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాయి. ఈ బంద్‌కు రాష్ట్రంలోని కాంగ్రెస్, భాజపా, భారత రాష్ట్ర సమితి, సీపీఐ, సీపీఎం, టీజేఎస్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, మావోయిస్టు పార్టీలతోపాటు ఎమ్మార్పీఎస్, మాలమహానాడు, ఆదివాసీ, గిరిజన, మైనార్టీ, విద్యార్థి, ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించాయి. అయితే బస్సుల బందుతో ప్రయాణి కులు ఇబ్బంది పడ్డారు. గ్రామాలకు వెళ్లాలనుకున్న వారు ఇబ్బందులు పడ్డారు. దీంతో బంద్ పట్ల వారు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.**



**హైదరాబాద్, అక్టోబర్ 18:** బంద్‌కు మద్దతుగా బీసీ సంఘాలు నిరసన చేపట్టాయి. జిల్లా కేంద్రాల్లోని ఆర్టీసీ డిపోల ముందు బీసీ సంఘాలు ఆందోళనకు దిగాయి. డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా ఎక్కడికక్కడ నేతలు అడ్డుకుంటున్నారు. బంద్‌లో పాల్గొని దుకాణాలు, వ్యాపార సంస్థలు మద్దతు తెలుపుతున్నాయి. బంద్ కారణంగా హైదరాబాద్‌లో పలు చోట్ల ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. ఉప్పల్, చెంగిచర్ల డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా నేతలు అడ్డుకున్నారు. కూకట్‌పల్లి బస్ డిపోలో దాదాపు 125 ఆర్టీసీ బస్సులు నిలిచిపోవడంతో ప్రజా రవాణా పూర్తిగా స్తంభించిపోయింది. బంద్ కారణంగా రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి.

మిగతా 2 లో

### తెలంగాణ ఉద్యమ తరహాలో పోరాటం

- అప్పడే బీసీలకు రాజ్యాధికారం సాధ్యం
- బంద్‌లో పాల్గొన్న ఎంపీ ఈటల





# కొలువుల పండుగ



### అనేది కేవలం ఉద్యోగం కాదు..

# భావోద్వేగం

**నాయకులం తాత్కాలికం.. అధికారులే శాశ్వతం**

- తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలి
- ప్రజలకు మేలు చేసే పనులు కొనసాగించాలి
- నేను మళ్లీ సీఎం కాకపోవచ్చు.. మీరు ఉద్యోగులుగా ఉంటారు
- గ్రూప్-2 నియామక పత్రాల పంపిణీలో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 18 :** నాయకులం తాత్కాలికం.. అధికారులే శాశ్వతం అని రేవంత్ రెడ్డి అన్నారు. రేపటి రోజున నేను ముఖ్యమంత్రిగా ఉండకపోయినా.. మీరు మాత్రం అధికారులుగానే ఉంటారు. ప్రజలకు మేలు చేసే పనులేవీ ఆపకుండా కొనసాగించాలని కోరారు. గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. నాకంటూ ప్రత్యేకమైన సైన్యం, వ్యవస్థ లేదు. అందరం ప్రజలకు సేవకులమే అని అన్నారు.

మిగతా 2 లో


# గతాన్ని మరచి మాట్లాడొద్ద

## పాక్‌కు మరోమారు రాజ్‌నాథ్ హెచ్చరిక

**లక్నో:** పాక్ గతాన్ని మరచి ప్రేలాపనలు పేలితే చావుదెబ్బ తప్పదని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటు హెచ్చరికలు చేశారు. ఆపరేషన్ సింధూరంను మరచిపోయి మాట్లాడొద్దని హెచ్చరించారు. పాక్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉందని గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్ ట్రైలర్ మాత్రమేనని మరోమారు దాయాది

మిగతా 4 లో





## పాకిస్థాన్ వైమానిక దాడి

ముగ్గురు అఫ్గాన్ క్రికెటర్లు మృతి

02



## రామ్ గోపాల్ వర్మపైలో కేసు

- హిందూ దేవుళ్లు, ఆర్మీని కించపరిచారని ఆరోపణ
- ఆర్జీవీతో పాటు ఇంటర్వ్యూ చేసిన యాంకర్‌పైనా కేసు

2

# ఉద్యోగులకు శుభవార్త

## ప్రభుత్వ ఉద్యోగులకు ఒక నెల డీఏ పెంపు

- నవంబర్ 1 నుంచి పెరిగిన డీఏ అమలు
- ప్రభుత్వంపై నెలకు రూ. 160 కోట్ల అదనపు భారం
- పోలీసులకు ఈఎల్ బకాయిల విడుదలకు గ్రీన్ సిగ్నల్
- ఆర్టీసీ ఉద్యోగులకు దీపావళిలోగా ప్రమోషన్లు
- ఉద్యోగాల సంఘాల నేతలతో భేటీలో చంద్రబాబు

05



## అది మసీదు కాదు.. ఆలయం

ఆదినా మసీదుపై మరోమారు వివాదం..

ఎంపీ యూసుఫ్ పోస్ట్‌తో తిరిగి గందరగోళం

04



# జీఎస్టీ సంస్కరణలతో కొనుగోళ్ల జోరు

- అనుకున్న దాన్ని మించి ప్రజలకు మేలు
- ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్



**న్యూఢిల్లీ, అక్టోబర్ 18:** ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరుగుతున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాము అనుకున్న దానికన్న ఎక్కువగానే ప్రజ లకు మేలు జరుగుతోందన్నారు. దసరా సమయంలో ప్ర జలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోందని చెప్పారు. జీఎస్టీ 2.0పై కేంద్రమంత్రులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

మిగతా 4 లో

## ఎంపీల నివాస సముదాయంలో అగ్నిప్రమాదం

02

ఫైర్ ఇంజిన్లు రావడంతో తప్పిన ముప్పు



## రిజర్వేషన్లు సాధిస్తాం

- అందరి ఆమోదంతోనే ముందుకు..
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి

02



19-10-25 Samayam_Layout 1 10/19/2025 1:30 AM Page 2





# పాకిస్థాన్ వైమానిక దాడి

### ముగ్గురు అఫ్గాన్ క్రికెటర్లు మృతి

**ఢిల్లీ, అక్టోబర్18:** పొరుగు దేశాలతో ప్రశాంతంగా ఉండాలని పాకిస్థాన్‌కు అస్సలు అనిపించదేమో. మొన్నటివరకూ భారత్ మీదకు వచ్చి చావు దెబ్బతిన్న పాక్.. ఈసారి మరో సరిహద్దు దేశం అఫ్గానిస్థాన్‌పై దాడులకు పాల్పడింది. ఈస్టర్న్ పాక్టికా ప్రావిన్స్‌పై పాకిస్థాన్ వైమానిక దాడి చేసింది. ఈ ఘటనలో 8 మంది ప్రాణాలు కోల్పోగా, మరో ఏడుగురు గాయపడ్డారు. మృతుల్లో ముగ్గురు దేశవాళీ క్రికెటర్లు ఉన్నట్లు అఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డు (ఏసీబీ) తెలిపింది. దీంతో వచ్చే నెలలో పాకిస్థాన్, శ్రీలంక జట్లతో తలపడబోయే ముక్కోణపు సిరీస్ నుంచి వైదొలుగుతున్నట్లు ఏసీబీ ప్రకటించింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలియజేస్తూ పోస్టు పెట్టింది. "పాక్టికా ప్రావిన్స్‌లోని ఉర్గున్ జిల్లాకు చెందిన ముగ్గురు క్రికెటర్లు పాక్ వైమానిక దాడిలో ప్రాణాలు విడిచారు. పాక్ ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన దాడిలో అఫ్గాన్ పౌరులు మృతి చెందారు. దీనిపై అఫ్గాన్ క్రికెట్ బోర్డు తీవ్ర విచారం వ్యక్తం చేస్తోంది. ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోగా.. అందులో ముగ్గురు క్రికెటర్లు ఉన్నారు. పాక్టికా ప్రావిన్స్ రాజధాని శరణకు స్నేహపూర్వక మ్యాచ్ ఆడేందుకు వెళ్లిన ముగ్గురు క్రికెటర్లు కబీర్ అఘా, సిబ్గుతుల్లా, హరూన్ తిరిగి ఉర్గున్ వస్తుండగా ఈ దాడి జరిగింది. వారి మృతి అఫ్గాన్ అథ్లెట్, క్రికెటింగ్ ఫ్యామిలీకి తీరని లోటుగా భావిస్తున్నాం. మృతుల కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. వచ్చే నెలలో జరగబోయే ముక్కోణపు టీ20 సిరీస్ నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నాం. ఇందులో పాకిస్థాన్ కూడా ఆడుతుండటంతోనే వైదొలుగుతున్నాం. ఘటనలో గాయపడిన పౌరులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాం" అని ఏసీబీ వెల్లడించింది.

# రామ్ గోపాల్ వర్మపై కేసు

### హిందూ దేవుళ్లు, ఆర్మీని కించపరిచారని ఆరోపణ

### ఆర్జీవీతో పాటు ఇంటర్వ్యూ చేసిన యాంకర్‌పైనా కేసు



**హైదరాబాద్, అక్టోబర్18:** వివాదాలకు కేంద్ర బిందువుగా నిలిచే ప్రముఖ సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి చట్టపరమైన చిక్కులను ఎదుర్కొంటున్నారు. ఓ టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు గాను ఆయనతో పాటు సదరు కార్యక్రమ యాంకర్‌పై కూడా రాజమండ్రిలో కేసు నమోదైంది. హిందూ ఇతిహాసాలు, దేవతలు, భారత సైన్యంతో పాటు ఆంధ్రులను కించపరిచేలా వర్మ మాట్లాడారని ఆరోపిస్తూ ఈ ఫిర్యాదు దాఖలైంది. వివరాల్లోకి వెళితే, రాజమండ్రికి చెందిన న్యాయవాది, రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్.. రాజమండ్రి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఓ టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో రామ్ గోపాల్ వర్మ చేసిన వ్యాఖ్యలు సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టేలా ఉన్నాయని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. మహిళా యాంకర్ కూడా ఉద్దేశపూర్వకంగానే వర్మను వివాదాస్పద ప్రశ్నలు అడిగి ప్రోత్సహించారని ఆరోపించారు. వర్మ చేస్తున్న ఇలాంటి పనుల వెనుక విదేశీ టెర్రరిస్టుల హస్తం ఉండవచ్చని కూడా ఆయన అనుమానం వ్యక్తం చేశారు. మేడా శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించిన త్రీ టౌన్ పోలీసులు, దర్శకుడు రామ్ గోపాల్ వర్మతో పాటు సదరు యాంకర్‌పై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. కాగా, గతంలో కూడా వర్మపై తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల్లో పలు అంశాలపై కేసులు నమోదైన సంగతి తెలిసిందే.

# త్వరలో మోడీని కలుస్తాం: పీసీసీ చీఫ్

**హైదరాబాద్,అక్టోబర్ 18 :** బీసీ బంద్‌లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అంబర్‌పేట్ చౌరస్తా దగ్గర నిర్వహించిన ర్యాలీలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బంద్ విజయవంతమైందని పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారని తెలిపారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు ఉన్న చిత్తశుద్ధి ఏ పార్టీకి లేదు. కుల సర్వే చేశాం. జీవో ఇచ్చాం. బీసీ బిల్లుకు ఆమోదం తెలపాలని త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ప్రధాని మోదీని కలుస్తాం. ప్రభుత్వ పరంగా 42 శాతంతో ఎన్నికలకు వెళ్లాలని చూస్తున్నాం. సాధ్యాసాధ్యాలు పరిశీలించిన తర్వాత స్థానిక ఎన్నికలపై నిర్ణయం తీసుకుంటాం అని పేర్కొన్నారు.

# బీసీ బంద్ ప్రశాంతం

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నేతలు, కులసంఘాల నేతలు, కార్యకర్తలు బంద్‌లో పాల్గొన్నారు. బీసీ సంఘాల నేతలు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సికింద్రాబాద్‌లో బీసీ బంద్ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణెళిశ్‌తో కలిసి మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సికింద్రాబాద్‌లోని జూబ్లీ బస్టాండ్ వద్ద జరిగిన ధర్నాలో భాజపా ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఎంజీబీఎస్ వద్ద తెలంగాణ బీసీ ఐకాస నేతలు బైఠాయించి బస్సులను అడ్డుకున్నారు. మహబూబ్‌నగర్ ఆర్టీసీ డిపో ముందు ధర్నాలో భారత రాష్ట్ర సమితి నేత శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. నిజామాబాద్, వికారాబాద్ ఆర్టీసీ డిపోల ముందు నేతలు ఆందోళనకు దిగారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ సంఘాల బంద్‌తో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. వరంగల్‌లో పలు బస్టాండ్లు వెలవెలబోయాయి. బంద్‌లో పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. బీసీ ఐకాస చేపట్టిన బంద్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా



వ్యాప్తంగా ప్రశాంతంగా సాగింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాయి. పలు చోట్ల నాయకులు నిరసనలు, ర్యాలీలు చేపట్టారు. మరోవైపు బంద్‌ను శాంతియుతంగా నిర్వహించుకోవాలని డీజీపీ సూచించడంతో ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగలేదు. హైదరాబాద్ అంబర్‌పేట్ ప్రాంతంలో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ.. బీసీ సంఘాల నాయకులు బంద్ చేపట్టారు. ఈ బంద్‌కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది. అయితే బంద్ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు పాల్గొన్నారు. వి.హనుమంతరావుతో సహా కాంగ్రెస్ నేతలు బ్యానర్లు, ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ.. ర్యాలీగా ముందుకు సాగారు. ఈ నేపథ్యంలో ర్యాలీలో వి.హనుమంతరావు ప్లెక్సీ పట్టుకుని నడుస్తుండగా.. అది అడ్డువచ్చి కిందపడిపోయారు. వెంటనే స్పందించిన కాంగ్రెస్ నేతలు వి.హనుమంతరావును పైకి లేపారు. అనంతరం ర్యాలీ యథావిధిగా కొనసాగింది. వి.హనుమంతరావు కొద్దిసేపు విశ్రాంతి తీసుకుని అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. కాగా, బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి, కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు పాస్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# బంద్‌తో క్యాబ్, ఆటోలకు డిమాండ్

### డబుల్ రేట్లు వసూలు చేయడంపై జనం ఆగ్రహం

### కరీంనగర్‌లోని హోటల్ శ్వేతపై దాడి

**హైదరాబాద్, అక్టోబర్ 18:** తెలంగాణ వ్యాప్తంగా బీసీ బంద్ కొనసాగుతున్న వేళ ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు.. ఎక్కడికక్కడ ఆర్టీసీ బస్సుల్లో వాహనాలు నిలిచిపోయాయి. ఈ క్రమంలోనే హైదరాబాద్ లోని ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద ప్రైవేటు క్యాబ్ దందా జోరుగా సాగుతోంది. బస్సులు నడవకపోవడంతో ఎలాగూ క్యాబుల్లో ప్రయాణించాలి కాబట్టి చార్జీలు భారీగా పెంచారు. ప్రయాణికుల నుంచి అధికశాతం ఛార్జీలు వసూలు చేయడంతో లబోదిబోమంటున్నారు. ఉప్పల్ నుంచి హనుమకొండకు క్యాబ్ డ్రైవర్లు డబుల్ ఛార్జీలు వసూలుచేస్తున్నారు. సాధారణ రోజుల్లో రూ.300 తీసుకుంటుండగా.. నేడు బంద్ ప్రభావం కారణంగా రూ.700 వసూలు చేస్తున్నారు. నగరంలోని సిటీ బస్సులన్నీ డిపోలకే పరిమితం అవడంతో సొంత ఊర్లకు వెళ్లేవారు నానా తంటాలు పడుతున్నారు. ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుంటున్నారు. మెట్రో రైళ్ల సర్వీసులు యథావిధిగా కొనసాగుతుండటంతో మెట్రో కిక్కిరిసిపోయింది. ప్రధాన మెట్రో స్టేషన్ల వద్ద, ముఖ్యంగా ఉప్పల్, ఎల్బీ నగర్, అమీర్ పేట్ వంటి కేంద్రాల్లో భారీగా ప్రయాణికులు చేరుకుంటున్నారు. హైదరాబాద్‌లో ఎంజీబీఎస్ ముందు బీసీ సంఘాల నేతల ఆందోళన చేపట్టారు. జూబ్లీ బస్ స్టేషన్ లో బీసీ సంఘాలు బైఠాయించాయి. జేబీఎస్ దగ్గర బంద్‌లో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. రాజేంద్రనగర్, దిల్‌సుఖ్‌నగర్, బండ్లగూడ, హయత్‌నగర్, బర్కత్‌పురా, ఇబ్రహీంపట్నం సహా ఆర్టీసీ డిపోల్లో బస్సులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాలు బంద్ చేపట్టాయి. హైదరాబాద్ లోని దిల్ సుఖ్ నగర్ బస్ డిపో వద్ద బీసీ బంద్ ఉద్ధృతంగా సాగుతోంది. ఉదయం నుంచే రో÷–డడెక్కి బీసీ సంఘాల నేతలు, వివిధ పార్టీల నాయకులు వ్యాపార సంస్థలను బంద్ చేయిస్తున్నారు. ప్రైవేటు బస్సులను అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. దీంతో పోలీసులకు, బీసీ సంఘాల నేతలకు మధ్య వాగ్వాదం చెలరేగింది. బీసీ బంద్ జరుగుతున్న వేళ కరీంనగర్‌లోని హోటల్ శ్వేత తెరచి ఉంచారు. దీంతో సీపీఐ నాయకులు హోటల్ లోకి వెళ్లి ఫర్నిచర్, సామాగ్రి ధ్వంసం చేశారు. హోటల్ మూసివేసి బంద్ లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అయినా హోటల్ నిర్వాహకులు పట్టించుకోకపోవడంతో ధ్వంసం చేశారు.

# సొంత నిర్ణయాలు వద్దు

**హైదరాబాద్, అక్టోబర్18:** ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులను అమలు చేయటంలో నిర్ల క్ష్యంగా వ్యవహరించవద్దని ముఖ్యమంత్రి రే వంత్‌రెడ్డి అన్ని విభాగాల ముఖ్య కార్యదర్శు లు, కార్యదర్శులు, విభాగ అధిపతులను హె చ్చరించారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలు లో అలసత్వాన్ని సహించేది లేదన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు పూర్తయినప్పటికీ కొందరు అధికారుల పనితీ రులో మార్పు లేదని అసంతృప్తి వ్యక్తం చేశా రు. ఇప్పటికైనా అలసత్వం వీడాలని అన్నారు. ఎవరికివారు సొంత నిర్ణయాలు తీసుకొని ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దని, అన్ని విభాగాల సమన్వయంతో ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు, కార్యక్రమాలకు ముందుగా ప్రాధాన్యమివ్వాలని అన్నారు. శనివారం ఉ దయం సీఎం నివాసంలో సీఎంవో కార్యద ర్శులు, సీఎస్ రామకృష్ణారావుతో ముఖ్యమం త్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే విషయంలో అధికారులు మరింత చురుగ్గా పని చేయాలని చెప్పారు. అన్ని విభాగాల కార్యదర్శుల నుంచి ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని, పనుల పురోగతిని సమీక్షించాలని సీఎస్‌ను ఆదేశించారు. ప్రభుత్వం తరఫున తీసుకోవాల్సిన చర్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని సీఎంవో అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా ఫైలు ఆగిపోవడానికి, పనులు ఆగిపోవడానికి వీల్లేదని హెచ్చరించారు. కేంద్రం నుంచి రావాల్సిన గ్రాంట్లు, కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రావాల్సిన నిధులను రాబట్టుకునే కార్యాచరణను వెంటనే చేపట్టాలని అన్ని శాఖల కార్యదర్శులను ఆదేశించారు. ఏయే పథకాల్లో రాష్ట్ర వాటా చెల్లిస్తే, కేంద్రం నుంచి నిధులు రావాల్సి ఉందో, వాటికి ముందుగా ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ఇకపై సీఎస్‌తో పాటు సీఎంవో అధికారులు తమ పరిధిలోని విభాగాలపై ప్రతి వారం తనకు నివేదికలు అందించాలని, తానే స్వయంగా వాటిపై సమీక్ష నిర్వహిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. ఏసీ గదుల్లో కూర్చొని పని చేయకుండా, పైరవీలతో సమయం గడుపుతున్న అధికారులను ఉద్దేశించి సీఎం రేవంత్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. గతంలో కూడా అధికారులు ఏసీ గదుల నుంచి బయటకు రావడం లేదు. ఫీల్డ్ విజిట్‌లు చేయాలని పదే పదే చెప్పినా పట్టించుకోవడం లేదు. ఇలా ఉంటే ప్రజలకు సేవ ఎలా చేస్తారు? అంటూ సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. ఇకపై కంఫర్ట్ జోన్లలో ఉండే అధికారులకు కాకుండా, పనితీరు ఆధారంగా పోస్టింగ్‌లు ఇవ్వాలని సీఎం నిర్ణయించారు.

# బీసీ రిజర్వేషన్లు సాధించి తీరుతాం

### అందరి ఆమోదంతోనే ముందుకు సాగుతాం

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి

**ఖమ్మం, అక్టోబర్ 18:** కులగణన ఆధారంగా బీసీల రిజర్వేషన్ల కోసం శాసనసభలో అన్ని పార్టీల ఆమోదం తీసుకొని హైకోర్టు, సుప్రీంకోర్టు ద్వారా న్యాయం కోసం ముందుకెళ్లామని మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. సత్తుపల్లిలో చేపట్టిన బీసీ బంద్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ ప్రజల మనోభావాలకు తగ్గట్టుగా రాజ్యాంగబద్ధంగా అందరికీ సమన్యాయం జరిగి, రాజ్యాధికారం కల్పించాలనేదే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఉద్దేశమని పేర్కొన్నారు. కన్యాకుమారి



నుంచి కశ్మీర్ వరకు దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ పాదయాత్ర చేపట్టారని మంత్రి తుమ్మల గుర్తు చేశారు. అందరికీ విద్యా, ఉద్యోగం కల్పించాలనే గొప్ప సామాజిక విప్లవం కోసం రాహుల్ గాంధీ మేనిఫెస్టో రూపొందించారని మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. కొద్ది తేడాతో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాలేక పోయిందని అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ప్రజలకు ఇచ్చిన మాట ప్రకామరమే.. బీసీ రిజర్వేషన్ల కోసం రాజ్యాంగబద్ధంగా ఉన్న అధికారాలతోనే చట్టం చేశామని పేర్కొన్నారు. చట్టబద్ధత ఇవ్వాల్సిన గవర్నర్లు, రాష్ట్రపతి పట్టించుకోవడం లేదని తుమ్మల ఆరోపించారు. న్యాయబద్ధంగా చట్టసభల్లో అమలు చేసిన కూడా సాంకేతిక కారణాలతో బీసీ రిజర్వేషన్ల అమలుకు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. గుజరాత్ రాష్ట్రంలో చట్ట సవరణ ద్వారానే ప్రధానమంత్రి మోదీ బీసీగా కన్వర్ట్ అయ్యారని మంత్రి తుమ్మల తెలిపారు. నరేంద్ర మోదీ కులం బీసీ కాకపోయినా అక్కడ రాష్ట్ర ప్రభుత్వం ఆయన సామాజిక వర్గాన్ని బీసీలో చేర్చిందని పేర్కొన్నారు. బీసీగా ప్రధానమంత్రి స్థానం దక్కించుకున్న మోదీ, తెలంగాణలో బీసీలకు న్యాయం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరావు డిమాండ్ చేశారు.

# అనేది కేవలం ఉద్యోగం కాదు.. అదొక భావోద్వేగం

### నాయకులం తాత్కాలికం.. అధికారులే శాశ్వతం • గ్రూప్-2 నియామక పత్రాల పంపిణీలో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్18:** గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. దీపావళి వేళ గ్రూపు-2 అభ్యర్థులతో పాటు వారి కుటుంబాల్లో కూడా ఆనందం కనిపిస్తోందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో యువతది కీలక పాత్ర అని గుర్తుచేశారు. యూనివర్సిటీల్లో ఉంటూ వేలాది మంది విద్యార్థులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని చెప్పారు. ఎంతోమంది ప్రాణత్యాగాలు సైతం చేశారన్నారు. తాము చనిపోయినా పర్వాలేదు.. యువత ఆకాంక్షలు నెరవేరుతాయని బలిదానాలు చేశారని కొనియాడారు. అలాంటి యువత తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్ల పాటు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక ఇబ్బందులకు గురిచేసిందని చెప్పారు. ఉద్యోగాలు ఇవ్వకుండా, ఇచ్చిన నోటిఫికేషన్‌లు పెండింగ్‌లో పెడుతూ చుక్కలు చూపించారని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులకు కడుపులో పెట్టుకుని చూసుకుంటున్నామని అన్నారు. చిక్కులన్నీ తొలగించి అభ్యర్థులకు నియామకపత్రాలు అందిస్తున్నామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 60 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. అల్లుడిని అంబానీగా, కొడుకును అదానీగా చేయడం కోసమే గత పదేళ్లు పాలన జరిగింది. ప్రజల గురించి ఆలోచించి ఉంటే కాళేశ్వరం కూలేశ్వరం అయ్యేది కాదు. రూ.లక్ష కోట్లతో కట్టిన ఒక మహా ప్రాజెక్టు మూడేళ్లకే కూలిన ఘటన ప్రపంచంలో ఎక్కడా జరుగలేదు. తన ఫామ్‌హౌజ్‌లో ఎకరా పంటపై రూ.కోటి ఆదాయం వస్తుందని ఒక పెద్దాయన(కేసీఆర్) చెప్పారు. ఎకరాకు రూ.కోటి ఆదాయం వచ్చే విద్యను తెలంగాణ యువతకు, ప్రజలకు ఎందుకు ఇవ్వలేదని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం అన్ని ఉద్యోగాలు, హోదాలను తన కుటుంబీకులకే ఇచ్చింది. ఎన్నికల్లో ఓడిపోయినా కూడా వెంటనే వారికి ఎమ్మెల్సీలు, ప్లానింగ్ కమిషన్‌లో పదవులు ఇచ్చింది. తెలంగాణ ఉద్యమకారులను విస్మరించింది. తన కుటుంబం, బంధువుల ఉద్యోగాల గురించి ఆలోచించినట్లు యువత గురించి, తెలంగాణ రైతాంగం గురించి, తెలంగాణ మహిళల గురించి ఆలోచించలేదు. నిజాం నవాబులతో పోటీ పడి మరీ ఆస్తులు పెంచుకున్నారు. కానీ గత ప్రభుత్వానికి భిన్నంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యం ఇస్తోందని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన నేను ఈ స్థాయిలో ఉన్నానంటే ప్రజల ఆశీర్వాదాలే కారణమని చెప్పారు. గ్రూపు-2 అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాదు.. అదొక భావోద్వేగం.. తెలంగాణ పునర్:నిర్మాణంలో భాగస్వాములు కావాలని



సీఎం రేవంత్ రెడ్డి కోరారు. నాయకులం తాత్కాలికం.. అధికారులే శాశ్వతం అని అన్నారు. రేపటి రోజున నేను ముఖ్యమంత్రిగా ఉండకపోయినా.. మీరు మాత్రం అధికారులుగానే ఉంటారు. ప్రజలకు మేలు చేసే పనులేవీ ఆపకుండా కొనసాగించాలని కోరారు. నాకంటూ ప్రత్యేకమైన సైన్యం, వ్యవస్థ లేదు. అందరం ప్రజలకు సేవకులమే అని అన్నారు.

# పంజాబ్‌లోని పాక్ సరిహద్దుల్లో బండి పర్యటన

- సరిహద్దు గ్రామాల్లో వరదబాధితులకు పరామర్శ
- వారిని ఆదుకుంటామని హామీ



**చండీఘడ్, అక్టోబర్ 18:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పంజాబ్ రాష్ట్రంలోని భారత్-పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. రెండ్రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం పంజాబ్ లోని అమృత్‌సర్ విచ్చేసిన కేంద్ర మంత్రి శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు గురుదాస్ పూర్ జిల్లాలోని భారత సరిహద్దుకు ఆనుకుని ఉన్న గ్రామాలను సందర్శించారు. ఇటీవల వచ్చిన భారీ వరదల పంజాబ్ రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గురుదాస్ పూర్ జిల్లాలో పర్యటించారు. ప్రధానంగా ఈ జిల్లా భారత-పాకిస్తాన్ సరిహద్దులో ఉన్న 11 గ్రామాలను సందర్శించారు. డేరాబాబాద్ నానక్ ప్రాంతంలోని నంగ్లీ, ఘనియక్ బేట్, గురుచుక్, సమురాయ్, తపాలా, రన్ సేక్ తల్లాన్, డాబర్జీ, ధర్, రహమద్ బాద్, మశ్రాలా, నబీ నగర్, బర్రై గ్రామాలు ఇందులో ఉన్నాయి. తొలుత నంగ్లీ గ్రామంలో పర్యటించారు. ఈ గ్రామం పూర్తిగాట బీఎస్ఎఫ్ అధికారుల పహారాలో ఉంది. వరదలవల్ల ఈ గ్రామ ప్రజల ఇండ్లల్లోకి దాదాపు 20 అడుగుల మేరకు నీళ్లు వచ్చాయని, బాధితులందరికీ సురక్షితంగా పునరావాసా కేంద్రాలకు తరలించి భోజన, వసతిసహా కనీస సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఈ సదర్భంగా బీఎస్ఎఫ్ అధికారులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కు వివరించారు. వారితో కలిసి దేశ సరిహద్దు ఫెన్సింగ్ వరకు వెళ్లారు. ఆ ప్రాంతంలో జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. బైనాక్యులర్స్ ద్వారా వరద ముంపు దృశ్యాలను వీక్షించారు. ఫెన్సింగ్ అవతలి వైపు పాకిస్తాన్ సైనికులు ఎవరూ కన్పించకపోవడంతో ఇదే విషయాన్ని బీఎస్ఎఫ్ సిబ్బందిని అడిగారు. వరదలు రావడంతో సరిహద్దుకు ఆవతల గస్తీ కాస్తున్న పాకిస్తాన్ సైనికులు పత్తా లేకుండా పోయారని తెలిపారు. వెంటనే కేంద్ర మంత్రి స్పందిస్తూ వానలు, వరదలను లెక్క చేయకుండా నిరంతరం గస్తీ కాయడమే కాకుండా బాధితులను రక్షిస్తూ వారికి అన్ని విధాలా అండగా ఉన్న బీఎస్ఎఫ్ సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ సిబ్బందితో ముచ్చటించారు. వారి ధైర్యసాహసాలు, త్యాగాలను కొనియాడారు. వారితో కలిసి సెల్ఫీ దిగారు. అనంతరం నంగ్లీ గ్రామ రైతులను కలిశారు. వారి బాధలను విన్నారు. అక్కడి నుండి నేరుగా గురుచక్ వెళ్లారు. రావి నది వరదలతో ఆ గ్రామంలోని పంటలన్నీ పూర్తిగా ధ్వంసమవడమే కాకుండా కిలోమీటర్ల మేరకు ఆ భూముల్లో మేటలు వేసి సాగుకు పనికి రాకుండా పోయిన దృశ్యాలను చూశారు. గ్రామస్తులతో సమావేశం నిర్వహించి వారు పడుతున్న బాధలను, జరిగిన నష్టాన్ని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రులు, అధికారులు ముంపు ప్రాంతాల్లో పర్యటించారా? లేదా? అని అడిగితే 'ఒక్క మంత్రి, అధికారి కానీ ఇంతవరకు తమ గ్రామంలోకి అడుగు పెట్టలేదని స్థానిక రైతులు వాపోయారు. ఈ గ్రామంలో పర్యటిస్తున్న తొలి మంత్రి మీరేనని, కేంద్రమే ఆదుకోవాలని మొరపెట్టుకున్నారు. రెండేళ్లపాటు పంటలు సాగు చేసుకోవడానికి కూడా భూములు పనికిరావని, అన్ని విధాలా సాయం అందించాలని కోరారు. కేంద్ర మంత్రి పర్యటించిన ఇతర గ్రామాల్లోనూ ప్రజలంతా దాదాపు ఇదే బాధను వెలిబుచ్చారు. ఈ సందర్భంగా గురుచర్, సమురయ్, ఘనియక్ బేట్, రన్ సేక్ తల్లాన్ గ్రామాల ప్రజలతో కేంద్ర మంత్రి మాట్లాడారు. ఆయా గ్రామాల్లోని వరద బాధితులకు నెలకు సరిపడా బియ్యం, పప్పు, మసాలా దినసులతో కూడిన 'మోడీ కిట్ల'ను కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా అందజేశారు. అనంతరం ఆయా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వరద ముంపు బాధితులు తీవ్రమైన కష్టాల్లో ఉన్న విషయాన్ని కేంద్రం గుర్తించిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆదేశాలతోనే పంజాబ్ ప్రజలకు భరోసా ఇచ్చేందుకే తాను ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. అన్నదాతలెవరూ ఆందోళన చెందవద్దన్నారు. నష్టపోయిన పంజాబ్ రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.1600 కోట్ల తక్షణ సాయం విడుదల చేసినట్లు తెలిపారు. ఇవిగాకుండా రూ.1200 కోట్ల ఎస్డీఆర్ఎఫ్ నిధులు సైతం రాష్ట్రం వద్దే ఉన్నాయని గుర్తు చేశారు. వరదల్లో ఇండ్లు కోల్పోయిన వారందరికీ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆస్థి, పంట, ఇతరత్రా నష్టాలపైనా పూర్తి నివేదిక వచ్చాక ప్రజలకు తగిన సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. నిరాశ్రయులకు తక్షణ సాయంగా బియ్యం, పప్పు, ఉప్పు, మసాల దినుసులతో కూడిన 'మోడీ కిట్స్' ను అందిస్తున్నట్లు తెలిపారు. వరదలవల్ల పంజాబ్ కు ముఖ్యంగా గురుదాస్ పూర్ జిల్లాకు జరిగిన నష్టాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీకి నివేదించబోతున్నట్లు పేర్కొన్నారు. కష్టకాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోకపోవడం బాధాకరమన్నారు. అయినప్పటికీ పంజాబ్ ప్రజలు ఆధైర్యపడొద్దని, ఆందోళన చెందాల్సిన అవసరమే లేదన్నారు. మోడీ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, మోడీ ఆదేశాల మేరకు ఆ భరోసా ఇచ్చేందుకే తాను పంజాబ్ కు విచ్చేసినట్లు వివరించారు.

# తెలంగాణ ఉద్యమ తరహాలో పోరాటం

- అప్పుడే బీసీలకు రాజ్యాధికారం సాధ్యం
- బంద్‌లో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్




**హైదరాబాద్, అక్టోబర్ 18:** తెలంగాణ రాష్ట్రం ఎలా సాధ్యమైందో బీసీ రాజ్యాధికారం కూడా అలాగే సాధ్యం అవుతుందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆశయాన్ని ముద్దాడే వరకు ఐక్యంగా ఉద్యమాలు చేద్దామని బీసీ వర్గానికి పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని జూబ్లీ బస్ స్టేషన్, సికింద్రాబాద్ లో బీసీల బంద్ లో ఈటెల పాల్గొన్నారు. స్థానిక ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణంగా మద్దతు తెలిపిందని చెప్పారు. ఇందులో భాగంగానే ఈరోజు ఉదయం సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ వద్ద 'తెలంగాణ బంద్ లో పాల్గొని మద్దతు తెలిపినట్లు వివరించారు. బీసీ రిజర్వేషన్ అమలు కాదని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో చెప్పారని.. అన్నీ తెలిసినా బీసీలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. తమిళనాడు ఒక్కటి మాత్రమే నిజాయితీగా రిజర్వేషన్లు అమలు చేసిందని చెప్పారు. పెరియార్ మొదలు అనేక గొప్ప ఉద్యమాలు జరిగాయని అన్నారు. 21 మంది రిటైర్డ్ ఐఏఎస్ అధికారులతో రెండేళ్లపాటు బీసీల ఆర్థిక, సామాజిక, విద్య అన్ని రంగాలపై సమగ్ర సర్వే చేసి.. ఆ రిపోర్ట్ తో రాజ్యాంగంలో 9వ షెడ్యూల్ లో చేర్చారని గుర్తు చేశారు. తెలంగాణలోనూ కేసీఆర్ ఒకసారి సర్వే చేసి బీసీ కమిషన్ వేశారని.. ఎన్ని వేసిన నిజాయితీ లేదు కాబట్టి అమలు కాలేదని విమర్శించారు. ప్రభుత్వం కూడా పేరుకు కమిషన్లు వేశారు తప్ప నిజాయితీ లేదని దుయ్యబట్టారు ఈటల. లెక్కలు తీశారు.. కానీ అవన్నీ తప్పుల తడక అని విమర్శించారు. 52 శాతం ఉంటే 42 శాతం అని కాకి లెక్కలు చెప్తున్నారని మండిపడ్డారు. తాను చెప్పేది అబద్ధమైతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. తాను మాట్లాడిన మాటలపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని అన్నారు. తామెంత మంది ఉన్నామో.. తమకు అంత కావాలని అన్నారు. యాచించే స్థాయిలో కాదు శాసించే స్థాయిలో బీసీలు ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అయినా.. స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఒక్క బీసీ, ఒక ట్రైబల్ ముఖ్యమంత్రి కాలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రంలో బీసీలు 8మంది మంత్రులుండాలని కానీ, ముగ్గురే ఉన్నారని ధ్వజమెత్తారు. ఉన్నా వారికి ఇచ్చిన మంత్రి శాఖలు చిన్నవే అని పేర్కొన్నారు. బీసీల పట్ల ముసలికన్నీరు కాకపోతే నామినేటెడ్ పోస్టుల్లో ఎందుకు బీసీలకు స్థానం కల్పించలేదు? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణలో బీసీని సీఎం చేస్తానని ప్రకటించిన ప్రధాని మోదీ క్యాబినెట్ లో 27మంది క్షఃఅ మంత్రులు ఉన్నారని గుర్తు చేశారు. బీజేపీ నిజాయితీని ఎవరు శంకించలేరని అన్నారు. మాదిగ రిజర్వేషన్ చేస్తామని మాట ఇచ్చి ప్రధాని అమలు చేశారని గుర్తు చేశారు. తమిళనాడులో ఏ పద్ధతి ప్రకారం చేశారో అదే పద్ధతిలో ఇక్కడ కూడా చెయ్యాలని రేవంత్ సర్కార్ ను డిమాండ్ చేశారు. ఈ బంద్ కి పిలుపు ఇచ్చింది బీసీ జేఏసీ అని.. అనివార్యంగా అన్ని పార్టీలు పాల్గొనాల్సిన పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. ఈ ఉద్యమం ఇక్కడితో ఆగదని చెప్పారు. బీసీ బంద్ విజయవంతం కావడం తొలిసారని చెప్పుకొచ్చారు. 42 శాతం రిజర్వేషన్ల స్థానిక సంస్థలలో మాత్రమే కాదు.. చట్టసభల్లోనూ వచ్చే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

# రిజర్వేషన్లు ఇచ్చే పార్టీలే బంద్‌కు మద్దతు ఇవ్వడం వింత




- తెలంగాణ ఉద్యమ తరహాలో బిసి ఉద్యమం
- ఆటోలతో ర్యాలీ నిర్వహించిన జాగృతి అధ్యక్షురాలు కవిత

**హైదరాబాద్, అక్టోబర్ 18:** తెలంగాణ ఉద్యమం మాదిరిగా మరో బీసీ ఉద్యమాన్ని చేపడతామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. బీసీల బంద్‌కు మద్దతుగా ఆటోలతో ర్యాలీగా బయల్దేరి హైదరాబాద్ లోని ఖైరతాబాద్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి మాట్లాడారు. గంటపాటు ఖైరతాబాద్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ బిడ్డలు తమకు రిజర్వేషన్లు కావాలని కోరుతున్నారని.. రిజర్వేషన్లు ఇచ్చే పార్టీలే బంద్ కు మద్దతు ప్రకటించటం నవ్వులాటగా ఉందని ఎద్దేవా చేశారు. దొంగ జీవోలు ఇచ్చిన కాంగ్రెస్, బీసీ బిల్లును పాస్ చేయించాల్సిన బీజేపీలు బంద్ కు మద్దతు పేరుతో డ్రామాలు చేస్తున్నాయని మండిపడ్డారు. హంతకులే వచ్చి నివాళులు అర్పించినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బీసీ బిడ్డలను పదే పదే మోసం చేస్తున్నారని.. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి బీసీలను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ బీసీ బిడ్డల పంతం దేశానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. యూనైటెడ్ ఫూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో జాగృతి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని.. బీసీ బంద్ ను విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నట్లు తెలిపారు. బీసీల రిజర్వేషన్లు అమలు చేసేలా టెక్నికల్ గా ప్రభుత్వాలు సరైన వాదనలు వినిపించటం లేదని కవిత విమర్శించారు. బీసీల రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, బీజేపీలకు చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. ఇప్పటికిప్పుడే ఎన్నికలు జరగాల్సినంత తొందర ఏముంది? అని ప్రశ్నించారు. మహారాష్ట్ర, తమిళనాడు లో 5 ఏళ్ల వరకు ఎన్నికలు జరగలేదని.. బీసీలకు రిజర్వేషన్ల అంశం తేలిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ లకు బిల్లులు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ వారిని ఇబ్బంది పెడుతోందని ÷ర్ అయ్యారు. బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన పార్టీలు చిత్తశుద్ధిగా పనిచేయాలని తాను డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. మానవహారంలో పాల్గొన్న యూపీఎఫ్ కన్వీనర్ బొల్ల శివశంకర్ మాట్లాడుతూ.. '78 ఏళ్లుగా బీసీలు రాజ్యాధికారం కోసం కొట్లాడుతున్నారు. కానీ రాజకీయ పార్టీలు బీసీ లను మోసం చేస్తున్నాయి. రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ డ్రామాలు చేస్తోంది. రాష్ట్రపతి వద్ద బిల్లును పాస్ చేయించకుండా బీజేపీ కూడా నాటకాలు ఆడుతోంది. బీఆర్ఎస్ కూడా కులగణన చేయకుండా మోసం చేసింది. జూబ్లీహిల్స్ లో బీసీల ఓట్ల కోసం కాంగ్రెస్ నాటకం చేస్తోంది. ఏ పార్టీ కూడా బీసీలకు మంచి చేయటం లేదు. బీసీలు మూడో ఫ్రంట్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. దొంగ మాటలు చెప్పే పార్టీలకు బీసీలంతా బుద్ధి చెప్పే రోజు వస్తుంది. రిజర్వేషన్ల విషయంలో తూతూ మంత్రంగా చేతులు దులుపుకునే ప్రయత్నం చేయవద్దు. బీసీలు మీ చెప్పు చేతల్లో లేరు. మీ పాపాల లెక్కను మేము రాసుకుంటాం. బీసీలను మోసం చేస్తున్న అన్ని పార్టీలకు రాబోయే రోజుల్లో బుద్ధి చెబుతాం. బీసీల పట్ల మద్దతు ఇవ్వాలని కోరుతున్నాం' అని వ్యాఖ్యానించారు.



# మొగులయ్యకు కేటీఆర్ అండ

**హైదరాబాద్, అక్టోబర్ 18:** ఇంటి స్థల సమస్య, ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత దర్శనం మొగులయ్యకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా నిలిచారు. శనివారం కేటీఆర్‌ను మొగులయ్య కలిశారు. ఈ సందర్భంగా తన సమస్యను మాజీ మంత్రికి వివరించారు మొగులయ్య. తాను కట్టుకున్న ఇంటి గోడలను కబ్జాదారులు కూల్చి వేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తనకు గత ప్రభుత్వం ఇచ్చిన భూమిని కాపాడి తమ కుటుంబానికి అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మొగులయ్య ఆరోగ్యం, యోగక్షేమాల గురించి కేటీఆర్ ఆరా తీశారు. కంటి చికిత్స చేయిస్తానంటూ హామీ ఇచ్చారు. కేటీఆర్‌ను కలిసిన మొగులయ్య తన కంటిచూపు మందగించిందని, చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కేటీఆర్.. మొగులయ్యకు హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ ఐ హాస్పిటల్‌లో పూర్తి చికిత్సను అందించే బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం గత ప్రభుత్వం తనకు హయత్‌నగర్ మండలంలో కేటాయించిన 600 గజాల స్థలం విషయంలో కొంతమంది వ్యక్తుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులు, కోర్టు కేసుల వివరాలను కేటీఆర్‌కు మొగులయ్య వివరించారు. తాను కట్టుకున్న గోడలను, ఇంటిని కూడా కూలగొట్టారని, కోర్టు కేసులు వేసి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు గత ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని కాపాడాలని కేటీఆర్‌ను కోరారు. అనేకసార్లు కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ తనకు పరిష్కారం దొరకలేదని, తనకు అండగా నిలవాలని మొగులయ్య కోరారు. దీనిపై స్పందించిన కేటీఆర్.. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి ఫోన్ చేసి మాట్లాడారు. సమస్యను వెంటనే పరిష్కరించి, మొగులయ్యకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను మాజీ మంత్రి కేటీఆర్ కోరారు.

# దండుపాళ్యం బ్యాచ్ ఎవరిదో ప్రజలకు తెలుసు

## అవినీతి, అక్రమాలు కప్పిపుంచుకుంటే పోవు

## హరీష్ రావు వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన శ్రీధర్ బాబు



**హైదరాబాద్,అక్టోబర్ 18 :** దండుపాళ్యం పాలన ఎవరిదో అందరికీ తెలుసని, అధికారంలేదన్న అసహనంతో కేబినెట్‌పై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలపై తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్గత కుమ్ములాటలు కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై కట్టుకథలు అల్లి ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గత పాలనా వైఫల్యాలను దాచేందుకు మైండ్ గేమ్ ఆడుతున్నారని తెలిపారు. అవినీతి, అక్రమాలతో రాజ్యమేలిన వారు ఇప్పుడు మాపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఇలా విమర్శలు చేసి, అవినీతి, అక్రమాలను దాచుకోలేరని గట్టిగా హెచ్చరించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులందరిదీ ఒకటే జెండా, ఒకటే అజెండా అని, గత 20 నెలల్లో రాష్ట్రానికి రూ.3.2 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని శ్రీధర్ బాబు గుర్తు చేశారు. తమ పాలన అభివృద్ధే లక్ష్యంగా నడుస్తుందని, ఎలీ లిల్లీ లాంటి అంతర్జాతీయ కంపెనీలు తెలంగాణకు రావడం తమ కృషికి నిదర్శనమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలోని అంతర్గత కుమ్ములాటల్ని కప్పిపుచ్చుకోవడానికి తమపై బురద చల్లడం మానాలని హితవు పలికారు. విజ్ఞులైన ప్రజలు మీ మైండ్ గేమ్‌లను నమ్మరని గుర్తుంచు కోవాలని, రాజకీయాలను పక్కన పెట్టి రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని బీఆర్ఎస్ నేతలకు విజ్ఞప్తి చేశారు. గత ఆర్థిక సంవత్సరం తొలి 6 నెలల్లో రూ.12, 864 కోట్ల ఎఫ్‌డీఐలు తెలంగాణకు వచ్చాయన్నారు. 33 శాతం పెరుగుదలతో దేశంలో టాప్ 3 అర్బన్ ఎఫ్‌డీఐ కేంద్రాల్లో హైదరాబాద్ ఉందని తెలిపారు. పరిశ్రమల జీఎస్‌వీఏ రూ.2.77 లక్షల కోట్లకు పెరిగిందని, ఇది జాతీయ సగటు కంటే ఎక్కువని పేర్కొన్నారు. ఇవన్నీ పట్టించుకోకుండా విమర్శలు చేస్తున్న హరీష్ రావు తదితరుల తీరుపై శ్రీధర్ బాబు మండిపడ్డారు. పదేళ్లలో చేయలేని ఎన్నో పనులను ఈ రెండేళ్ల స్వల్ప కాలంలో తాము చేసి చూపామని అన్నారు.

# బంద్‌లో పాల్గొనని ముఖ్య నేతలు




**హైదరాబాద్,అక్టోబర్ 18:** బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కల్పించాలనే డిమాండ్‌తో తెలంగాణ అంతటా బంద్ కొనసాగింది. అయితే తాము వ్యతిరేకం కాదని చెబుతూ వస్తున్న పార్టీల చీఫ్ లు మాత్రం ఆందోళనల్లో పత్తా లేకుండా పోయారు. ఆర్ కృష్ణయ్య స్వయంగా అన్ని పార్టీల చీఫ్ లను కలిసి బంద్‌కు మద్దతు కోరారు. అందరూ పూర్తి మద్దతు ప్రకటించారు. అయితే బంద్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు పాల్గొనలేదు. ఆర్టీసీ క్రాస్ రోడ్డులో నిర్వహించిన నిరసనలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు, బీజేఎల్పీ నాయకుడు మహేశ్వర్ రెడ్డి కూడా ధర్నాల వైపు రాలేదు. దీంతో వీళ్లు ఎందుకు రాలేదనే చర్చ మొదలైంది. అదే సమయంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆందోళనలో పాల్గొన్నారు. బైక్ ర్యాలీ నిర్వహించారు. ట్యాంకు బండ్ పై బైఠాయించారు. హరీశ్ రావు, కేటీఆర్ వెలమ సామాజిక వర్గం, అదే విధంగా బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు బ్రాహ్మణ సామాజిక వర్గం.. బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి కూడా ఓసీ కావడంతోనే ఈ ఆందోళనల్లో పాల్గొనలేదా..? అన్నది హాట్ టాపిక్ గా మారింది.

సంపాదకీయం



# అప్పుల నరకాసురుడిని వధించడమే కర్తవ్యం!

తెలుగు రాష్ట్రాలను అప్పుల నరకాసురుడు వేధిస్తున్నాడు. కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాడు. మనమంతా కలసికట్టుగా ఈ అప్పుల నరకాసరుడిని అంతమొందించాలి. వీడిని మనకు తగించిన రాజకీయ పార్టీలకు తగు విధంగా బుద్ధి చెప్పాలి. లేకుంటే మనమంతా కాళరాత్రిలో కాలం గడపాల్సి ఉంటుంది. ఉమ్మడిగా ఉన్న ఎపిలో లేనంత అవినీతి అక్రమాలు, విడిపోయాక విజృంభించాయి. ఏటా దీపావళి ఆనందాలు వెల్లివిరియాల్సిన చోట..అప్పుల అమావాస్య కమ్మకుంది. ప్రస్తుత, గత పాలకుల తీరు చూస్తే ఈ రెండు రాష్ట్రాలు అప్పుల ఊబినుంచి బయటపడే మార్గం కనిపించడం లేదు. వరాల జల్లు కురిపించడం ద్వారా ప్రజలను నట్టేట ముంచుతున్నారు. అధికారంలోకి వచ్చాక చేతికి ఎముక లేదన్నట్లుగా ఉచిత పథకాలు అమలు చేస్తున్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడులాంటి పెద్దమనిషి అడపదడపా హెచ్చరిస్తున్నా పట్టించుకోవడం లేదు. అలాగని చేసిన అప్పులతో రాష్ట్రాలు బాగుపడ్డాయా అంటే అదీ లేదు. నెలనెలా జీతాలు ఇవ్వడం కూడా ఇప్పుడు ప్రభుత్వ ప్రతిభకు గీటురాయిగా మారింది. అప్పులు చేయడంలో వెనుకబడకూడదని పాలక పార్టీలూ భావిస్తున్నాయి. సంక్షేమ పథకాల పేరిట డబ్బు పంచి పెట్టినంత మాత్రాన ప్రజలు మళ్లీ మళ్లీ గెలిపిస్తున్నారా అంటే అదీ లేదు! ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలూ ప్రజలకు డబ్బు పంచుతున్నాయి. తాజాగా బీహార్ ఎన్నికలు కావచ్చు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కావచ్చు డబ్బు పందేరాలకు రెడీగా ఉన్నారు. ప్రజలుకూడా వచ్చిన కాడికి తీసుకోవాలన్న ధోరణిలో ఉన్నారు. అయితే డబ్బు తీసుకుంటున్న ప్రజలు మాత్రం తాము అనుకున్న వారికే ఓటు వేస్తున్నారు. ఈ డబ్బు పంపకం ఆగితే తప్ప మన ప్రజాసవామ్యం బాగుపడదు. అలాగే సంక్షేమ పథకాల పేరుతో చేస్తున్న డబ్బు పందేరాలకు కూడా ఎక్కడో ఒక చోట ఫుల్ స్టాప్ పడకపోతే తిప్పలు తప్పేలా లేవు. అలాగే పథకాలు పొందని ప్రజలు, పన్నులు చెల్లిస్తున్న వారు దీనిని నిలదీయక మానరు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో గత పన్నెండేళ్లుగా ఇదే సాగింది. భావి తరాలకు మంచి భవిష్యత్తు ఇవ్వడం ఎలా అన్నది పక్కకు పోయింది. అపపులు చేసి పండగ చేస్తున్నారు. ప్రజలు కూడా అలవాటు పడ్డారు. ఓట్ల పండగ రావాలని కోరుకుంటున్నారు. ఈ పద్ధతి మారకుంటే అభివృద్ధి అన్నది పక్కకు పోయి పంచడమే పాలన అనే పద్ధతి పాకిపోతుంది. అలా జరగకుండా రాజకీయ పార్టీలను కట్టడి చేయడానికి ప్రజలే పూనుకోవాలి. ప్రజలే చొరవ తీసుకొని హద్దులు మీరుతున్న సంక్షేమ పథకాల అమలుపై నిరసన గళం ఎత్తాలి. అప్పులతో ప్రజలకుపంచడంతో పాటు, పాలకులు కూడా సోకులు చేసుకుంటున్నారు. ఇలా ఎంతకాలం చేసిన ప్రజలకు అమావాస్య చీకట్లు తప్పవు. పాలకలుకు నిత్యదీపావళి కూడా తప్పదు. తాజా పరిస్థితులు చూస్తుంటే ఆందోళన కలుగుతోంది. ఎంతకాలమీ అప్పుల జాతర అన్నది తెలియడం లేదు. లేని పక్షంలో రెండు తెలుగు రాష్ట్రాలు కోలుకోలేని విధంగా అప్పుల ఊబిలో కూరుకుపోతాయి!అప్పు చేయనిదే పూట గడవని పరిస్థితి ఉన్నప్పటికీ రెండు రాష్టాల్లో కొనసాగుతోంది. ప్రభుత్వాల మాటలు మాత్రం కోటలు దాటుతున్నాయి. ఏదడిగినా లేదనకుండా హామీలు ఇచ్చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలకేఈ దుస్థితి ఎందుకు వచ్చిందన్నది తెలుసుకోవాలి. ఎపి విభజన తరవాత కెసిఆర్, జగన్ చేసని నిర్వాకంతో ఇదంతా మొదలయ్యింది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు తెలంగాణ ధనిక రాష్ట్రమని కెసిఆర్ ఊరూరా ఊదరగొట్టారు. రాష్ట్రం రెవెన్యూ మిగులులో ఉందని కేసీఆర్ ప్రకటించారు. అదే సమయంలో విభజిత ఆంధ్రప్రదేశ్ రూ.20 వేల కోట్లకు పైగా రెవెన్యూ లోటుతో ఏర్పడింది. 11 ఏళ్లు గడిచేసరికి ధనిక రాష్ట్రమైన తెలంగాణ కూడా అప్పుల కుప్పగా మారింది. అప్పు కోసం వెళితే దొంగను చూసినట్లు చూస్తున్నారని ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాస్తవాన్ని బయటపెట్టారు. తెలంగాణ పరువు తీస్తావా అని బిఆర్ఎస్ నేతలు రేవంత్‌పై కత్తులు దూస్తున్నారు. ఆంధ్రలో కూడా ఇదే దుస్థితి ఉంది. జగన్ తనను తాను ఓ యువరాజుగా భావించి భీమిలి బీచ్ వద్ద ప్యాలెస్‌లు కట్టుకున్నారు. రాష్ట్రం అప్పులు పది లక్షల కోట్లు దాటాయి. అటు ధనిక రాష్ట్రం, ఇటు రెవెన్యూ లోటుతో ఏర్పడిన రాష్ట్రం కూడా కుదేలవడానికి కారణం ఇద్దరు నేతలే అని వేరుగా చెప్పనక్కర్లేదు. పలు పతకాల పేరుతో రాష్ట్రాలను లూటీ చేయించారు. ప్రజాధనాన్ని పప్పు బెల్లాల్లా పంచిపెట్టడంతో ఇప్పుడు దివాళకు చేరుకున్నాయి. దారుణం ఏమంటే సంక్షేమ పథకాలకు కూడా అప్పులు చేయవలసి వస్తోంది. వేలకోట్లు వడ్డీలుగా చెల్లించాల్సి వస్తోంది. ప్రభుత్వ ఆస్తులను కుదువ పెట్టడమే కాకుండా, భవిష్యత్ ఆదాయాలను కూడా తాకట్టు పెట్టి అప్పులు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయడం వల్లనే తెలుగునాట దుర్భర పరిస్థితి దాపురించింది. అధికారం కోసం రాజకీయ పార్టీలు అడ్డమైన గడ్డి తింటాయనడానికి ఈ రెండు రాష్ట్రాల ఆర్థిక దుస్తితి కారణంగా చెప్పుకోవాలి. ఇప్పుడు పాలకులు దీని నుంచి బయటపడకుండా మరీ అప్పులు చేసేస్తున్నారు. సంక్షేమం పేరిట అలవికాని పథకాలను ప్రకటిస్తూ తెలుగు రాష్ట్రాలను దివాలా తీయిస్తున్నారు. దీంతో ప్రజలకు మౌలిక సదుపాయాలు కరువై అల్లాడుతున్నారు. ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని తెలిసి కూడా కొత్త పథకాల ప్రకటనలో పాలకపార్టీలు తగ్గేదేలే అన్నట్టుగా పోటీ పడుతున్నాయి. ఉచితబస్సు, ఉచిత బియ్యం, ఉచితంగా వేల రూపాయల బదిలీలు ..వంటివన్నీచేస్తున్నారు. కానీ ఒక్క రోడ్డు గుంత పూడ్చడానికి మత్రం డబ్బులు ఉండడం లేదు. ఎన్నికల్లో ప్రయోజనం పొందడమే లక్ష్యంగా సంక్షేమ పథకాలను రేసు గుర్రాల్లా వదిలారు. అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల కోసం ప్రస్తుత రేవంత్ హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూములను కూడా ఎడా పెడా అమ్మేస్తున్నారు. అయినా రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతూనే ఉంది. రైతు రుణ మాఫీ కోసం దాదాపు పాతిక వేల కోట్ల రూపాయలు పంచిపెట్టిన తీరువవల్ల కలిగిన ప్రయోజనం కూడా అంతంత మాత్రమే. జగన్ బాధపోయినా ఆంధ్రప్రదేశ్‌లో కూడా సంక్షేమ పథకాల జాతర ఆగడం లేదు. తెలంగాణలో ప్రారంభమైన అనేక పథకాలను ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆపసోపాలు పడుతున్నరు. 2 1ప్పుల నరకాసురుడిని మనమే కాల్చాలి. ప్రజలే ఇందుకు పూనుకోవాలి. పథకాల పేరుతో చేస్తున్న అప్పులపై ప్రశ్నించాలి. అప్పుడే మనకు నిజమైన దీపావళి అని గుర్తించాలి.

# జీఎస్టీ సంస్కరణలతో దేశంలో కొనుగోళ్ల జోరు

- అనుకున్న దాన్ని మించి ప్రజలకు మేలు
- ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 18:** ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరుగుతున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాము అనుకున్న దానికన్న ఎక్కువగానే ప్రజలకు మేలు జరుగుతోందన్నారు. దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోందని చెప్పారు. జీఎస్టీ 2.0పై కేంద్రమంత్రులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దాని ఓకంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టామన్నారు. అందువల్లే వినియోగదారులు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్ (ఖతాబీబర ఉనాజీ), అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో దేశమంతా పండగ వాతావరణం నెలకొందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చిన దీపావళి కానుక అని పీయూష్ అన్నారు. జీఎస్టీ డబుల్ ధమాకాతో మోదీ దేశప్రజల ఇంటికి లక్ష్మీదేవిని తీసుకువచ్చారన్నారు. జీఎస్టీ సంస్కరణలు అన్ని రంగాల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని..వీటితో దేశంలోని అన్ని రంగాలు లాభపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణ సమయంలో దేశంలో వినియోగం, డిమాండ్ ఎలా పెరుగుతుందనే దాని గురించి అనేక అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలో వినియోగం పెరుగుతోందని.. ఈ ఏడాది దాదాపు రూ.20 లక్షల కోట్ల అదనపు వినియోగం జరిగే అవకాశం ఉందన్నారు. అమెరికాకు స్మార్ట్‌ఫోన్‌లను ఎగుమతి చేయడంలో భారత్ తన పొరుగు దేశాన్ని అధిగమించిందని చైనాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇది దేశం సాధించిన అతిపెద్ద విజయమన్నారు. స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే పలు అతిపెద్ద కంపెనీలు వాటి తయారీలో దాదాపు 20శాతాన్ని భారత్‌లోనే చేపడుతున్నాయని పేర్కొన్నారు.



## ఎంపీల నివాస సముదాయంలో అగ్నిప్రమాదం

సకాలంలో ఫైర్ ఇంజన్లు రావడంతో తప్పిన ముప్పు



**న్యూఢిల్లీ, అక్టోబర్ 18:** ఢిల్లీలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఎంపీల నివాస సముదాయమైన బ్రహ్మపుత్ర అపార్ట్‌మెంట్స్‌లో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక బృందాలు మంటలను అదుపులోకి తెచ్చాయి. రామ్‌మనోహర్ లోహియా ఆసుపత్రికి ఎదురుగా ఈ నివాస సముదాయం ఉంది. అనేక మంది లోక్‌సభ, రాజ్యసభ ఎంపీల నివాసాలు ఇందులో ఉన్నాయి. బాబా ఖరాగ్ సింగ్ మార్గ్‌లో ఉన్న బ్రహ్మపుత్ర అపార్ట్‌మెంట్స్‌లో మంటలు చెలరేగినట్లు సమాచారం అందుకున్న అధికారులు.. 14 ఫైర్ ఇంజిన్లను అక్కడ మోహరించారు. దాదాపు గంటపాటు శ్రమించిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ నివాస సముదాయాన్ని 2020లో ప్రారంభించారు.

## శ్రీవారి దర్శనం పేరుతో భక్తులకు టోకరా

4లక్షలు వసూలు చేసి దుండగుడి పరార్ ● మోసగాడి కోసం పోలీసుల ఆరా



**తిరుమల, అక్టోబర్ 18:** తిరుమల శ్రీవారి దర్శనం పేరుతో ఓ దళారీ భక్తులను ఎగా నా గించి పరారయ్యాడు. శ్రీవారి సేవా టికెట్లు ఇప్పిస్తానని తెలంగాణ భక్తుల నుంచి రూ.4 లక్షలు వసూలు చేశాడు. డబ్బులు ఆన్‌లైన్ ద్వారా వేసుకున్న అనంతరం ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. దీంతో ఓ భక్తుడు విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు తిరుమల పోలీసులు కేసు నమోదు చేశారు. శ్రీవారి సేవా టిక్కెట్లు ఏర్పాటు చేస్తామని ఓ దళారీ భక్తులను మోసం చేశాడు. ఏకంగా హోంమంత్రి, టీటీడీ ఉద్యోగుల పేరు చెప్పి భక్తులను బురిడీ కొట్టించాడు దళారి అశోక్. ఇతడి మాటలు నమ్మిన భక్తులు బాగానే సమర్పించారు. గూగుల్ పే, ఫోన్ పే ద్వారా భక్తుల నుంచి దాదాపు 4 లక్షల 10వేల రూపాయలు వరకు వసూలు చేశాడు దళారీ. అయితే డబ్బులు తీసుకున్న వెంటనే ఫోన్ ఆఫ్ చేసి దళారీ పరారయ్యాడు. అయితే దళారీ చేతిలో మోసపోయమని గ్రహించిన తెలంగాణకు చెందిన బజ్రంగ్ అమన్ గోయల్.. విజిలెన్స్ వింగ్‌ను ఆశ్రయించాడు. దళారీ మోసం గురించి ఈ మెయిల్ ద్వారా టీటీడీ విజిలెన్స్ వింగ్ అధికారులకు ఫిర్యాదు చేశాడు భక్తుడు. విజిలెన్స్ వింగ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇలాంటి దళారీల పట్ల శ్రీవారి భక్తులు అప్రమత్తంగా ఉండాలని టీటీడీ అధికారులు సూచిస్తున్నారు.

## అది మసీదు కాదు.. ఆలయం

ఆదినా మసీదుపై మరోమారు వివాదం..

ఎంపీ యూసుఫ్ పఠాన్ పోస్ట్‌తో తిరిగి గందరగోళం



**కోల్‌కతా, అక్టోబర్ 18:** భారత మాజీ క్రికెటర్, తృణమూల్ కాంగ్రెస్ టీఎంసీ ఎంపీ యూసుఫ్ పఠాన్ చేసిన ఒక సోషల్ మీడియా పోస్ట్ పశ్చిమ బెంగాల్‌లో తీవ్ర రాజకీయ దుమారం రేపింది. మాల్దా జిల్లాలోని చారిత్రక అదినా మసీదుపై ఆయన చేసిన పోస్ట్‌తో పాత వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది. ఈ కట్టడం మసీదు కాదని, అది ఆదినాథ్ ఆలయం అని బిజెపి వాదిస్తోంది. గురువారం యూసుఫ్ పఠాన్, మాల్దాలోని అదినా మసీదును సందర్శించిన ఫొటోలను 'ఎక్స్' లో పంచుకున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో ఉన్న అదినా మసీదు ఒక చారిత్రక కట్టడం. దీనిని 14వ శతాబ్దంలో ఇలియాస్ షాహీ వంశానికి చెందిన రెండో పాలకుడు సుల్తాన్ సికందర్ షా నిర్మించారని అంటారు. 1373-1375 మధ్య కాలంలో నిర్మించిన ఈ మసీదు, అప్పట్లో భారత ఉపఖండంలోనే అతిపెద్దదిగా ఉండేది' అని పఠాన్ తన పోస్టులో పేర్కొన్నారు.పఠాన్ పోస్ట్ చేసిన కొద్దిసేపటికే బిజెపి బెంగాల్ శాఖ దీనిపై తీవ్రంగా స్పందించింది. అది అదినా మసీదు కాదని, ఆదినాథ్ ఆలయమని కౌంటర్ ఇచ్చింది. ఇదే సమయంలో పలువురు సోషల్ మీడియా యూజర్లు కూడా ఈ చర్చలో పాల్గొన్నారు. అనేక చారిత్రక ఆధారాలను ఉటంకిస్తూ, ఒక హిందూ దేవాలయాన్ని ధ్వంసం చేసి దానిపై ఈ కట్టడాన్ని నిర్మించారని యూసుఫ్ పఠాన్‌కు సూచించారు. ఆదినా మసీదు వివాదాలకు కేంద్రంగా నిలవడం ఇదే మొదటిసారి కాదు. గత ఏడాది, వృందావన్‌కు చెందిన విశ్వవిద్యా ట్రస్ట్ అధ్యక్షుడు హిరణ్మోయ్ గోస్వామి నేతృత్వంలోని పూజారుల బృందం ఈ కట్టడంలోకి ప్రవేశించి హిందూ సంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించింది. కట్టడం లోపల హిందూ దేవతల విగ్రహాలు ఉన్నాయని, ఇది ఒకప్పుడు ఆలయమేనని వారు వాదించారు. స్థానికుల సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకుని వారిని అడ్డుకున్నారు. ఈ ఘటన తర్వాత, భారత పురావస్తు శాఖ గోస్వామిపై కేసు నమోదు చేసింది. వివాదం నేపథ్యంలో జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఈ కట్టడాన్ని అధికారులు మూసివేశారు. భద్రతను కట్టుదిట్టం చేసి సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు, ఒక పోలీస్ చెక్‌పోస్ట్‌ను కూడా నెలకొల్పారు. అదినా మసీదును 1369లో బెంగాల్ సుల్తానేట్‌కు చెందిన సికందర్ షా నిర్మించారు. ఇది ఆ కాలపు ముస్లిం వాస్తుశిల్పానికి ఒక అద్భుతమైన ఉదాహరణ అని ఏఎస్ఐ పేర్కొంది. సికందర్ షా సమాధి కూడా ఇందులోనే ఉంది. తాజా పరిణామాలతో ఈ చారిత్రక కట్టడం మరోసారి వార్తల్లోకెక్కింది.

## ఆపరేషన్ సిందూర్ ట్రైలర్ మాత్రమే..

పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉంది.

భారత్ క్షిపణి సామర్థ్యాల నుంచి పాక్ తప్పించుకోలేదు

రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరిక

లక్నోలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను సందర్శన


**ఢిల్లీ, అక్టోబర్18 :** పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ క్షిపణి పరిధిలోనే ఉందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ అనేది కేవలం ట్రైలర్ మాత్రమేనని ఆయన హెచ్చరించారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. అక్కడ తొలి విడత బ్రహ్మోస్ క్షిపణులు ఉత్పత్తి పూర్తయింది. వాటిని కేంద్ర ప్రభుత్వం సైన్యానికి అప్పగించింది. ఉత్తర ప్రదేశ్ రక్షణ పరిశ్రమ కారిడార్‌కు ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందని రాజ్‌నాథ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత్ వద్ద ఉన్న అత్యాధునిక క్షిపణి సామర్థ్యాల నుంచి పాకిస్థాన్ తప్పించుకోలేదని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ దుస్సాహసానికి ఒడిగడితే ఊహించని రీతిలో ప్రతిస్పందన ఉంటుందని స్పష్టం చేశారు.

## ఇండియాకు మేం దగ్గరైతే పాక్ ఓర్వలేదు..

ఆఫ్ఘన్ మాజీ ఎంపీ సంచలన వ్యాఖ్యలు

**ఢిల్లీ, అక్టోబర్18:** "మీరు పెంచి పోషిస్తున్న ఉగ్రవాదం ఏదో ఒకరోజు మిమ్మల్నే కాటేస్తుంది.. ఉగ్రవాదాన్ని ఆయుధంగా మార్చుకుని మాపై గురిపెట్టారు. భవిష్యత్తులో మీరు చింతించాల్సిన రోజు వస్తుంది" అంటూ ఆఫ్ఘనిస్థాన్ మాజీ ఎంపీ మరియం సొలైమాంఖిల్ పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్ ను హెచ్చరించారు. ఆఫ్ఘన్ సరిహద్దుల్లో పాక్ జరిపిన వైమానిక దాడిలో ముగ్గురు దేశవాళీ క్రికెటర్లు సహా మొత్తం ఎనిమిది మంది దుర్మరణం పాలైన సంగతి తెలిసిందే. ఈ దుర్ఘటనపై మరియం స్పందిస్తూ.. పాక్ దాడిలో చిన్న పిల్లలు, మహిళలు చనిపోవడం తన హృదయాన్ని ముక్కలు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత్ కు దగ్గరయ్యేందుకు ఆఫ్ఘనిస్థాన్ ప్రయత్నించిన ప్రతిసారీ పాకిస్థాన్ ఇలాగే దాడులు చేస్తోందని మరియం ఆరోపించారు. భారతీయులు, ఆఫ్ఘన్ల మధ్య శాంతి నెలకొనడం చూసి పాక్ ఓర్వలేదని ఆమె మండిపడ్డారు. ఆఫ్ఘన్ లోని ఉగ్రవాద క్యాంపులపై దాడులు చేస్తున్నామని చెబుతూ సామాన్యులపై బాంబులు వేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు జరిగిన దాడుల్లో ఒక్క ఉగ్రవాది మరణించినట్లు పాక్ చూపించలేకపోయిందని ఆమె ఆరోపించారు. పాక్ జరిపిన అమానుష దాడుల్లో ఎంతోమంది ఆఫ్ఘన్ పౌరులు, చిన్న పిల్లలు మరణించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన విషయాన్ని మరియం గుర్తు చేశారు.

# ఉద్యోగులకు శుభవార్త



**అమరావతి :** రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఉద్యోగ సంఘాల నేతలు, మంత్రులతో ఉండవల్లిలోని నివాసంలో సీఎం సమావేశమయ్యారు. అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. ఉద్యోగులకు ఒక డీఏ ఇవ్వాలని నిర్ణయించాం. నవంబరు ఒకటిన వారి ఖతాల్లో జమ చేస్తాం. ప్రభుత్వంపై ప్రతి నెలా రూ.160 కోట్ల అదనపు భారం పడుతుంది. పోలీసులకు ఈఎల్.. ఒక ఇన్‌స్టాల్ మెంట్ ఇస్తాం. 60 రోజుల్లోపు ఉద్యోగుల మెడిక్లెయిమ్ సిస్టమ్ స్ట్రీమ్‌లైన్ చేస్తాం. ఆర్టీసీ ఉద్యోగులకు ఒక ప్రమోషన్ పెండింగ్‌లో ఉంది.. అది కూడా క్లియర్ చేస్తాం అని సీఎం తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రధాన భాగస్వాములు అని, అందుకే వారి సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించే ప్రయత్నంచేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత అనేక స్ట్రక్చరల్ చేంజెస్ వచ్చాయి.. కొన్నింటిని సరిదిద్దే సమయంలో ప్రభుత్వం మారడంతో సమస్యలు ఎక్కడివి అక్కడే ఉండిపోయాయి.. మొత్తం 7 వేల కోట్ల రూపాయల డిఏ పెండింగ్ లో ఉంది.. సరెండర్ లీవ్ కు రూ. 830 కోట్లు బకాయిలు ఉన్నాయి.. గత ప్రభుత్వ హయంలో జరిగిన విధ్వంసాన్ని సరిచేయడానికి 15 నెలలు పట్టింది.. ఉద్యోగులు ఉద్యోగ సంఘాలు రాష్ట్ర అభివృద్ధి లో ప్రధాన భాగస్వాములు.. ఉద్యోగులు ఎక్కువ వచ్చారు ఆదాయం తగ్గింది.. ఉద్యోగులకు రూ. 34 వేల కోట్లు బకాయిలు ఉన్నాయి.. 4 డీఏలు పెండింగ్ ఉన్నాయి.. రూ. 7000 కోట్ల రూపాయలు డీఏ బకాయిలు వచ్చాయి.. రాష్ట్రాలు క్యాపిటల్ ఎక్సపెండిచర్ పెంచి ఆదాయాలు పెంచుకుంటే మన వద్ద రివర్స్ అయ్యింది.. ఎక్సైజ్ లో భవిష్యత్తు ఆదాయంపైనా అప్పు తెచ్చారు అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ క్రమంలో నాలుగు పెండింగ్ డీఏలకు గాను ఒక డీఏను ఇవ్వడానికి ఒప్పుకుంది. నవంబర్ 1 నుంచి ఉద్యోగులకు ఒక డీఏ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం.. దీని కోసం ప్రతి నెలా రూ.160 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు చెప్పారు. అలాగే, మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవ్ ను 180 రోజులు ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. రిటైర్ అయ్యేలోపు ఎప్పుడైనా ఈ చైల్డ్ కేర్ లీవ్ తీసుకునే అవకాశం కల్పించారు. అయితే, మొత్తం ఉద్యోగులకు కలిసి రాష్ట్ర రెవెన్యూలో 99.50 శాతం జీతభత్యాలకు పోతోంది అన్నారు. రూ. 51,200 కోట్లు ఉద్యోగుల జీతాలకు ఖర్చు చేయాల్సి వస్తుంది.. దాపరికం ఏమీ లేదు, ఎవరినీ పట్టించుకోని పరిస్థితి లేదు.. దక్షిణాది రాష్ట్రాల్లో ఎక్కడా ఇలాంటి పరిస్థితి లేదన్నారు. ఈ ఏడాది రూ. 51, 400 కోట్లు రాష్ట్ర ఆదాయం అయితే రూ. 51, 200 కోట్లు జీతాల రూపేణా ఇచ్చామన్నారు. మన రాష్ట్రంలో 99 శాతం రెవెన్యూ ఊఖీ కే వెళ్తుందన్నారు. రాష్ట్రాల రెవెన్యూలో కేరళ 68 శాతం, తెలంగాణ 38 శాతం, తమిళనాడు 42, కర్ణాటక 38 శాతం జీతభత్యాలకు ఇస్తోంది అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు.

## కడప దర్గా ఉత్సవాలకు సీఎంకు ఆహ్వానం



**అమరావతి :** అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు హాజరుకావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఆహ్వానం అందింది. ఈ మేరకు ముఖ్యమంత్రిని కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి హజ్రత్ కేఎస్ఎస్ హరిఫుల్లా హుస్సేనీ కలిసి ఆహ్వానం అందజేశారు. వచ్చే నెల 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకూ ఈ ఉర్సు మహోత్సవాలు జరుగుతున్నాయని.. ఈ ఉత్సవాలకు తప్పనిసరిగా హజరుకావాలని ముఖ్యమంత్రిని కోరారు. హజ్రత్ కేఎస్ఎస్ హరిఫుల్లా హుస్సేనీతో సీఎం చంద్రబాబు కాసేపు ముచ్చటించారు. ఉర్సు మహోత్సవ ఏర్పాట్లు ఏ విధంగా జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవానికి సహకారం అందించాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సీఎం కలిసిన వారిలో అమీన్ పీర్ దర్గా మేనేజర్ మొహమ్మద్ అలీ ఖాన్, బాఖీ ఉల్లాఖాన్ తదితరులు ఉన్నారు.

# జగన్ దుష్ప్రచారాలు తిప్పికొడుతూనే ఉండాలి

### ప్రతి ఒక్కరూ దీనిపై ప్రజల్లో చర్చించాలి
### పార్టీ నేతలకు బాబు హితబోధ

**అమరావతి :** జగన్ చేస్తున్న కుట్రలపై ప్రభుత్వంతో పాటు పార్టీ నేతలు కూడా సమాంతరంగా పని చేయాల్సిందేనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. నిరంతరం వారు చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొట్టాల్సిందేనని, ప్రజల్లో దోషిగా నిలబెట్టాల్సిందేనని అన్నారు. మంత్రులు మాట్లాడారు కదా.. మాకెందుకులే అనుకొని పార్టీ నేతలు ఉంటే సరిపోదన్నారు. కూటమి ప్రభుత్వంపై జగన్ చేస్తున్న విష ప్రచారాన్ని అడ్డుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని తేల్చి చెప్పారు. పార్టీ నేతలు సైతం మీడియా ద్వారా జగన్ అసత్య ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. జోగి రమేష్‌ను మద్యం స్కామ్‌లో ఇంకా అరెస్టు చేయలేదనే చర్చ జరుగుతుందని సీనియర్ నేతలు సీఎం వద్ద ప్రస్తావించారు.

మద్యం అంశంలో సిట్ విచారణ కొనసాగుతున్నందున.. చట్టం తన పని తాను చేసుకుపోతుందని చంద్రబాబు వారితో అన్నట్టు సమాచారం. గూగుల్ డేటా సెంటర్ విశాఖకు రావడం పట్ల సీనియర్ నేతలు చంద్రబాబుని అభినందించారు. తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో.. రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, వర్ల రామయ్య తదితర నేతలు ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. పార్టీ కార్యాలయంలో జరుగుతున్న మార్పులను చంద్రబాబు పరిశీలించారు. కొన్ని సూచనలు చేశారు.

# కల్తీమద్యం సూత్రధారులను వదిలేది లేదు

### మరోమారు ఘాటు హెచ్చరిక చేసిన మంత్రి కొల్లు



**అమరావతి :** కల్తీ మద్యంలో సూత్రధారులు, పాత్రధారులందరికీ చుక్కలు చూపిస్తామని ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. ఈ విషయంలో ప్రభుత్వం వెనక్కి పోదని, కఠిన చర్యలు తప్పవని కూడా అన్నారు. మద్య నిషేధం అమలు చేశాకే 2024లో ఓట్లు అడుగుతామని చెప్పి.. కల్తీ మద్యం అమ్మిన నీచ చరిత్ర వైకాపాదని ధ్వజమెత్తారు. పేర్ని నానికి మతి భ్రమించి ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదన్నారు. రూ.99 బ్రాండ్లు నిలిపివేశామనడం అతని అజ్ఞానానికి నిదర్శనమని దుయ్యబట్టారు. డిజిటల్ పేమెంట్లు ఎవరి హయాంలో లేకుండా చేశారో ప్రజల్ని అడిగితే చెబుతారన్నారు. ఇండెంట్ ప్రకారమే మద్యం సరఫరా చేస్తారనే కనీస జ్ఞానం లేదా?అని ప్రశ్నించారు. గత ఐదేళ్లు కల్తీ మద్యం అమ్మిందెవరో ప్రజలు గుర్తించే వైకాపాను తరిమికొట్టారని తెలిపారు. ములకలచెరువు, ఇబ్రహీంపట్నం ఘటనల విచారణ పారదర్శకంగా జరుగుతోందని వెల్లడించారు. సిట్ విచారణను కూడా తప్పుదోవ పట్టించేలా వైకాపా సోషల్ మీడియా కుట్ర చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా నేతల ప్రోత్సాహంతోనే కల్తీ మద్యం తయారు చేసినట్లు జనార్ధనరావు అంగీకరించాడన్నారు. ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకే కల్తీ మద్యం తయారు చేసినట్లు అంగీకరించాడని వ్యాఖ్యానించారు. హోలోగ్రామ్, ట్రాక్ అండ్ ట్రేస్ విధానం 2014-19లోనే తీసుకొచ్చామని గుర్తు చేశారు.

# అసహ్యించుకునేలా వైకాపా అసత్య ప్రచారాలు

**ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి వేల కోట్ల దోపిడీ**

**కల్తీ మద్యంపై వైకాపా మాట్లాడడం సిగ్గుచేటు**

**చంద్రబాబు పాలనతో అభివృద్ధిలో దూకుడు**

**మీడియా సమావేశంలో మంత్రి పార్థసారథి**




**విజయవాడ :** ప్రజలు అసహ్యించుకునేలా వైకాపా అసత్యాలు చెబుతోందని మంత్రి పార్థసారథి అన్నారు. ప్రపంచమంతా ఏపీ దిశగా చూస్తుంటే.. వైకాపా మాత్రం అసత్యాలు మాట్లాడుతోందని విమర్శించారు. నకిలీ మద్యంపై కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోం దన్నారు. ఈ విషయంలో ఎవర్నీ వదిలిపెట్టేదిలేదన్నారు. గత ప్రభుత్వ నేతలు ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి రూ.వేల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు సమర్థపాలన చూసి ఏపీకి పరిశ్రమలు వస్తున్నాయన్నారు. ప్రజల్లో వైషమ్యాలు రెచ్చగొట్టేలా వైకాపా నేతలు ప్రవర్తిస్తున్నారు. రాజకీయ లబ్ది కోసం ప్రయత్నిస్తున్నారు. కల్తీ మద్యంపై వైకాపా నేతలు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. వైకాపా హయాంలో నాసిరకం మద్యం వల్ల ప్రజలు అనారోగ్యం పాలయ్యారు. నకిలీ మద్యాన్ని మా ప్రభుత్వం ఉక్కుపాదంతో అణిచివేస్తోంది. సిట్ రిపోర్టుకు అనుగుణంగా తదుపరి చర్యలు ఉంటాయని పార్థసారథి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతోందని మంత్రి పార్థసారథి అన్నారు. గోబెల్స్ సిగ్గుపడేలా అభివృద్ధి జరుగుతోందన్నారు. వైసీపీ అసత్య ఆరోపణలు చేస్తోందని మండిపడ్డారు. గత ఐదేళ్లు ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని... ప్రజలు ఎలా బుద్ధి చెప్పారో ఎన్నికల్లో చూశామన్నారు మంత్రి. మద్యం కుంభకోణాల్లో వాస్తవాలు బయటపడుతున్నాయని.. దీనితో కల్తీ మద్యం పేరిట డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. నాటి వైసీపీ పాలనలో మద్యంలో కూడా హానికర పదార్థాలు ఉన్నాయని రిపోర్ట్ వచ్చిందని వెల్లడించారు. అయితే ఈరోజు మద్యం పరీక్షల్లో హానికర పదార్థాలు లేవని రిపోర్ట్ వచ్చిందని.. అది కూటమి ప్రభుత్వ నిస్పక్ష ధోరణి అని చెప్పుకొచ్చారు. కల్తీ మద్యంపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. టీడీపీ నేతలున్నా పార్టీ నుంచి ఇప్పటికే సస్పెండ్ చేశామని అన్నారు. కల్తీ మద్యాన్ని అరికట్టాలని ప్రభుత్వ సురక్ష యాప్ తీసుకొచ్చిందని తెలిపారు. యాప్ ద్వారా హోలో గ్రామ్ నుంచి సమాచారం తెలుసుకోవచ్చని.. దీనిపై తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారన్ని ÷ర్ అయ్యారు. వైసీపీ హయాంలో స్కూటర్స్‌లో మద్యం డోర్ డెలివరీ చేశారని.. నేడు నేతి బీరకాయ మాటలు చెప్పటం హాస్యాస్పదమంటూ ఎద్దేవా చేశారు. డిజిటల్ పేమెంట్స్ కే ఎక్కువ ప్రాధాన్యత అని తేల్చిచెప్పారు. ప్రభుత్వ అధికారులతో తాము మద్యం అమ్మడం లేదని స్పష్టం చేశారు. తక్కువ ధరకు లిక్కర్‌ను అన్ని నియోజకవర్గాల్లో అందిస్తున్నామని అన్నారు. బార్లలో 15 శాతం ఎక్కువ ట్యాక్స్‌తో లిక్కర్ అమ్మే దానిపై కమిటీ వేయనున్నట్లు తెలిపారు. పీపీపీ విధానంపై వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీలో మాట్లాడేవారన్నారు. చంద్రబాబు నాయకత్వంలో కుంభకోణాలు లేకుండా పాలన సాగుతోం దన్నారు. తక్కువ ధరకు నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నామని చెప్పారు. అధికారుల మనోధైర్యం దెబ్బ తీసేలా వైసీపీ ప్రవర్తిస్తోందని విమర్శించారు. చట్టపరంగా పని చేసే అధికారులకు అండగా ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. వైసీపీ అధికారంలోకి వస్తామని కలలు కంటోందని ఎద్దేవా చేశారు. దళిత, బడుగు వర్గాల అధికారులే టాగంట్‌గా వైసీపీ వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్ త్వరలో కల్తీ మద్యంపై వాస్తవాలు బహిర్గతం చేస్తుందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.

# నేటినుంచి ఆస్ట్రేలియ పర్యటనకు లోకేశ్

### సీఐఐ సదస్సుకు పెద్దెత్తున ప్రచారం

**అమరావతి :** ఏపీ విద్యా,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నేటినుంచి ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. ఈనెల 19 నుంచి 24 వరకు ఆరు రోజులపాటు ఆస్ట్రేలియాలో లోకేష్ పర్యటిస్తారు. ఈ మేరకు మంత్రి ఆస్ట్రేలియా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఇందులో భాగంగా ఆస్ట్రేలియా వర్సిటీల్లో అధునాతన బోధనా పద్ధతులపై అధ్యయనం చేయనున్నారు. సీఐఐ పార్ట్‌నర్ షిప్ సమ్మిట్ విజయవంతంపై రోడ్ షోలకు మంత్రి లోకేష్ హాజరుకానున్నారు. కాగా.. ఏపీకి భారీ పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా మంత్రి లోకేష్ ఇప్పటికే వివిధ దేశాల్లో పర్యటించిన విషయం తెలిసిందే. ఆయా పర్యటనలు విజయవంతమై అనేక కీలక పెట్టుబడులను రాష్ట్రానికి తీసువచ్చారు. తాజాగా ఇప్పుడు ఆస్ట్రేలియాలో మంత్రి లోకేష్ పర్యటించనున్నారు. ఆదివారం నుంచే ఈ పర్యటన కొనసాగనుంది. ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్‌లో పాల్గొనాలని లోకేష్‌కు ఢిల్లీలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ప్రత్యేక ఆహ్వాన లేఖను పంపిన విషయం తెలిసిందే.

# నిధుల కొరత ఉన్నా నెట్టుకు వస్తున్నాం

### స్వచ్ఛాంధ్రలో ప్రతినెలా ఒక థీమ్‌తో వెళుతున్నాం
### పురపాలక శాఖ మంత్రి నారాయణ వెల్లడి



**విజయవాడ :** నగరంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..తూర్పు నియోజకవర్గంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనటం జరిగిందని.. ఈ కార్యక్రమాన్ని 2014లో సీఎం చంద్రబాబు ప్రారంభించినట్లు గుర్తుచేశారు. పీఎం మోదీ ఏ నిబంధనలు అయితే పెట్టారో అవే స్వచ్ఛాంధ్రలో ఉన్నాయని తెలిపారు. ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఉంటుందని.. ప్రతి నెల ఒక థీమ్‌తో ముందుకు వెళ్తున్నామన్నారు. కాలుష్య నివారణ , సోలార్, గ్రీన్ ఎనర్జీ, సూర్య ఘర్ వంటి వాటిపై అవగాహన కల్పించడం జరుగుతుందని వెల్లడించారు. సూర్య ఘర్‌లో ప్రతి ఒక్కరికి సబ్సిడీ ఉంటుందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలకు పూర్తి స్థాయిలో సబ్సీడీ అందిస్తున్నామని తెలిపారు. డ్రైనేజ్ వాటర్‌ను కాల్వలోకి మళ్ళించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. 2014, 2019 లో అనేక స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపట్టామని.. కానీ 2019, 2024 మధ్య స్వచ్ఛాంధ్రను పక్కన పెట్టారని మండిపడ్డారు. మళ్ళీ 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి స్వచ్ఛాంధ్రను పట్టాలు ఎక్కించడం జరిగిందన్నారు. మున్సిపలిటీలో లైట్స్, రోడ్డుపై దృష్టిపెట్టామని చెప్పారు. నిధుల కొరత ఉన్న మాట వాస్తవమని.. గత ప్రభుత్వం చేసిన 10 లక్షల కోట్ల అప్పులు ఉన్నందున కొంత ఇబ్బంది ఉందన్నారు. అన్నింటినీ అధిగమిస్తూ ముందుకు వెళ్తున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణతో పాటు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు పాల్గొన్నారు.


# బందరు ప్రజలను మోసం చేస్తున్న మంత్రి కొల్లు

### కొల్లు రవీంద్ర తీరుపై మండిపడ్డ పేర్ని నాని



**మచిలీపట్నం :** మచిలీపట్నం ప్రజలతో మంత్రి కొల్లు రవీంద్ర ఆటలాడుతున్నాడని వైసీపీ నేత పేర్నినాని అన్నారు. కొల్లు రవీంద్ర స్వార్థం కోసం జనంతో ఆటలాడుతున్నారు.. 13వ తేదీన మున్సిపల్ అధికారులతో ఒక నోటీస్ ఇప్పించారు.. జూలైలోనే మున్సిపల్ అధికారులతో కొల్లు రవీంద్ర ఓ ప్లాన్ ను రెడీ చేసుకున్నారు.. బెల్లపుకోట్ల సందును నేను మొదటి సారి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే విస్తరణ చేశా.. 2014లో మంత్రిగా ఉన్నప్పుడు రోడ్డు విస్తరణ చేయాలనే ఆలోచన రాలేదు.. రోడ్డు విస్తరణపై పేపర్లో వచ్చే వరకూ ఎవరికీ తెలియదు.. హడావిడిగా పేపర్ ప్రకటనపై మచిలీపట్నం ప్రజల్లో ఆందోళన మొదలైంది.. రూ. 10 కోట్లతో మిల్లు, 20 కోట్లతో కమర్షియల్ కాంప్లెక్స్, 5 కోట్లతో గెస్ట్ హౌస్ కడుతున్నాడు.. కొల్లు రవీంద్ర చేపట్టే ఒక్క నిర్మాణానికీ ప్లాన్లు లేవు.. చిన్నచిన్న వారిపై ప్రతాపం చూపించే మున్సిపల్ కమిషనర్ కు కొల్లు రవీంద్ర నిర్మాణాలు కనిపించలేదా అని మాజీ మంత్రి పేర్నినాని ప్రశ్నించారు. ఇక, ప్లాన్లు లేకుండా నిర్మాణాలు జరుగుతుంటే ముడా కళ్లు మూసుకుందా అని మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్నినాని ప్రశ్నించారు. మంత్రి కొల్లు రవీంద్ర అండ చూసుకుని మున్సిపల్ కమిషనర్ రెచ్చిపోతున్నాడు.. సామాన్యులు ఇల్లు కట్టుకుంటుంటే మున్సిపల్ సిబ్బంది వాలిపోతున్నారు అని ఆరోపించారు. స్థానిక టీడీపీ ఇంఛార్జ్ లకు కమిషన్ ఇస్తేనే అనుమతులు ఇస్తున్నారు.. నువ్వు మీ ఇంఛార్జిలకు ఎంత కమిషన్ ఇచ్చావ్ కొల్లు రవీంద్ర.. బడ్డీ కొట్లు కూలగొట్టించి నీ ఇంఛార్జీలకు కమిషన్లు ఇప్పించి మళ్లీ అక్కడే షాపులు పెట్టించావ్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొల్లు రవీంద్ర కడుతున్న కమర్షియల్ కాంప్లెక్స్ కు కనీసం ఎ÷-లాన్ లేదు.. తన కాంప్లెక్స్ ఎలాన్ కోసం రోడ్డును విస్తరణ చేయిస్తున్నాడు.. చంద్రబాబు, లోకేష్ ఆశ్చర్యపోయే స్థాయిలో కొల్లు రవీంద్ర ఆస్తులు పోగేశాడు అని పేర్నినాని ఆరోపించారు.

# స్వచ్ఛతలో ఏపీకి గుర్తింపు



**శ్రీకాకుళం :** స్వచ్ఛతలో ఏపీకి దేశ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. స్వచ్ఛాంధ్ర సేవా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. సూర్యభగవానుడి పరిసరాల్లో స్వచ్ఛతా కార్యక్రమం చేశామని.. 25 లక్షల మొక్కలు నాటామని తెలిపారు. సైకిల్ ట్రాక్‌లు నగరంలో ఏర్పాటు చేస్తామని.. సైకిల్ ఫర్ సండే సైకిల్ రూట్‌లను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. గూగుల్ ఓ చరిత్రాత్మకమైన పెట్టుబడి అని.. న భూతో న భవిష్యత్ అంటూ పేర్కొన్నారు. గూగుల్‌ను రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు మంత్రి లోకేష్ విశేషమైన కృషి చేశారని కొనియాడారు. దీని ద్వారా 1,88,000 వేల ఉద్యోగాలు డైరెక్ట్‌గా, ఇండైరెక్ట్‌గా రానున్నాయన్నారు కేంద్రమంత్రి . డేటా సెంటర్‌కు అనుబంధంగా పవర్, వాటర్, ఫుడ్ ఇండస్ట్రీలు వస్తాయని తెలిపారు. గూగుల్ రావడం చూసి వైసీపీ వారు జీర్ణించుకోలేక పోతున్నారని.. విమర్శిస్తున్నారని మండిపడ్డారు. 5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ఒక్క పెట్టుబడి తేలేదని విమర్శించారు. ప్రతిపక్షంలో కూర్చుని బ్రాండ్ ఏపీ పేరును సర్వనాశనం చేస్తున్నారన్ని ÷ర్ అయ్యారు. వైసీపీ ఎన్ని విమర్శలు చేస్తుంటే అంతగా వారి అవివేకం, అజ్ఞానం ప్రజలకు తెలుస్తాయన్నారు. అన్ని జిల్లాలకు ఐటీ విస్తరించాలని శ్రీకాకుళం జిల్లాలో కూడా క్లస్టర్‌లు గుర్తించామని చెప్పారు. ఫ్యూచర్ టెక్నాలజీ కంపెనీలను అన్ని జిల్లాలకు తీసుకొస్తామన్నారు. నవంబర్‌లో సీఐఐ సమ్మిట్‌లో అనేక ఒప్పందాలు జరగనున్నాయని వెల్లడించారు. పలాసలో కార్గో ఎయిర్పోర్ట్ వల్ల ఎవరికీ అన్యాయం జరగదని స్పష్టం చేశారు. అందరికీ న్యాయం చేసి ఎయిర్పోర్ట్‌ను ముందుకు తీసుకువెళ్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## బాన్సువాడ బి సి బంద్ లో పాల్గొన్న అగ్రోస్ చైర్మన్. మాజీ డి సి సి బి చైర్మన్ కే బాలరాజు ,పోచారం భాస్కర్ రెడ్డి.





**బాన్సువాడ అక్టోబర్18( సమయం న్యూస్).:** ఈరోజు బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద 42% బీసీ రిజర్వేషన్ బిల్లును అడ్డుకుని కేంద్ర ప్రభుత్వం నుండి మద్దతు లేకపోవడం పట్ల నిరసనగా బీసీ నేతల బంద్ పిలుపుకు మద్దతుగా బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్ర బంద్ లో పాల్గొన్న రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి గారు ఈ రాష్ట్ర బంద్ లో బాన్సువాడ పట్టణ మరియు గ్రామీణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, BC నాయకులు పాల్గొన్నారు

## బీసీ హక్కుల కోసం బంద్ విజయవంతం

### - మల్కాజిగిరిలో భారీ ర్యాలీ



**నేరేడ్‌మెట్, అక్టోబర్ 18:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్న డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు చేపట్టిన బంద్ శనివారం విజయవంతంగా ముగిసింది. బీసీ సమాన హక్కుల సాధనలో భాగంగా నిర్వహించిన ఈ బంద్‌కు అనేక రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించాయి. మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని సత్యం నగర్ నుంచి వినాయక్ నగర్, మేల్మెట్ వరకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వివిధ పార్టీ నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, వ్యాపారవేత్తలు, సామాన్య ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బీసీలకు న్యాయం జరగాలంటే 42 శాతం రిజర్వేషన్లు అమలు కావాలని, బీసీ రిజర్వేషన్ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చి పార్లమెంట్‌లో ఆమోదింపజేయాలని డిమాండ్ చేశారు. బీసీలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలంటే ఇది అత్యవసరమని పేర్కొన్నారు. బంద్‌ను శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ సోషల్ మీడియా ప్రతినిధి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై కమిషనర్ జిల్లా కలెక్టర్ తో చర్చలు



**ఖమ్మం, అక్టోబర్ 18 : ( సమయం న్యూస్ )** కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని శని వారం సమాచార హక్కు చట్టం కమీషనర్ పి.వి. శ్రీనివాస రావు కలిశారు. సమాచార హక్కు చట్టం అమలు, సమాచార హక్కు చట్టం నిబంధనలు 4(1)(బి), 6(1) లపై పౌర సమాచార అధికారులకు అవగాహన కార్యక్రమాల నిర్వహణ, జిల్లాలో పెండింగ్ ఉన్న ఆర్టీఐ దరఖాస్తుల పరిష్కారం మార్గం తదితర అంశాల పై కమీషనర్, కలెక్టర్ తో చర్చించారు.

## పెళ్ళిచేసుకుంటానని నమ్మించి మోసం

### యువకుడు అరెస్టు

**రాయపోల్,అక్టోబర్18,** పెళ్లి చేసుకుంటానని నమ్మించి యువతని మోసం చేసిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. తొగుట సిఐ లతీఫ్, రాయపోల్ ఎస్సై మానస తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రాం సాగర్ గ్రామానికి చెందిన ఒక మైనర్ యువతి (17) గత సంవత్సరం ఇంటర్మీడియట్ పూర్తి చేసి 5 నెలలుగా కుట్టుమిషిణి నేర్చుకుంటుంది. అదే గ్రామానికి చెందిన జోడు శ్రీకాంత్ ట్రాక్టర్ డ్రైవర్గా యువతి ఇంట్లో పనిచేసేవాడు. గత మూడు సంవత్సరాల క్రితం యువతి ని పరిచయం చేసుకొని తనను పెళ్లి చేసుకుంటానని వాట్సాప్ లో మేసేజ్ చేసిన రెండు నెలలకు శ్రీకాంత్ ఇంట్లో ఎవరు లేని సమయం లో యువతిని ఇంటికి పిలిపించుకొని పెళ్లి చేసు కుంటానని నమ్మించి బలవంతంగా శారీరకంగా వాడుకున్నాడు. ఇలా చాలా సార్లు బలవంతంగా వాడుకున్నాడు. ఇప్పుడు పెళ్లి చేసుకొమ్మని అంటే నేను చేసుకోను అని అనడంతో యువతి ఏడుస్తూ కుర్చోగా యువతి తల్లి గమనించి ఏమైందని అడుగగా విషయం చెప్పడం తో తల్లి వెంటనే రాయపోల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి యువకుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు ఎస్ఐ మానస తెలిపారు.

## రాష్ట్ర వ్యాప్తంగా బీసీల బంద్ కు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బంద్ లో పాల్గొని విజయవంతం చేసిన బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు

**వరంగల్ అక్టోబర్ 18. (సమయం న్యూస్) :** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ . మరియు రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం..! .నేడు రాష్ట్ర వ్యాప్తంగా "బీసీ బంద్" కు జేఏసీ మరియు బీసీ సంఘాల పిలుపుమేరకు బీఆర్ఎస్ పార్టీ మద్దతు తెలిపిన సందర్భంగా పర్వతగిరి మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల %ట% తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాలలో, వివిధ వ్యాపార షాపులో సంపూర్ణ బంద్ నిర్వహించడం జరిగింది .

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల బీసీ నాయకులు మాట్లాడుతూ – రిజర్వేషన్లు ఇచ్చే పార్టీలే బంద్ కు మద్దతు ప్రకటించటం నవ్వులాటగా ఉంది. దొంగ జీవోలు ఇచ్చిన కాంగ్రెస్, బీసీ బిల్లును పాస్ చేయించాల్సిన బీజేపీ లు బంద్ కు మద్దతు పేరుతో డ్రామాలు చేస్తున్నాయి.– బీసీ బిడ్డలను పదే పదే మోసం చేస్తున్నారు.– స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి బీసీలను మోసం చేస్తున్నారు. –తెలంగాణ ఉద్యమం మాదిరిగా మరో బీసీ ఉద్యమాన్ని చేపడతాం. బీసీ బంద్ ను విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నా. బీసీల రిజర్వేషన్లు అమలు చేసేలా టెక్నికల్ గా








ప్రభుత్వాలు సరైన వాదనలు వినిపించటం లేదు. ఈ కారణంగానే బీసీలకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో తీర్పులు వస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ రూల్స్ ప్రకారం జనగణన నిర్వహించలేదు. జీవో 9 విషయంలో కూడా కాంగ్రెస్ కు చిత్తశుద్ధి లేదు. అందుకే కోర్టు జీవో ను కొట్టేసింది. బీసీల రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, బీజేపీలకు చిత్తశుద్ధి లేదు. – ఇప్పటికిప్పుడే ఎన్నికలు జరగాల్సినంత తొందర ఏముంది?– మహారాష్ట్ర, తమిళనాడు లో 5 ఏళ్ల వరకు ఎన్నికలు జరగలేదు. – బీసీలకు రిజర్వేషన్ల అంశం తేలిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఏర్పుల శ్రీనివాస్,ఫోరం అధ్యక్షుడు అమడగాని రాజు యాదవ్, గొనె సంపత్, బండి సంతోష్, కొల్లూరు వెంకటేశ్వర్లు పిడుగు సాయిలు, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు,మండల ఉప అధ్యక్షులు చింతల శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు బూర శ్యామ్, మండల నాయకులు రంగు కుమార్ ఫర్టిలైజర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మెరుగు వెంకటేశ్వర్లు, వేల్పుల రాజు,పిట్టల రాజు,బల్లె వెంకట రాజాం, శంషుద్దీన్, జంగ వీరమల్లు, దాడి సదానందం, బంగారపు రంజిత్,చింతపట్ల సునీల్ రావు, బొట్ల శ్రీకాంత్ దోమటి రాజు, వర్ధన్నపేట నియోజవర్గ సోషల్ మీడియా నాయకులు చిన్నపెల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు...

## ఖీలా వరంగల్ కోటను సందర్శించిన టాంజానియం దేశస్తులు





**వరంగల్ అక్టోబర్ 18. (సమయం న్యూస్) :** ఖీలా వరంగల్ కాకతీయులు ఏలిన సామ్రాజ్యం అయినా ఓరుగల్లు కోటను 30 మంది టాంజానియన్ పౌర సేవకులు కోటను సందర్శించారు. వారికి పర్యాటకశాఖ గైడ్ రవి యాదవ్ కళాఖండాలను చూపించుకుంటూ చరిత్రను వివరించారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ మానవ వనరుల అభివృద్ధి సంస్థలో మానవ వనరుల కార్యకలాపాలను నిర్వహించడానికి డిజిటల్ టెక్నాలజీలను ఉపయోగించడంలో శిక్షణ పొందుతున్న టాంజానియం పౌర సేవకులు ఈరోజు పర్యాటక కేంద్రాల అయినటువంటి ఓరుగల్లు కోటను చూసి మంత్రముగ్ధులైనారు. శిల్పకళలను వారి వెంట తెచ్చుకున్న కెమెరాలలో బంధించుకున్నారు. వారితో మిల్స్ కాలనీ ఎస్సై శ్రావణ్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది, పర్యాటకశాఖ సౌండ్ అండ్ లైట్ షో ఇంచార్జ్ అజయ్ మరియు సిబ్బంది వారి వెంట ఉన్నారు

### శ్రీమాతా స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో

## జి డబ్ల్యూ ఎం సి పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత చీరలు మరియు శాలువాల పంపిణీ





**వరంగల్ అక్టోబర్ 18. (సమయం న్యూస్) :** ఈరోజు వరంగల్ మహానగరం 33వ డివిజన్ లో శ్రీమాతా స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో 33 వ డివిజన్ కార్పొరేటర్ సహకారంతో శ్రీమాతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు ముద్దసాని మల్లిక అధ్యక్షతన వరంగల్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు మహిళలకు చీరలు పురుషులకు శాలువాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్ మరియు స్థానిక మున్సిపల్ పారిశుధ్య కార్మికులు పాల్గొని సమస్త వారు అందజేసిన చీరలు శాలువాలు స్వీకరించారు అనంతరం సంస్థ వారు ఏర్పాటు చేసిన భోజనాలనలను స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అనంతరం సమస్త అధ్యక్షురాలు ముద్దసాని మల్లికా మాట్లాడుతూ మా సంస్థ గత మూడు సంవత్సరాలుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాము అందులో భాగంగా పేదలకు బట్టల పంపిణీ మారుమూల ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఆశ్రమాలలో అన్నదానాలు ఎవరు లేని అనాధలకు నిత్యావసర సరుకులు వరద వంపుకు గురైన ప్రాంతాలలో బియ్యం పంపిణీ నిత్యవసర సరుకులు పంపిణీ తదితర సేవా కార్యక్రమాలు వంటివి చేశామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ కార్యవర్గం ప్రధాన కార్యదర్శి నాన్నపు సంజీవరావు. తదితర కార్యవర్గం పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి పరామర్శ.



**రాయపోల్,అక్టోబర్18** దౌల్తాబాద్ మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బండారు రాజయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత కుటుంబంలో పుట్టి 1995 సంవత్సరంలో సర్పంచిగా సమాజ సేవ కోసం ప్రజలతో మమేకమై గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని ఎంతోమంది మన్ననలు పొందారన్నారు. అలాగే అదే గ్రామానికి చెందిన జనగామ దయాకర్ పాముకాటు వేయడంతో ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. అతడి కుటుంబాన్ని పరామర్శించారు. మండల కేంద్రంలో పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి తల్లి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని కూడా పరామర్శించారు. ఆయన వెంట దుబ్బాక బిఆర్ఎస్ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్, దౌల్తాబాద్ మండల పార్టీ అధ్యక్షులు సయ్యద్ రహీమోద్దీన్, తాజా మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు బండారు దేవేందర్, మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి,తాజా మాజీ కో కో ఆప్షన్ హైమద్, రమేష్ గౌడ్, సత్తయ్య, స్వామి, వెంకటయ్య, కృష్ణ, బాల్రెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీకాంత్, రమేష్,ప్రకాష్ తదితరులు ఉన్నారు.

## సిసిఓ రఘురాములు కుటుంబానికి అండగా ఉపాధ్యాయ మిత్రులు



**రాయపోల్,అక్టోబర్ 18:** రాయపోల్ మండల సిసిఓ రఘురాములు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి అత్యవసర పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఈ విషయం గ్రహించిన ఉపాధ్యాయ మిత్రులు అండగా నిలిచారు. ఈ నేపథ్యంలో మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి సహకారంతో ఒక సందేశం ఫార్వర్డ్ చేయగానే జిల్లా అధికారులు, ఉపాధ్యాయ మిత్రులు వెంటనే స్పందించారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు, మండలంలోని ఉపాధ్యాయ మిత్ర బృందం సహృదయంతో ముందుకు వచ్చి శనివారం మండల కేంద్రం రాయపోల్ లో ఆయనను పరామర్శించి,వారి కుటుంబానికి దాదాపు రూ. 1,30,000/- లు అందజేశారు .రఘురాములు కుటుంబం తరఫున సహకరించిన ఉపాధ్యాయులందరికి మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

19-10-25 Samayam_Layout 1 10/19/2025 1:30 AM Page 7



# సిపిఆర్ శిక్షణ ను సద్వినియోగం చేసుకుని ప్రాణాలను కాపాడాలి

- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్
- ప్రాణ రక్షణలో సిపిఆర్ ప్రాముఖ్యత పోలీస్ సిబ్బందికి అవగాహన.




**నారాయణపేట, అక్టోబర్,18(సమయం న్యూస్) :** పోలీసు సిబ్బంది ఎల్లప్పుడు ప్రజలతో ప్రత్యక్షంగా పనిచేస్తారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించడానికి ప్రాథమిక సిపిఆర్ పద్ధతులు తెలుసుకోవడం ఎంతో అవసరం అని శిక్షణను సద్వినియం చేసుకొని మరింత సమర్థవంతంగా గుండెపోటు బారిన పడిన వ్యక్తులను ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడాలని నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ పోలీసులకు సూచించారు. ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో లైఫ్ సేవర్ అసోసియేషన్ ఢిల్లీ వైద్య నిపుణులు డాక్టర్ రాకేష్ సిపిఆర్ చేయు విధానంపై ప్రాక్టికల్ గా జిల్లా పోలీసులకు అవగాహన కల్పించి వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... సిపిఆర్ అనేది అత్యవసర సమయంలో హాస్పిటల్ కి వెళ్ళే లోపు హార్ట్ ప్రాబ్లమ్ ఉన్న, ఊపిరి పీల్చుకోవడానికి ఇబ్బందిగా ఉన్న వారికి సిపిఆర్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. సి పి ఆర్ నేర్చుకోవడం పోలీసులకు చాలా ఉపయోగపడుతుందని, ఏప్పుడు ఎక్కడ ఏ విధంగా ఉపయోగపడుతుందో చెప్పలేము, నిత్యం పోలీస్ అధికారులు సిబ్బంది విధులు నిర్వర్తిస్తుంటారని ఎక్కడైనా ఆపద వస్తే వెంటనే వెళ్ళేది పోలీసులు తర్వాత (108) డాక్టర్లని కావున ప్రతి ఒక్కరు సి.పి.ఆర్ నేర్చుకుంటే తప్పకుండా ఒక ప్రాణాన్ని కాపాడిన వాలం అవుతంమని సూచించారు. నారాయణపేట జిల్లాలో హార్ట్ ఎటాక్ తో ప్రాణాలు పోకుండా చూడాలని, కావున సిపిఆర్ ప్రతి ఒక్కరు నేర్చుకుని పక్కవారికి నేర్పించాలని సూచించారు. అనంతరం డాక్టర్ రాకేష్ సీ పీ ఆర్ అనేది ఛాతీ కుదింపులతో కూడిన అత్యవసర ప్రక్రియ , ఇది తరచుగాకృత్రిమ వెంటిలేషన్‌తో కలిపి లేదా నోటి నుండి నోటిని మాన్యువల్‌గా చెక్కుచెదరకుండా మెదడు పనితీరును మాన్యువల్‌గా కాపాడే ప్రయత్నంలో ఆకస్మిక రక్త ప్రసరణ, శ్వాసను పునరుద్ధరించడానికి తదుపరి చర్యలు తీసుకోబడుతుందనీ అందరికీ చూపించారు. శిక్షణలో ఎవరైనా వ్యక్తి అపస్మారక స్థితిలో కింద పడిపోయినప్పుడు అతనికి చాలామంది ఉద్యోగులకు సిపిఆర్ ఎలా చేయాలో అనే దానిపై బొమ్మల ద్వారా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి జయ చంద్ర మోహన్, స్టాఫ్ విజయ్ కుమార్, %=×% నరసింహా, ఎస్సైలు నరేష్, పురుషోత్తం, శివ శంకర్ మద్దయ్య, శ్వేత, శిరీష జిల్లా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి.





**వరంగల్ అక్టోబర్ 18. (సమయం న్యూస్):**వరంగల్ పశ్చిమనియోజకవర్గ అభివృద్ధి లో భాగంగా ఈ రోజు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ,నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి గారు 58 వ డివిజన్ పరిధిలోని శ్రీ లక్ష్మి కాలనీ,శ్రీనగర్ కాలనీ,శ్రీ లక్ష్మి నగర్ కాలనీ మరియు రాఘవేంద్ర నగర్ ఫేస్ లో లలో రూ. 1.65 కోట్లతో అంతర్గత రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. నియోజవర్గ పరిధిలో అత్యవసర ప్రాంతాల వారీగా అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. శంకుస్థాపన చేసిన అనతికాలంలోనే పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఒకే రోజు డివిజన్ లో సుమారు 1.65 కోట్లతో పనులకు శంకుస్థాపన చేయడం సంతోషకరమైన విషయం అని అన్నారు. చాలా ఏళ్లుగా పెండింగ్ లో పనులను అడిగిన వెంటనే పరిష్కరించిన సందర్భంగా ఎమ్మెల్యే గారిని కాలనీ వాసులు ప్రత్యేకంగా సన్మానించిన తమ కృతజ్ఞత భావాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు,కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ చేస్తూ పార్లమెంట్లో చట్టం చేయాలి

- బీసీ సంఘాల ఆధ్వర్యంలో బంద్ విజయవంతం
- ఆర్టీసీ డిపో ముందు బైఠాయింపు, గజ్వేల్ పట్టణంలో ప్రదర్శన



**సమయం న్యూస్ గజ్వేల్ అక్టోబర్ 18 :** బీసీ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చేస్తూ పార్లమెంట్లో చట్టం చేయాలని, ప్రజాసంఘాల జేఏసీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు గజ్వేల్ పట్టణంలోని బీసీ జేఏసీ మరియు బహుజన సంఘాల ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణంలో పూర్తిస్థాయిలో బంద్ నిర్వహించడం జరిగింది. బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఉదయాన్నే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో ముందు బైటాయింపు చేయడం జరిగింది, బస్సులు మొత్తం నిలిచిపోవడం జరిగింది, పట్టణంలో బైకుల పై ర్యాలీ నిర్వహిస్తూ వ్యాపార సంస్థలను, ప్రభుత్వ పాఠశాలలు మూసి వేయడం జరిగింది. ప్రైవేట్ విద్యాసంస్థల స్వచ్ఛందంగా బంద్ పాటించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ బిల్లు పెట్టిన సందర్భంలో అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇచ్చాయని అదే సందర్భంలో పార్లమెంట్లో బిల్లు పెట్టి తెలంగాణలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలియాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 16 ప్రకారం 31 డి 1,2 రెండు ప్రకారం గతంలో ప్రత్యేక పరిస్థితులదృష్ట బీహార్ రాష్ట్రంలో 50% మించాయని, తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ జరిపిన కుల గణన ప్రకారం బీసీలు 57% ఉన్నారని ప్రస్తుతం వస్తున్న 27% రిజర్వేషన్లతో రాజకీయ, ఆర్థిక, విద్య, సామాజిక రంగాలలో బీసీలు వెనుకబడ్డారని అన్నారు. బీసీ బిల్లును 9వ షెడ్యూల్ చేర్చి పార్లమెంట్లో ఆమోదింప చేసే బాధ్యత కాంగ్రెస్ బిజెపిపై ఉన్నదని ఉన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటం నిర్వహిస్తామని, భవిష్యత్తులో మరింత ఆందోళన సిద్ధమవుతామని హెచ్చరించారునర్సింగ్ రావు,రామ చంద్రం, స్వర్గం రాజేశం,పంబాల ఎల్లయ్య గుంటుకు శ్రీను, సందబోయిన ఎల్లయ్య ప్రవీణ్ రమణకర్ బారు అరవింద్ తుమ్మ శ్రీనివాస్, చిప్పల యాదగిరి మైసరాములు పొన్నాల కుమార్, ఎండి గౌస్, గడియారం స్వామి, వెంకటేశం చారి, బండ్ల స్వామి, శివలింగ కృష్ణ, పంబాల శివ, శ్రీనివాస్ శ్రీధర్, ప్రశాంత్, వినోద్, విద్యాసాగర్, నాగరాజు, సురేష్, శివ అశోక్ నాయకులు నాయిని యాదగిరి కొట్టాల యాదగిరి, సర్దార్ ఖాన్ జంగం రమేష్,దేవి రవీందర్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు

# బంద్ విజయవంతంసత్తుపల్లిలో బిజెపి కార్యకర్తలపై కాంగ్రెస్ గుండాల దాడి

- బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు



**ఖమ్మం అక్టోబర్ 18 : ( సమయం న్యూస్ )** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు డిమాండ్ చేస్తూ తలపెట్టిన బంద్ కార్యక్రమం విజయవంతమైందని బిసి రాష్ట్ర నాయకులు జ్వాలానరసింహారావు, బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తెలిపారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారుజ్వాలా నరసింహారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన తప్పిదాన్ని కప్పి పుచ్చుకుంటూ నేపాన్ని బిజెపిపై వేయడం సరికాదన్నారు. కావాలనే బీసీలను మోసం చేసేందుకు, అవమానించేందుకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో కోర్టు స్టే వచ్చే విధంగా రాజకీయం చేశారన్నారు. రిజర్వేషన్ల పట్ల చిత్తశుద్ధి ఉంటే కామారెడ్డి డిక్లరేషన్ ను అనుసరించి 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి , బంద్ పాటించడమే కాకుండా బంద్ కార్యక్రమంలోపాల్గొన్నారని తెలిపారు. బంద్ సందర్భంగా సత్తుపల్లి లో తమ కార్యకర్తలపై కాంగ్రెస్ గూండాలు దాడి చేశారని ఆరోపించారు. ఏదైనా విషయాన్ని సిద్ధాంతపరంగా ఎదుర్కోవాలని , భౌతిక దాడి మంచిది కాదని హితవుపలికారు దేశం కోసం ధర్మం కోసం పనిచేసే తమ పార్టీ ప్రజాస్వామ్య విధానాలకు అమితమైన గౌరవం ఇస్తూ , ప్రజాస్వామ్యబద్ధంగానే ముందుకు పోతుందన్నారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. మరోసారి ఇటువంటి దాడులు చేస్తే సహించేది లేదని , ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో ఆ పార్టీ నాయకులు రుద్రగాని మాధవ్ , ఏలూరి నాగేశ్వరరావు , మంద డపు సుబ్బారావు , నల్లగట్ల ప్రవీణ్ , గుత్తా వెంకటేశ్వర్లు , నెల్లూరి బెనర్జీ పాల్గొన్నారు.

# ప్రశాంతంగా బిసి బంద్



**రాయపోల్, అక్టోబర్ 18:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్న డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు చేపట్టిన బంద్ శనివారం విజయవంతంగా ముగిసింది. బీసీ సమాన హక్కుల సాధనలో భాగంగా నిర్వహించిన ఈ బంద్‌కు అనేక రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించాయి. మండల కేంద్రం రాయపోల్ లో ర్యాలి నిర్వహిస్తూ షాపులను మూసివేయించారు. ఈ ర్యాలీలో వివిధ పార్టీ నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, సామాన్య ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిసి కుల సంఘాల ఐక్యవేదిక సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నీల స్వామి,తాజా మాజీ జడ్పీటిసి యాదగిరి లు మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్ విషయంలో అందరి మద్దతు ఉంటుందని, అగ్రకులస్తులు బీసీలకు వ్యతిరేకంగా కోర్టులో కేసులు వేయడం తగదన్నారు. బీసీలకు న్యాయం జరగాలంటే 42 శాతం రిజర్వేషన్లు అమలు కావాలని, బీసీ రిజర్వేషన్ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. బీసీలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలంటే ఇది అత్యవసరమని పేర్కొన్నారు. బంద్‌ను శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పెట సుధాకర్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిజెపి పార్టీ నాయకులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులు ifms పోర్టల్ లో ఆధార్,మొబైల్ నంబర్ నమోదు చేసుకోవాలి.

డి టి ఓ సరోజా.



**నిర్మల్ అక్టోబర్18( సమయం న్యూస్).:** రాష్ట్ర ఆర్థిక శాఖ ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లాలో పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ,ఖజానా శాఖ నుండి వేతనాలు తీసుకుంటున్న ప్రతి ఒక్క ఉద్యోగి IFMIS పోర్టల్ లోని హెచ్ఆర్ మాడ్యూల్ లో ప్రతి ఒక్క ఉద్యోగి తన ఆధార్ కార్డు నెంబర్ ను అదేవిధంగా మొబైల్ నెంబర్ ను అప్డేట్ చేసుకోవాలి . ఈ వివరాలను పూర్తి చేసుకున్న తర్వాతనే అక్టోబర్ నెలకి సంబంధించిన వేతనాల బిల్లును ప్రాసెస్ చేసుకోవాలి . ఒకవేళ పై వివరాలను నమోదు చేసుకోకపోతే డి డి వో లకు అక్టోబర్ నెలకు సంబంధించిన వేతనాల బిల్లులు IFMIS పోర్టల్ లో ఓపెన్ కాదు. కాబట్టి జిల్లాలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి వివరాలను డీడీవోలు కచ్చితంగా నమోదు చేసుకోవాలి. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగుల వివరాలను అప్డేట్ చేసుకోకపోతే వారికి అక్టోబర్ నెలకి సంబంధించిన వేతనాలు మంజూరు కావు . అదేవిధంగా పై వివరాలను అప్డేట్ చేసుకున్న తర్వాత వాటి పూర్తి వివరాలను వేతనాల బిల్లుకు డిడిఓ లు ధ్రువీకరిస్తూ బిల్లుతో పాటు జతపరచాలని జిల్లా ఖజానా శాఖ అధికారి సరోజ గారు ఒక ప్రకటనలో తెలియజేశారు .

19-10-25 Samayam_Layout 1 10/19/2025 1:30 AM Page 8



## గిరిజన తండాలో మంచినీటి సమస్యను పరిష్కరించిన ఉప్పరి ఆంజనేయులు ముదిరాజ్!!





**శివంపేట్ అక్టోబర్ 18 ( సమయం న్యూస్):** శివంపేట మండల కేంద్రంలోని ల చ్చిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని శివయ్య గూడెం తండాలో మంచినీటి సమస్యతో మహిళలు బాధపడుతున్నారని శివయ్య గూడెం తండా గిరిజనులు మండల బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పరి ఆంజనేయులు ముదిరాజ్ దృష్టికి తీసుకువెళ్లారు. మా మంచినీటి సమస్యను పరిష్కరించగలరని విజ్ఞప్తి చేశారు. గిరిజనుల కోరిక మేరకు తన సొంత నిధుల నుండి 10000 వేల రూపాయలు ఖర్చు చేసి మోటార్ ను బాగు చేయించడంతోపాటు కొత్త సాటర్ను గిరిజనులకు ఇప్పించారు. ఈ సందర్భంగా వారు గిరిజనులు చాలా సంతోషించారు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పరి ఆంజనేయులు మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయడం నాకు చాలా సం తోషంగా ఉందని అన్నారు. ప్రజలకు మరింత ఎక్కువగా సేవ చేసే అవకాశం కల్పిం చాలని గ్రామపంచాయతీ ప్రజలకు ఉప్పరి ఆంజనేయులు ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు.

## అల్లినగర్‌లో సర్వే నంబర్ 27లోఅక్రమ నిర్మాణాలపై అధికారులు కొరడా



**పటాన్ చెరు,జిన్నారం, అక్టోబర్ 18(సమయం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని అల్లినగర్ గ్రామంలో అక్రమ నిర్మాణాలపై అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. గ్రామంలోని సర్వే నంబర్ 27లో ప్రభుత్వ భూమిపై అనధికారంగా నిర్మిస్తున్న ఇంటి బేస్మెంట్లను రెవెన్యూ, మున్సిపల్ అధికారులు జెసిపి సహాయంతో కూల్చివేశారు. శనివారం ఉదయం నుంచి ప్రారంభమైన ఈ కూల్చివేత కార్యక్రమం స్థానిక ప్రజల సమక్షంలో శాంతియుతంగా జరిగింది. ఈ నిర్మాణాలపై గత కొంతకాలంగా గ్రామ ప్రజలు కలెక్టర్ కార్యాలయానికి ఫిర్యాదులు అందజేశారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి ప్రైవేటు స్వార్థ ప్రయోజనాల కోసం కొందరు వ్యక్తులు నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదులలో పేర్కొన్నారు. ఆ ఫిర్యాదులపై స్పందించిన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిన్నారం మండల తహసిల్దార్ దేవదాస్ మార్గదర్శకత్వంలో గిర్దవర్ జయప్రకాష్ నారాయణ, గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య సమన్వయంతో అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని కూల్చివేత చర్యలు చేపట్టారు. ప్రభుత్వ భూముల రక్షణకు, అనధికార నిర్మాణాలను అరికట్టడానికి అధికారులు ముందుకొచ్చిన చర్యకు గ్రామస్థులు మద్దతు తెలిపారు. ఇకపై ఎవరు ప్రభుత్వ భూములపై ఆక్రమణలు చేయకూడదని అధికారులు హెచ్చరించారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకునే క్రమంలో రెవెన్యూ, మున్సిపల్ శాఖలు సమన్వయంతో క్రమం తప్పకుండా తనిఖీలు కొనసాగించనున్నట్లు తెలిపారు. ఈ చర్యలతో అల్లినగర్ పరిసరాల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టేవారిలో భయం నెలకొంది.

## ఉత్తర భారత ప్రజల చట్ పూజకు ఏర్పాట్లను చేయండి

**- బొల్లారం మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు ఆనంద్ కృష్ణారెడ్డి**



**పటాన్ చెరు,జిన్నారం, అక్టోబర్ 18(సమయం న్యూస్):** బీహార్, ఒడిశా సహా ఉత్తర భారత రాష్ట్రాల ప్రజలు అత్యంత పవిత్రంగా జరుపుకునే చట్ పూజకు అవసరమైన ఏర్పాట్లు మున్సిపాలిటీ చేయాలని కోరుతూ బొల్లారం మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కిషన్ కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బొల్లారం మున్సిపల్ అధ్యక్షుడు కె.జె.ఆర్. ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ చట్ పూజ సందర్భంగా చెరువులు, ఘాట్ ప్రాంతాల్లో పరిశుభ్రత, వెలుగులు, తాగునీరు, భద్రతా చర్యలు వంటి ఏర్పాట్లు ముందుగానే చేపట్టాలని వారు కమిషనర్‌ను అభ్యర్థించారు. నగరంలోని ఉత్తర భారతీయ సమాజం ఈ పండుగను ప్రతీ ఏటా భక్తి, ఉత్సాహాలతో జరుపుకుంటుందని, ఈసారి కూడా మున్సిపల్ శాఖ సహకారంతో ఘనంగా నిర్వహించాలని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, శ్రీకాంత్ చారి, అఖిల్, ఇతర బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జిన్నారంలో బీసీ బంద్‌కు కాంగ్రెస్ పార్టీ మద్దతు

**పటాన్ చెరు, జిన్నారం, అక్టోబర్ 18 (సమయం న్యూస్) :** జిన్నారం పట్టణంలో బీసీ జేఏసీ పిలుపు మేరకు జరిగిన బంద్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని దుకాణాలను మూసివేయించి బంద్‌ను విజయవంతం చేశారు. వ్యాపారవేత్తలు కూడా స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని సంపూర్ణ సహకారం అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని, బీసీలకు 42% రిజర్వేషన్ల సాధన కోసం పార్టీ అన్ని విధాలుగా పోరాడుతుందని తెలిపారు. రాజకీయాలు ఎన్నికల వరకే కానీ, రిజర్వేషన్ల విషయంలో అన్ని వర్గాలు ఏకమవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఆశయాల సాధనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని, బీసీ బంద్ ద్వారా కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని కోరారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తుంటే, బీఆర్ఎస్%-%బీజేపీలు కపట ప్రేమ ప్రదర్శిస్తున్నాయని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లకు కేంద్రం సహకరించకుంటే రాబోయే ఎన్నికల్లో బీసీల ఓట్లు ఎలా అడుగుతారో బీజేపీ ఆలోచించాలన్నారు.



పార్లమెంటులో బీసీ బిల్లులు వెంటనే ఆమోదించాలని, న్యాయం జరిగేవరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్డే కృష్ణ, వైస్ ఎంపీపీ గంగు రమేష్, ఉపాధ్యక్షుడు రాజు గౌడ్, అండూర్ సత్యనారాయణ, ఊట్ల మాజీ సర్పంచ్ జింకల శివరాజ్, పోతారం మాజీ సర్పంచ్ నిరుడు శ్రీనివాస్, బత్తుల మహేష్, పూజారి కృష్ణ, జింకల రవి, నకిర్తి రమేష్, మహేష్ గౌడ్, నరేందర్, శంకరయ్య, కోటేష్, భాస్కర్, నీలంలత, దిలీప్, మన్నె రఘు, అభిలాష్ గౌడ్, కృష్ణ గౌడ్, హరిశంకర్ గౌడ్, జింక రవి, పుట్ట సుధాకర్, బాల్ రెడ్డి, మహేష్ గౌడ్, నరసింహులు, కృష్ణ లింగం, మోహన్, వెంకటేష్, ప్రవీణ్, సాయికుమార్, బాలేష్, గంగు రాజు, అర్జున్, ప్రవీణ్ చారి, కలీం సామి తదితర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడలు విద్యార్థుల జీవితంలో భాగం కావాలి

- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- జాతీయ క్రీడలకు వేదికగా పటాన్ చెరు
- ఘనంగా ముగిసిన 69వ SGF రాష్ట్రస్థాయి పోటీలు




**పటాన్ చెరు, అక్టోబర్ 18 (సమయం న్యూస్) :** క్రీడలు విద్యార్థుల జీవితంలో భాగం కావాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు పట్టణంలోని మైత్రి మైదానం వేదికగా మూడు రోజులుగా నిర్వహించిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (SGF) రాష్ట్రస్థాయి అండర్-14 బాలుర, బాలికల కబడ్డీ మరియు అండర్-17 బాలుర వాలీబాల్ పోటీలు శనివారం అంగరంగ వైభవంగా ముగిశాయి. రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, "క్రీడలు విద్యార్థుల జీవితంలో భాగం కావాలి. క్రీడల ద్వారా క్రమశిక్షణ, నిబద్ధత, టీమ్ స్పిరిట్ పెరుగుతాయి. రాబోయే రోజుల్లో పటాన్చెరును రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలకు వేదికగా తీర్చిదిద్దుతాం. ఆధునిక మైదానాలు, అత్యాధునిక వసతులతో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తాం" అని తెలిపారు. అనంతరం అండర్-14 కబడ్డీ బాలికల విభాగంలో మహబూబ్ నగర్ జిల్లా ప్రథమ స్థానం, ఖమ్మం జిల్లా ద్వితీయ స్థానం, నల్గొండ జిల్లా తృతీయ స్థానం, వరంగల్ జిల్లా నాల్గవ స్థానం సాధించాయి. అండర్-14 కబడ్డీ బాలుర విభాగంలో మెదక్ జిల్లా ప్రథమ స్థానం, నల్గొండ జిల్లా ద్వితీయ స్థానం, రంగారెడ్డి జిల్లా తృతీయ స్థానం, మహబూబ్ నగర్ జిల్లా నాల్గవ స్థానం పొందాయి. అండర్-17 వాలీబాల్ బాలుర విభాగంలో ఖమ్మం జిల్లా ప్రథమ స్థానం, వరంగల్ జిల్లా ద్వితీయ స్థానం, రంగారెడ్డి జిల్లా తృతీయ స్థానం, మహబూబ్ నగర్ జిల్లా నాల్గవ స్థానం సాధించాయి. ఈ సందర్భంగా వాలీబాల్ జాతీయ క్రీడాకారుడు కృష్ణంరాజు, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు, కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులను ఎమ్మెల్యే జిఎంఆర్ ఘనంగా సన్మానించారు. కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాసాని వీరేష్, జాతీయ ప్రధాన కార్యదర్శి జగదీష్ యాదవ్ మాట్లాడుతూ పటాన్చెరు ఎమ్మెల్యే క్రీడల పట్ల ఆసక్తి కలిగి క్రీడాకారుల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అభినందించారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన క్రీడాకారులు జాతీయస్థాయిలో ప్రాతినిధ్యం వహించడం గర్వకారణమని పేర్కొన్నారు.

వేలాది అభిమానుల సమక్షంలో జరిగిన ఫైనల్స్‌లో మెదక్ జిల్లా అండర్-14 బాలుర జట్టు, మహబూబ్ నగర్ జిల్లా బాలికల జట్టు, ఖమ్మం జిల్లా అండర్-17 బాలుర జట్టు ఘనవిజయాలు సాధించాయి. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు

# శివ్వంపేట చెరువు అలుగు కేజిని అరికట్టండి.

- ఇరిగేషన్ అధికారుల తీరుపై రైతుల మండిపాటు..
- మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె, శ్రీనివాస్ గౌడ్...



**శివంపేట్ అక్టోబర్ 18 ( సమయం న్యూస్) :** భారీ వర్షాలకు ఇటీవలే నిండిన శివ్వంపేట పెద్ద చెరువు పూర్తిగా నిండి అలుగులు పారడంతో రైతులు సంతోషం వ్యక్తం చేయగా, నిండా నిండిన చెరువు నీరంతా అలుగుల రాయి కట్టడం సిమెంట్ సందుల నుండి లికేజి అయి నీరంతా వృధాగా పోతున్నా సంబంధిత అధికారులు స్పందించడం లేదని శనివారం రైతులు ఆందోళన నిర్వహించారు. ఎన్నో రోజుల నుండి శివ్వంపేట పెద్ద చెరువు అలుగుల నుండి లికేజిల అవుతున్న ఇరిగేషన్ ఏఈ సునీతా ఇంతవరకు చెరువును సందర్శించిన పాపాన పోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులో నీళ్లుంటేనే భూగర్భ జలాలు పెరిగి, బోరు, బావుల నుండి పుష్కలంగా నీళ్ళొస్తాయని ఉదరగొట్టే ఉపన్యాసాలిచ్చే ఇరిగేషన్ అధికారులకు శివ్వంపేట చెరువు అలుగు లికేజి అవుతున్న దృశ్యం కనబడటం లేదా అని మండల సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ అధికారులపై మండిపడ్డారు. మండల కేంద్రమైన శివ్వంపేట చెరువునే పట్టించుకోవడం లేదంటే మిగతా గ్రామాలలోని చెరువులు, కుంటలను ఇరిగేషన్ అధికారులు ఇంకేం పట్టించుకుంటారని ఆయన మండిపడ్డారు. ఇంతటి భారీ వర్షాలు కురిసి, చెరువులు, కుంటలు భారీగా నిండిన గాని మండల ఇరిగేషన్ ఏఈ సునీతా ఏఒక్క చెరువును, కుంటను సందర్శించక పోవడం దారుణమని ఆయన మండిపడ్డారు. ఇలాంటి అధికారుల తీరు వల్లనే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇరిగేషన్ నర్సాపూర్ డీఈ శివ్వంపేట పెద్ద చెరువును సందర్శించి, లికేజి అయి నీరంతా వృధాగా పోతున్నా చెరువు నీటిని అరికట్టి, రైతులకు న్యాయం చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా మైనారిటీ నాయకులు షేక్ అలీ, సుశీల సురేష్ నాయక్, కర్రె మైసయ్య,బబ్లు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి తో భేటీ అయిన జిల్లా కలెక్టర్, ఎస్.పి

**భూపాల పల్లి అక్టోబర్18( సమయం న్యూస్) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఛైర్పర్సన్ గౌరవనీయులు శ్రీ సి. హెచ్. రమేష్ బాబు గారితో జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ గారు, ఎస్.పి. కిరణ్ కారే గారు శనివారం భేటీ అయ్యారు. అండర్ ట్రయల్ ప్రిసెనెర్లు మరియు ఇతర అంశాలపై సమీక్షించారు. న్యాయ, పరిపాలన మరియు రక్షణ పరమైన అంశాలపై కలెక్టర్, ఎస్. పి. లకు జిల్లా ప్రధాన న్యాయమూర్తిగారు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ ఏ. నాగరాజ్ గారు, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు శ్రీ ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్ గారు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు శ్రీమతి జి. అఖిల గారు, అడిషనల్ ఎస్.పి. నరేష్ కుమార్ గారు, సి.ఐ.



నరేష్ కుమార్, స్పెషల్ పి. పి. ఎన్.విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# వీధి దీపాల నిర్వహణ సక్రమంగా జరగాలి

- నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి
- ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో వివిధ అంశాలు పై సమీక్ష.



**వరంగల్ అక్టోబర్18( సమయం న్యూస్).:** నగరం లో వీధి దీపాల నిర్వహణ సక్రమం గా జరగాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో ఇంజనీరింగ్ సంబంధిత అంశాల పై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం లో మేయర్ పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ దీపావళి పర్వదినం సందర్భం గా నగర వాసులకు నీటి సరఫరా లో ఆటంకాలు లేకుండా క్షేత్ర స్థాయిలో లోపాలను అరికట్టి నీరు సక్రమం గా సరఫరా అయ్యేలా చూడాలని అవసరం మేరకు నీటి సరఫరా జరగని ప్రాంతాల్లో ట్యాంకర్ ల ద్వారా నీటి సరఫరా చేయాలని అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టబడి కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల తో పాటు ఇతర అభివృద్ధి పనుల పురోగతితో పాటు వీధి దీపాల నిర్వహణ సక్రమం గా నిర్వహించాలని విద్యుత్ స్థంబాల షిఫ్టింగ్ జరగాలని ఈ సందర్భం గా మేయర్ అధికారులను ఆదేశించారు. దీపావళి సందర్భం గా ఉర్సు రంగ లీలా మైదానం లో బల్దియా తరపున విస్తృత ఏర్పాట్లు చేయాలని మైదాన ఆవరణ లో లైటింగ్ తో పాటు భక్తుల సౌకర్యార్థం త్రాగు నీటి సౌకర్యం కల్పించాలని మేయర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఈ సత్యనారాయణ ఈ ఈ లు రవికుమార్ మహేందర్ సంతోష్ బాబు మాధవి లత డి ఈ లు రాజ్ కుమార్ కార్తీక్ రెడ్డి రాగి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బాణసంచా దుకాణదారులు ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు పాటించాలి

- నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి
- బల్దియా ఉన్నతాధికారులతో ఫైర్ సేఫ్టీ నిబంధనల పై సమావేశం...



**వరంగల్ అక్టోబర్18( సమయం న్యూస్). అక్టోబర్18( సమయం న్యూస్:** నగరం లో బాణాసంచా విక్రయదారులు ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు పాటించాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. బాణాసంచా దుకాణ దారులు పాటించాల్సిన విధి విధానాలు, ఫైర్ సేఫ్టీ తదితర అంశాల పై శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించడానికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ దీపావళి పండుగను నగర ప్రజలు ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ప్రధానం గా బాణసంచా కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పండగ సందర్భంగా బాణసంచా దుకాణదారులకు అనుమతులు మంజూరు క్రమం లో సూచించిన జాగ్రత్తలు తూ చా తప్పకుండా పాటిస్తూ విక్రయాలు జరిపేలా చూడాలని మేయర్ అధికారులకు సూచించారు. బాణాసంచా విక్రయ దుకాణాల వద్ద అగ్ని మాపక భద్రతా చర్యలు తప్పనిసరి అని,నగర వ్యాప్తం గా వరంగల్ లో 3 ప్రాంతాల్లో హన్మకొండ పరిధి లో.6 దుకాణాలకు మాత్రమే అనుమతులు ఉన్నాయని అక్కడ మాత్రమే టపాసులు కొనుగోలు చేయాలని పండుగ వేళ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా, ప్రజల భద్రతే మా మొదటి కర్తవ్యం అని అందుకే టపాకాయల దుకాణాలను కేవలం అనుమతించిన ప్రాంతాల్లోనే ఏర్పాటు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని ప్రతి టపాసుల దుకాణం వద్ద అగ్నిమాపక పరికరాలు, సురక్షిత ప్రాంతాలు,ఎమర్జెన్సీ ఎగ్జిట్ మార్గాలు ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని ప్రజల భాగస్వామ్యంతో, నగర ప్రజలు సురక్షితంగా దీపావళి వేడుకలు జరుపుకునేలా జీ డబ్ల్యూ ఎంసీ అన్ని విభాగాల సమన్వయంతో చర్యలు తీసుకుంటు ందని పరిశుభ్రత, భద్రత, ప్రజల అవగాహన దీపావళి విజయవంతం కావడానికి మూడు ప్రధాన అంశాలు అని మేయర్ స్పష్టం చేశారు. అదనపు కమిషనర్ చంద్రశేఖర్ డి ఎఫ్ ఓ శంకర్ లింగం సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి డిప్యూటీ కమిషనర్ లు రవీందర్ ప్రసన్న రాణి ఎం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో స్వీట్, బేకరీ షాపులపై ప్రత్యేక తనిఖీలు

- 60 కిలోల లేబుల్ లేని ఆహార పదార్థాలు సీజ్
- ఫుడ్ సేఫ్టీ అధికారి,డాక్టర్ బట్టి ప్రభాకర్.



**సూర్యాపేట అక్టోబర్,18( సమయం న్యూస్).:** ఆహార భద్రత ప్రమాణాల అమలులో భాగంగా, శుక్రవారం సూర్యా పేట పట్టణంలోని స్వీట్ షాపులు మరియు బేకరీలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు ఫుడ్ సేఫ్టీ అధికారి,డాక్టర్ బట్టి ప్రభాకర్ తెలిపారు. ఈ తనిఖీల్లో కింది సంస్థలను పరిశీలించడం జరిగిందని వెల్లడించారు.

బెంగళూరు అయ్యంగార్ బేకరీడాల్ఫిన్ బేకరీఎల్.ఎస్. బేకరీఫేమస్ బేకరీమిఠాయి పోట్లం శ్రీ మిత్రశివ బేకరీ

తనిఖీలలో గుర్తించిన లోపాలుబేకరీలలో పరిశుభ్రత (శానిటరీ మెయింటెనెన్స్) మరియు సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత (పర్సనల్ హైజీన్) పాక్షికంగా మాత్రమే పాటించబడుతున్నట్టు గుర్తించారు.సిబ్బందికి సంబంధించిన వైద్య ధృవపత్రాలు (మెడికల్ సర్టిఫికెట్స్) నిర్వహించడం లేదు.

**తీసుకున్న చర్యలు:** సింథటిక్ రంగులు వాడకం వల్ల కలిగే హానికర ప్రభావాల గురించి షాపుల యజమానులకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. అనుమానం ఉన్న కొన్ని నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపారు.గడువు ముగిసిన ఆహార పదార్థాలను వెంటనే ధ్వంసం చేయించారు.లేబులింగ్ లేకుండా నిల్వ ఉంచిన సుమారు 60 కిలోల ఆహార పదార్థాలను సీజ్ చేశారు.ఆహార భద్రతా అధికారి మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భవిష్యత్తులోనూ ఇటువంటి తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.

# బీసీలపై ఇరు పార్టీలకు చిత్తశుద్ధి లేదు

- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాళ్ల కృషయ్య



**వనపర్తి జిల్లా అక్టోబర్ 18 (సమయం) :** బీసీల ఆత్మగౌరవంతో ఆడుకుంటున్న బడే బాయ్ చోటే బాయ్

సీఎం రేవంత్ రెడ్డిలపై బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య ధ్వజమెత్తారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ రాజకీయ లబ్ది కోసం బీసీ లను వాడుకుం టూన్నారాయని, రిజర్వేషన్లపై రెండు పార్టీలకు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని బీసీల రిజర్వేషన్ల విషయంలో కేం ద్రంలోని బడే బాయ్ ప్రధాని మోడీ, రాష్ట్రం లోని చోటా బాయ్ సీఎం రేవంత్ రెడ్డి బీసీల ఆత్మగౌరవంతో ఆడుకుంటున్నారని మం డిపడ్డారు. బీసీ రిజర్వేషన్లపై కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కాంగ్రెస్ పార్టీలు ద్వంద్వ వైఖరిని అవలంబిస్తున్నాయన్నారు. రిజర్వేషన్లపై స్పష్టమైన హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దానిని అమలు చేయడంలో విఫలమై, బంద్కు మద్దతు ఇవ్వడం వెనక అంతర్యం ఏంటని ప్రశ్నించారు. అటు బీజేపీ పార్టీ ఎంపీలు ఏ రోజైనా రిజర్వేషన్ల అం శాన్ని పార్లమెంట్ లో ప్రస్తావించారా అని ప్రశ్నించారు. బీసీ జేఏసీ బంద్కు బీ.ఆర్.ఎస్ పార్టీ మద్దతు తెలి యాజెయాడం జరిగింది అన్నారు. బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# 800 మంది విద్యార్థులకు ఉచిత డెంటల్ చెక్అప్ శిబిరం



**పటాన్‌చెరు, అక్టోబర్ 18 (సమయం న్యూస్) :** పటాన్ చెరు మండల పరిధిలోని చిన్నకంజర్ల గ్రామంలో గల మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల మరియు కళాశాలలో శనివారం భారీ స్థాయిలో డెంటల్ చెక్అప్ శిబిరం నిర్వహించారు. జె.కే. పెన్నార్ ఇండియా లిమిటెడ్ సంస్థ సామాజిక సేవా కార్యక్రమాల భాగంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా మొత్తం 800 మంది విద్యార్థులకు ఉచితంగా పంటి పరీక్షలు, చికిత్సలు అందించడమే కాకుండా, పంటి సంరక్షణపై అవగాహన కల్పించారు.డెంటల్ నిపుణులు విద్యార్థులలో కనిపించే సాధారణ పంటి సమస్యలు, దంత క్షయం, గింజల సమస్యలు, దుర్వాసన, పంటి సున్నితత్వం వంటి సమస్యలను గుర్తించి తగిన చికిత్స అందించారు. అలాగే రోజువారీ పంటి సంరక్షణలో పాటించాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు సూచనలు చేశారు.ప్రిన్సిపల్ బి. స్రవంతి మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చాలా ఉపయోగకరమని పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరీక్షలకు ముందుకు వచ్చిన జె.కే. పెన్నార్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రేఖా లక్ష్మి, ఎన్ఎస్ఎస్ సూపర్వైజర్ ప్రాణహిత, శ్రావ్య, ఉపాధ్యాయులు శ్రీలక్ష్మి, శిరీష, పర్వీన్, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన న్యాయ సేవలు అందించాలి





**జనగాం అక్టోబర్18( సమయం న్యూస్).:** కోర్టులకు వచ్చే కక్షిదారులకు మెరుగైన న్యాయ సేవలు అందించాలని... హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయసేన్ రెడ్డి సూచించారు.జనగామ పట్టణ శివారు చంపక్ హిల్స్ లో 10ఎకరాల్లో జనగామ జిల్లా నూతన కోర్టు భవన నిర్మాణ సముదాయాలకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కేంద్రాల్లో కొత్తగానిర్మించే భవనం లో అన్ని సౌకర్యాలు ఉంటాయని తెలిపారు. మౌలిక వసతుల కల్పనకు చర్యలుచేపట్టామన్నారు. కక్షిదారులు కేసులు పెండింగ్ లేకుండా పరిష్కరించాడానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు సుద్దాల చలపతి రావు, మధుసూదన్ రావు, రాజేశ్వరరావు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, డిసిపి రాజమహేంద్ర నాయక్ పాల్గొన్నారు

# పటాకుల వల్ల కలిగే కాలుష్యం నియంత్రణకు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, అక్టోబర్ -18( సమయం న్యూస్,):** జిల్లాలోని ప్రజలు దీపావళి పండుగ సందర్భంగా పటాకులను నిర్విరామంగా వాడకుండా, ప్రభుత్వం, తెలంగాణ పర్యావరణ నియంత్రణ మండలి సూచించిన విధంగా మాత్రమే వినియోగిస్తూ కాలుష్యం నియంత్రణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తాజా నివేదిక ప్రకారం, 2024లో పటాకులు వాడే దీపావళి రోజున, కాలుష్యం సాధారణ ప్రమాణాల కంటే అధికంగా ఉన్నాయి. దీని వల్ల ప్రజారోగ్యం పై దుష్ప్రభావాలు పడే అవకాశముందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ప్రతి ఒక్కరూ ప్రభుత్వం విధించిన పరిమిత సమయాల్లో (రాత్రి 8:00 నుంచి 10:00 వరకు) మాత్రమే పటాకులు ఉపయోగించాలని, హాస్పిటల్స్, పాఠశాలలు, ఇతర శాంతి ప్రాంతాల్లో పటాకులు వాడటం పూర్తిగా నిషేధించబడిందని అన్నారు.ప్రజలందరూ శ్రద్ధగా వ్యవహరించి, పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సాక్షి పై కక్ష సాధింపు మీడియా గొంతు నొక్కడమే

- టీయుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్
- జిల్లా కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల నిరసన

**ఆసిఫాబాద్ అక్టోబర్18( సమయ న్యూస్)::** సాక్షి దినపత్రిక పై పదేపదే నోటీసులు ఇస్తూ కక్ష సాధింపు చర్య అంటే మీడియా గొంతు నొక్కడమే అని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (టియుడబ్ల్యూజే -ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ లో సాక్షి దినపత్రిక ఎడిటర్ పై కక్ష సాధింపు చర్యకు నిరసిస్తూ శుక్రవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ మద్యంపై వార్తలు ప్రచురించిన సాక్షి మీడియాపై కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తూ మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించడం సిగ్గుచేటు అన్నారు. మీడియా స్వేచ్ఛ హరించే విధంగా ప్రభుత్వం పాల్పడడం ప్రజాస్వామ్యానికి ఖూనీ చేయడమేనని అన్నారు. వార్తలు రాస్తే భయపెట్టడం కలం పై జులుమేనని అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని సాక్షి దినపత్రిక పై కొనసాగుతున్న కక్షపు చర్య మానుకొని, సాక్షి దినపత్రిక యాజమాన్యంపై, పాత్రికేయులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనాలు చేపడతామని హెచ్చరించారు. జర్నలిస్టుల రక్షణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అంతకముందు సీనియర్ జర్నలిస్ట్ రావుల శంకర్ మాట్లాడుతూ నకిలీ మద్యం పై వార్తలు ప్రచురించిన సాక్షి దినపత్రిక పై కూటమి ప్రభుత్వం కుట్రలు చేయడం పత్రిక స్వేచ్ఛకు భంగం కలిగించడమే అన్నారు. కక్షపు చర్య మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వారణాసి శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయుడు హనమయ్య, పాత్రికేయులు సురేష్ చారి , శ్రీధర్, రాధాకృష్ణ చారి, జానకిరామ్, ఆశిష్, గిరిజ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

19-10-25 Samayam_Layout 1 10/19/2025 1:30 AM Page 10



# సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం - పెద్దపల్లి జిల్లా కోర్టు యందు నిర్వహణ



**పెద్దపల్లి, అక్టోబర్ 18( సమయం న్యూస్) :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఆధ్వర్యంలో జిల్లా కోర్టు యందు ఈ రోజు సిపిఆర్ (కార్డియో పల్మనరీ రెసుసిటేషన్) పై అవగాహన కార్యక్రమం శ్రీమతి సునీత కుంచాల, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి, పెద్దపల్లి సహకారంతో జిల్లా కోర్టు సిబ్బందికి, అడ్వకేట్ ల కొరకు నిర్వహించడం జరిగింది అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా డా. మౌనిక, అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రామగుండం పాల్గొని సిపిఆర్ చేసే విధానంపై ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్ ఇచ్చారు. అనంతరం పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా డా. వాణిశ్రీ మాట్లాడుతూ, “జీవన శైలి లో మార్పులు తెచ్చుకోవాలి. నిత్యం వ్యాయామం చేయాలి, తక్కువ క్రొవ్వు ఉన్న ఆహారం తీసుకోవాలి, ఉప్పు వాడకాన్ని తగ్గించాలి, అధిక బరువు నియంత్రణలో పెట్టు కోవాలి అని సూచించారు. “ ఎవరికైనా గుండె ఆకస్మికంగా ఆగితే వెంటనే శ్వాస ఉన్నదో లేదో పరిశీలించాలి, నాడి పనిచేయడం లేదు అని గమనించిన వెంటనే 108 కు సమాచారం ఇచ్చి, సిపిఆర్ చేయడం ద్వారా పునర్జీవితం కల్పించవచ్చు. ఈ పరిజ్ఞానం అందరూ నేర్చుకోవడం ద్వారా గుండె ఆగిన వారి గుండెను పునర్ పని చేసేలా చేసే ఒక ప్రక్రియ అని అన్నారు.జిల్లా జడ్జి శ్రీమతి కె.సునీత, గారు మాట్లాడుతూ కోర్టు సిబ్బంది, అడ్వకేట్ లు ఈ ప్రక్రియ యందు అవగాహన పెంపొందించు కోవాలి అని అన్నారు. ఈ కాలంలో జీవన శైలి మార్పుల వల్ల గుండె స్ట్రోక్ చాలా మందికి వస్తుంది. ఎవరికైనా గుండె ఆగిన సందర్భం లో సరియైన సమయంలో స్పందించి సి పి ఆర్ చేసి ప్రాణాలను రక్షించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీ, సెక్రటరీ శ్రీమతి కె.స్వప్న రాణి , ప్రోగ్రామ్ అధికారి డా. ఆర్. రాజమౌళి, డా. బి. కిరణ్ కుమార్, డా. మమత, న్యాయవాదులు మరియు జిల్లా న్యాయ స్థాన కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# అసలు బీసీ బందు ఎవరికోసం అంటున్న వెల్దుర్తి మండలం మేధావులు



**వెల్దుర్తి అక్టోబర్ 18, (సమయం న్యూస్ ):** శనివారం నాడు జరిగిన రాష్ట్ర బీసీ బందు అసలు ఎవరికీ లాభము? అసలు ఎవరి కోసం ఈ బంధు అని వెల్దుర్తి మండల మేధావి వర్గం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. గత నెల రోజులుగా నడుస్తున్న ఈ బీసీ వ్యవహారం హైకోర్టు నుండి సుప్రీంకోర్టుకు తిరిగి సుప్రీంకోర్టు నుండి మరల హైకోర్టుకు, రావడం అలాగే స్థానిక సంస్థల ఎలక్షన్లకు షెడ్యూలు కూడా విడుదల కావడం, విడుదలైన షెడ్యూల్ పైన హైకోర్టు స్టే ఇవ్వడం, అంతేకాకుండా దానికి నిరసనగా రాష్ట్రంలోని అన్ని అఖిలపక్ష పార్టీలు ఈ బందుకు మద్దతు తెలపడం, చూస్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎంత అమాయకులో అర్థమవుతుందని వెల్దుర్తి మండల మేధావర్గం ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు. అసలు ఎవరికీ కోసం ఈ బందు అటు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, ఇటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, అంతేకాకుండా ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ కూడా ఈ బందుకు మద్దతు తెలపడం, రాష్ట్ర ప్రజల అమాయకత్వానికి నిదర్శనం ఎందుకంటే బీసీ బిల్లును ఎవరు ఆమోదించాలి, గతంలో కేంద్రంలో పాలించిన కాంగ్రెస్ పార్టీనా, ఇప్పుడు కేంద్రంలో పాలిస్తున్న బిజెపి పార్టీనా, తిరిగి మరల ఈ రెండు పార్టీల వాళ్లు రాష్ట్రంలో బందులో పాల్గొనడం విచిత్రమని అంటున్నారు. ఈరోజు బందు వల్ల నష్టపోయిన చిరు వ్యాపారస్తుల ఎక్కువ ఈ బీసీ బంధు ఏదైనా పార్టీ మీదనా లేదంటే బీసీ బిల్లుకు అనుమతించని కోర్టు మీదనా ఇప్పటికీ జనాలకు అర్థం కావట్లేదని మేధావి వర్గం అభిప్రాయపడుతున్నారు.

# హెచ్ సిటీ ఆన్ గోయింగ్ ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయండి

## - జీహెచ్ఎంసీ చీఫ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) భాస్కర్‌రెడ్డి





**హైదరాబాద్, అక్టోబర్ 18,( సమయం న్యూస్).:** గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా ప్రగతిలో ఉన్న వంతెన, ఫ్లై ఓవర్ పనులను వేగవంతం చేయాలని జీహెచ్ఎంసీ చీఫ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) భాస్కర్‌రెడ్డి ఇంజనీరింగ్ అధికారులు, గుత్తేదార్లను ఆదేశించారు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకుచీఫ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) భాస్కర్‌రెడ్డి శనివారం ఫాక్స్ సాగర్ నాళా వద్ద నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి నీ సందర్శించారు. నిర్మాణ దశలో ట్రాఫిక్ డైవర్షన్ మార్గాలను పరిశీలించి, వాహనదారులకు అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే పియర్‌ల కోసం స్థల పరిశోధన (సాయిల్ ఎక్స్ప్లోరేషన్) పూర్తి అయినట్లు తెలిపారు.ఫాక్స్ సాగర్ బ్రిడ్జ్ సైట్‌తో పాటు కూకట్‌పల్లి వై-జంక్షన్, ఐడీఎల్ లేక్ జంక్షన్, ఐఐఐటీ జంక్షన్, ఖాజాగూడ జంక్షన్ ఫ్లైఓవర్ ప్రాజెక్ట్ సైట్లను కూడా భాస్కర్‌రెడ్డి పరిశీలించారు. ఫౌండేషన్ పనుల పురోగతి, పియర్ నిర్మాణానికి సిద్ధత, సైట్ లో భద్రత చర్యలు, ట్రాఫిక్ నిర్వహణ వంటి అంశాలను క్షేత్ర స్థాయిలో సమీక్షించారు.నాణ్యతా ప్రమాణాలు, భద్రతా చర్యలకు ప్రాధాన్యత నిస్తూ పనులు చేపట్టాలని ఇంజనీర్ లు, గుత్తేదారులకు సూచించారు.ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుని రవాణా అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.క్షేత్ర పరిశీలనలో CE వెంట సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్‌ఈ), ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) , కాంట్రాక్ట్ ఏజెన్సీ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# మేమెంతో మాకంత

## - అడగాల్సింది ఎవరు? ఇవాల్సింది ఎవరు?

- 42 శాతం ఇచ్చేవరకు లోకల్ ఎన్నికలు అవసరం లేదు రాజ్యాంగ సవరణ చేయాల్సిన వాళ్లే
- రోడ్లమీదికి రావడం విడ్డూరం
- BC ల వాటా రాకపోతే మరో తెలంగాణ ఉద్యమం తప్పదు



**వనపర్తి జిల్లా అక్టోబర్ 18(సమయం):** పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని సుభాష్ చంద్ర బోస్ చౌరస్తా లో బంద్ కు మద్దతుగా బీఆర్ యస్ పిలుపు మేరకు మండల మరియు పట్టణ ఆధ్వర్యం లో బంద్ కి మద్దతుగా కార్యకర్తలు పెబ్బేరు పట్టణ మొత్తం బంద్ లో పాల్గొనడం జరిగింది. సుభాష్ చంద్ర బోస్ చౌరస్తా లో బైఠాయించి, 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బి.సి సంఘాల ఆధ్వర్యములో ధర్నా కూడా నిర్వహించడం జరిగింది. విద్యా ఉద్యోగం రాజకీయం లో 42 శాతం రిజర్వేషన్ పెంచాలని, 60 శాతం ఉన్న మాకు 30 శాతం ఇస్తే ఎలా, మెమెంతో మాకంతే.. మా రిజర్వేషన్ లు డిక్లేర్ చేయడానికి మీరెవరు? 60 మంది తిండే తినిడిని , 30 మందికి వడ్డించి, తినండి అంటే ఎలా, ఇంకా ఎన్నాళ్ళు అర్థాకలితో , సగం కడుపు కు తినమంటారు. 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే వరకు తగ్గేది లేదు. అన్ని జెండాలు పక్కన పెట్టి ఒకటే ఎజెండా గా ముందుకెళ్లాలని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం బి.సిలకు 42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.డిల్లీలో పోరాటం చేయాల్సిన కాంగ్రెస్ గల్లీలో డ్రామాలు ఆడుతుందని ఎద్దేవ చేశారు.దొంగే దొంగ అన్నట్లు చట్టసవరణ చేసి 9వ షెడ్యుల్ లో చేర్చాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బంద్ లో పాల్గొనడం విడ్డూరంగా ఉందని అన్నారు. బి. సిలకు రిజర్వేషన్లు కల్పించే విషయములో కాంగ్రెస్,బి.జె.పిల కపట నాటకం ప్రజలు చూస్తున్నారని తగిన సమయంలో వాళ్ళు బుద్ధి చెబుతారని హెచ్చరించార.అలాగే కెసిఆర్ ప్రభుత్వం బీసీలను గౌరవించింది కాబట్టే భవన్ లు కట్టించింది. బంధు పెట్టి కమ్మరి కుమ్మరి వడ్రంగి వడ్డెర మంగలి చాకలి కులాలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేసింది. అలాగే యాదవుల కు గొర్లు ముదిరాజ్ లకు చాప పిల్లలు ఇచ్చింది. గౌండ్లకు ప్రత్యేకంగా వైన్స్ లో వాటా ఇచ్చిన ప్రభుత్వం ప్రభుత్వం అని గుర్తు చేశారు.42 శాతం ఇప్పుడు రాకపోతే ఇంక ఎప్పుడు రాదు. అవసరమైతే మరో తెలంగాణ ఉద్యమానికి ఐన సిద్ధం కావాలని అన్నారు.కార్యక్రమములో మండల అధ్యక్షులు వనం రాములు పట్టణ అధ్యక్షులు దిలీప్ రెడ్డి మున్సిపల్ మాజీ చైర్మెన్ కర్రె స్వామి ముఖ్య నాయకులు పెద్దింటి వెంకటేష్ మరగళ్ల రాజ శేఖర్ ఎల్లయ్య గోపి బాబు సాయి విశ్వరూపం శంకర్ నాయుడు సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్ నాయకులు సంతోష్ మధు వేణు రెడ్డి రవీందర్ మజీద్ శేఖర్ గౌడ్ ప్రకాష్ శంభు రాము శివ శంకర్ గౌడ్ నాగిరెడ్డి ఆనంద్ చెన్నయ్య రవి బాలస్వామి అంజి మద్దిలేటి సొప్పరి బీచుపల్లి నాగేష్ వెంకటన్న ఆనంద్ మొగులయ్య వీరస్వామి గట్టయ్య హర్ష వర్ధన్ మూర్తి కొండల్ రమేష్ రాములు యాదగిరి గౌడ్ పరమేష్ సందీప్ రెడ్డి రాఘవేందర్ మూర్తి సాయి వసంత్ రమేష్ నాయకులు నాయకులు పాల్గొన్నారు

# బిజెపి ద్వంద వైఖరి విడ్డూరం

- వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి జిల్లా అక్టోబర్ 18 (సమయం) :** కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ రాష్ట్రంలో ఓ లాగా కేంద్రంలో మరో లాగా వ్యవహరించడం తగదని రాష్ట్రంలో ఉన్న బిజెపి నాయకులు 42 శాతం బీసీ రిజర్వేషన్కు మద్దతు తెలుపుతూ కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ 42 శాతం రిజర్వేషన్లు అడ్డుకోవడం డబల్ ఇంజన్ సర్కార్ దొంద వైఖరి ఇట్టే అర్థమవుతుందని ఇప్పటికైనా ఈ ద్వంద వైఖరిని విడనాడి 42శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదింప చేయాలని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణలో బీసీ సంఘాలు ఇచ్చిన రాష్ట్ర బంద్‌కు కాంగ్రెస్ పార్టీ తమ సంపూర్ణ మద్దతును ప్రకటించడంతో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ ఆధ్వర్యంలో చేపట్టిన బంధు కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు....వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. క్యాంపు కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా యూకో బ్యాంక్ చౌరస్తా గాంధీ చౌక్, డాక్టర్ బాలకష్టయ్య చౌరస్తా, శంకర్ గంజ్, ఇందిరా వివేకానంద చౌరస్తా పాలిటెక్నిక్ కొత్త బస్టాండ్ పొట్టి శ్రీరాములు చౌరస్తా రామాలయం పరుగు ర్యాలీని కొనసాగించి ఆర్టీసీ డిపో మీదుగా రాజీవ్ చౌరస్తా కు చేరుకున్నారుఈ సందర్భంగా రాజీవ్ చౌరస్తాలో మీడియాతో మాట్లాడారు

రాజ్యాంగ సవరణతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న ఉద్దేశంతో ఆనాడు రాహుల్ గాంధీ కన్యాకుమారి టూ కాశ్మీర్ వరకు పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని ఆయన అన్నారు అన్ని కులాలు అన్ని మతాలకు న్యాయం జరిగేలా న్యాయబద్ధంగా రాజ్యాంగం కల్పించిన హక్కులతో తెలంగాణలో ఇంటింటా సర్వే నిర్వహించిన బీసీ సర్వే ఆధారంగా 56% జనాభా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న ఉద్దేశంతో అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో క్యాబినెట్ ఆమోదం పొంది గవర్నర్, రాష్ట్రపతి ఆమోదాలకు పంపించారని తెలిపారు. అయితే ఇక్కడ రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సిన గవర్నర్ , రాష్ట్రపతి అధికార పార్టీకి మద్దతుగా నిలిచి 42 శాతం రిజర్వేషన్ బీసీ బిల్లును పెండింగ్లో పెట్టి కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారురాజ్యాంగ సవరణ తోనే నేడు నరేంద్ర మోడీ బీసీ ప్రధానమంత్రిగా కొనసాగుతున్నారన్న విషయం మరవడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు.56% జనాభా ఉన్న బీసీ బిల్లుకు 42 శాతం రిజర్వేషన్తో అన్ని రాజకీయ పార్టీల మద్దతు తెలిపాయని నరేంద్ర మోడీ బీసీ రిజర్వేషన్లపై స్పందించకపోతే ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదని ఆయన హెచ్చరించారు.ఈకార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల విజయ్ చందర్, పట్టణ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు, సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



19-10-25 Samayam_Layout 1 10/19/2025 1:30 AM Page 11



# రోహిత్, విరాట్‌పైనే అందరి దృష్టి

## నేటినుండి భారత్- ఆస్ట్రేలియా వన్డే
## పెర్త్ వేదికగా జరగనున్న తొలి వన్డే
## ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్ షురూ..
## తొలి వన్డేకు వర్షం అడ్డంకి!








భారత్, ఆస్ట్రేలియా మధ్య 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ నేడు ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌తో శుభ్‌మన్ గిల్ టీమిండియా వన్డే కెప్టెన్‌గా అరంగేట్రం చేయనున్నాడు. టీమిండియా దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కూడా ఈ సిరీస్‌లో భాగం కానున్నారు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ విజయం తర్వాత రోకో ద్వయం మొదటిసారిగా మైదానంలోకి అడుగు పెడుతున్నారు. ముఖ్యంగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు ఇప్పుడు శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో ఆడనున్నారు. గత ఏడెనిమిదేళ్లుగా కోహ్లీ కెప్టెన్సీలో రోహిత్, హిట్ మ్యాన్ కెప్టెన్సీలో కోహ్లీ ఆడారని తెలిసిందే. ఇప్పుడు గిల్ సారథ్యంలో వీరు ఆటనుండటం ప్రత్యేకత. మరోవైపు భారత క్రికెట్ జట్టు ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా సీనియర్ ఆటగాడు రోహిత్ శర్మ, కొత్త వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మధ్య స్టేడియంలో జరిగిన సుదీర్ఘ సంభాషణ క్రికెట్ అభిమానుల దృష్టిని ఆకర్షించింది. పెర్త్ వన్డే ప్రారంభానికి ముందు పిచ్‌పై ఇద్దరూ కలిసి మాట్లాడుకోవడం.. అందులో రోహిత్ అన్నయ్యలా సలహాలు ఇస్తుంటే.. శుభ్‌మన్ గిల్ వాటిని శ్రద్ధగా చేతులు కట్టుకుని వినడం కనిపించింది. దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.ఆస్ట్రేలియా పర్యటన కోసం జట్టు ఎంపిక తర్వాత రోహిత్ శర్మను వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించి ఆ బాధ్యతలను శుభ్‌మన్ గిల్‌కు అప్పగించడంపై పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఈ నిర్ణయం రోహిత్ శర్మను అవమానించడమేనని కొందరు అభిమానులు, మాజీ క్రికెటర్లు విమర్శించారు. అంతే కాకుండా దీని కారణంగా రోహిత్, గిల్ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయనే పుకార్లు కూడా వ్యాపించాయి. అయితే పెర్త్ వేదికగా జరగనున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో తొలి పోరుకు ముందు వారిద్దరి మధ్య జరిగిన ఈ సంభాషణ అటువంటి పుకార్లన్నింటికీ తెరదించింది. తొలి వన్డే కోసం రోహిత్ శర్మ ముందుగా పెర్త్ పిచ్‌ను పరిశీలించడానికి వెళ్లారు. అక్కడ భారత జట్టు పర్ఫార్మెన్స్ అనలిస్ట్ హరి ప్రసాద్ మోహన్‌తో కలిసి పిచ్ స్వభావం గురించి మాట్లాడుకుంటుండగా.. కొత్త వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కూడా అక్కడికి వచ్చారు. రోహిత్ శర్మ హరి ప్రసాద్‌తో హరిప్రసాద్ తో సంభాషణను కొనసాగిస్తూనే.. శుభ్‌మన్ గిల్‌కు కూడా పిచ్ పరిస్థితులు, ఆస్ట్రేలియా వాతావరణంలో ఎలా ఆడాలనే దానిపై కొన్ని ముఖ్యమైన విషయాలను వివరించారు.

ఈ సంభాషణలో ఇద్దరి మధ్య ఎలాంటి విషయాలు చర్చకు వచ్చాయో తెలియకపోయినా.. రోహిత్ శర్మ ఎంతో ప్రేమగా, ఓ సీనియర్ ఆటగాడిలా, మార్గదర్శకుడిలా సలహాలు ఇవ్వడం.. గిల్ వాటిని ఏకాగ్రతతో చేతులు కట్టుకుని శ్రద్ధగా వినడం చూస్తుంటే వారిద్దరి మధ్య ఎలాంటి విభేదాలు లేవని, బలమైన బంధం ఉందని స్పష్టమైంది. ఆస్ట్రేలియాకు బయలుదేరే ముందు కూడా వీరిద్దరి మధ్య స్నేహపూర్వక వాతావరణం కనపించింది. బీసీసీఐ సోషల్ మీడియాలో పంచుకున్న ఓ వీడియోలో రోహిత్ శర్మ శుభ్‌మన్ గిల్‌ను ఎంతో ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఆ సమయంలో రోహిత్... "అరే హీరో, క్యా హాల్ హై భాయ్?" (అరే హీరో, ఎలా ఉన్నావ్?) అని అడగడం వినిపించింది. ఇది కూడా అభిమానుల హృదయాలను తాకింది.రోహిత్ శర్మ అంతర్జాతీయ కెరీర్‌కు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. టీ20 ప్రపంచ కప్ 2024 గెలిచిన తర్వాత ఆయన ఆ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. అంతేకాకుండా, ఇంగ్లాండ్ పర్యటనకు ముందు టెస్ట్ క్రికెట్ నుంచి కూడా రిటైర్మెంట్ ప్రకటించారు. దీంతో, రోహిత్ శర్మ ఇకపై వన్డే ఫార్మాట్‌లో మాత్రమే టీమ్ ఇండియా తరపున ఆటగాడిగా కొనసాగనున్నారు. యువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు సీనియర్లైన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి అనుభవజ్ఞుల మద్దతు లభించడం జట్టుకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని క్రికెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కాగా పెర్త్‌లోని ఆప్టస్ స్టేడియంలో ఆస్ట్రేలియా జట్టుకు అద్భుతమైన రికార్డు ఉంది. కంగారూ జట్టు ఈ మైదానంలో ఇప్పటివరకు ఒక్క వన్డే మ్యాచ్ కూడా ఓడిపోలేదు. ఆస్ట్రేలియా ఇక్కడ ఆడిన మూడు వన్డే మ్యాచ్‌లలోనూ విజయం సాధించింది.భారత జట్టు ఈ మైదానంలో ఇప్పటివరకు ఒక్క వన్డే మ్యాచ్ కూడా ఆడలేదు. భారత్, ఆస్ట్రేలియా కెప్టెన్లు ఈ రికార్డును దృష్టిలో ఉంచుకుని, వర్షం ప్రభావం పడకముందే తమ ప్రణాళికలను అమలు చేయడానికి సిద్ధంగా ఉండాలి. ఏదేమైనా, వర్షం కారణంగా ఈ హై-వోల్టేజ్ మ్యాచ్ ఉత్సాహం తగ్గే అవకాశం ఉండటంతో అభిమానులు ఆందోళన చెందుతున్నారు. మ్యాచ్ సమయానికి వర్షం పడే అవకాశాలు ఉన్నట్లు అక్కడి వాతావరణ శాఖ అంచనా వేస్తుంది. పెర్త్ వేదికగా జరగనున్న భారత్- ఆసీస్ తొలి వన్డేకు వరుణుడు అడ్డంకిగా మారే ఛాన్స్ ఉంది. మ్యాచ్ సమయానికి వర్షం కురుస్తుందని అంచనాలు ఉన్నాయి. ఆస్ట్రేలియా వాతావరణ శాఖ నివేదిక ప్రకారం 63 శాతం వర్షం కురిసే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఆస్ట్రేలియా సమయం ప్రకారం ఉదయం 11:30 గంటలకు మ్యాచ్ ప్రారంభం కావాల్సి ఉంది. అయితే అదే సమయంలో సమయంలో వర్షం జల్లులు పడే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేస్తుంది.అయితే ఈ విషయంలో ఫ్యాన్స్?కు ఆనందం కలిగించే వార్త ఏంటంటే, వర్షం వల్ల మ్యాచ్ మొత్తంగా రద్దయ్యే ప్రమాదం లేదట. ప్రారంభం సమయం జల్లులు పడే అవకాశం ఉందట. అంతేకానీ మ్యాచ్ పూర్తిదా రద్దయ్యే ప్రమాదం ఏమీ లేదని తెలుస్తోంది. కాకపోతే స్వల్ప వర్షం కారణంగా మ్యాచ్ ఆలస్యంగా ప్రారంభం అవుతుందట. ఇక ఆ తర్వాత ఏ మాత్రం వర్షం కురిసే అవకాశాలు లేవని వాతావరణ శాఖ అభిప్రాయపడుతుంది. పెర్త్ స్టేడియంలోని పిచ్ తరచుగా ఫాస్ట్ బౌలర్లకు స్వర్గధామంగా ఉంటుంది. పేసర్లకు అనుకున్నంత పేస్, బౌన్స్ లభిస్తుంది. దీన్ని ఉపయోగించుకుని బ్యాటర్లను ఇబ్బంది పెట్టాలని చూస్తారు. ముఖ్యంగా మ్యాచ్ ప్రారంభంలో ఇది ఎక్కువగా ఉంటుంది. టాస్ నెగ్గిన జట్టు బౌలింగ్ ఎంచుకునే అవకాశం ఉంది. ఇక్కడ ఇప్పటిదాకా 6 వన్డేలు జరిగాయి. ఇందులో అత్యధికంగా ఐదుసార్లు ఛేజింగ్ చేసిన జట్టే నెగ్గింది. ఒకసారి తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ గెలిచింది. ఫస్ట్ ఇన్నింగ్స్ సగటుకు స్కోర్ 172 పరుగులు కాగా, రెండో ఇన్నింగ్స్? యావరేజ్ 171 రన్స్. ఇక్కడ 259 పరుగులు అత్యధిక టాప్ స్కోర్.

**జట్లు అంచనా:**

టీమ్ఇండియా జట్టు : శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నితీశ్ కుమార్, ధ్రువ్ జురెల్, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, మహ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రానా, ప్రసిద్ధ్ కృష్ణ, అర్షదీప్ సింగ్

ఆస్ట్రేలియా జట్టు : మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కోనోలీ, బెన్ ద్వార్షుష్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, మాథ్యూ కుహ్నెమాన్, మార్నస్ లాబుషేన్, మిచెల్ ఓవెన్, జోష్ ఫిలిప్, మాథ్యూ రెన్షా, మాథ్యూ షార్ట్, మిచెల్ స్టార్క్

# క్రికెట్ ప్రపంచంలో చీకటి రోజు

## పాకిస్తాన్‌పై రషీద్ ఖాన్ నిప్పులు!






పాకిస్తాన్ సైన్యం ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దులో జరిపిన అమానుష వైమానిక దాడుల్లో ముగ్గురు యువ క్రికెటర్ల ప్రాణాలు కోల్పోవడంతో ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ ప్రపంచం శోకసంద్రంలో మునిగిపోయింది. ఈ ఘటనపై ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ కెప్టెన్ రషీద్ ఖాన్ తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్తాన్ చర్యను పూర్తిగా అనైతికంగా, అమానుషంగా ఆయన అభివర్ణించారు.పాకిస్తాన్ సరిహద్దు వెంబడి జరిగిన వైమానిక దాడుల్లో పౌరులు, ముఖ్యంగా ముగ్గురు యువ క్రికెటర్లు మరణించిన నేపథ్యంలో ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు సంచలన నిర్ణయం తీసుకుంది. మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ.. వచ్చే నెలలో పాకిస్తాన్, శ్రీలంకతో కలిసి జరగాల్సిన ట్రై-సిరీస్ నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించింది. ఈ ఘటన నేపథ్యంలో నవంబర్ 5 నుంచి 29 వరకు లాహోర్, రావల్పిండిలలో జరగాల్సిన ఈ ట్రై-సిరీస్ ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు నిర్ణయంతో అనిశ్చితిలో పడింది. ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు ఈ దాడిని పాకిస్తాన్ ప్రభుత్వం చేసిన పిరికిపంద దాడిగా తీవ్రంగా ఖండించింది.ఈ దారుణం ఆఫ్ఘనిస్తాన్‌లోని పక్టికా ప్రావిన్స్‌లోని పౌర నివాసాలపై జరిగిన దాడుల్లో చోటుచేసుకుంది. మరణించిన ఆ ముగ్గురు యువ ఆటగాళ్లను కబీర్, సిబ్‌గతుల్లా, హారూన్‌గా గుర్తించారు. ఈ యువ క్రికెటర్లు పాకిస్తాన్ సరిహద్దుకు సమీపంలోని తూర్పు పక్టికా ప్రావిన్స్, ఉరుగున్ నుంచి షార్నా వరకు ఒక ఫ్రెండ్లీ మ్యాచ్‌లో పాల్గొని ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో, ఉరుగున్‌లో జరుగుతున్న ఓ సభను పాకిస్తాన్ సైన్యం లక్ష్యంగా చేసుకుంది. ఈ దాడిలో ఆ ముగ్గురు క్రికెటర్లతో పాటు మరో 5గురు పౌరులు కూడా మరణించారు. ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు దీనిని ఆఫ్ఘన్ క్రీడా సమాజానికి దాని ఆటగాళ్లకు, క్రికెట్ కుటుంబానికి తీరని నష్టంగా పేర్కొంది.48 గంటల కాల్పుల విరమణ తర్వాత మళ్లీ ప్రారంభమైన ఈ పోరాటం.. రెండు వైపులా చాలా మంది ప్రాణాలు కోల్పోవడానికి కారణమైంది. పాకిస్తాన్ వైమానిక దాడుల్లో పక్టికా ప్రావిన్స్‌లోని అర్గున్, బర్మల్ జిల్లాలోని నివాస ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుంది. సంక్షోభాన్ని తగ్గించడానికి రెండు దేశాల ప్రతినిధులు దోహాలో చర్చలు జరుపుతున్నప్పటికీ.. శుక్రవారం అర్ధరాత్రి జరిగిన ఈ దాడులు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించాయని తాలిబాన్ తీవ్రంగా ఆరోపించింది.ఆఫ్ఘనిస్తాన్ కెప్టెన్ రషీద్ ఖాన్ సోషల్ మీడియా ద్వారా తన తీవ్ర దుఃఖాన్ని, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఆయన ప్రకటనలో పౌరులు, మహిళలు, పిల్లలు, దేశానికి ప్రాతినిధ్యం వహించాలని కలలు కంటున్న యువ క్రికెటర్ల ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోవడం పూర్తిగా అనైతికం, అమానుషం. ఈ అన్యాయమైన, చట్టవిరుద్ధమైన చర్యలు మానవ హక్కులను తీవ్రంగా ఉల్లంఘించాయి. వీటిని విస్మరించకూడదు." అని రషీద్ ఖాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్తాన్ దాడులను తీవ్రంగా విమర్శించిన రషీద్ ఖాన్.. ఈ మానవ హక్కుల తీవ్ర ఉల్లంఘనలను అంతర్జాతీయ వేదికపై లేవనెత్తాలని డిమాండ్ చేశారు. అమాయక ప్రాణాలు కోల్పోవడానికి కారణమైనందుకు, రాబోయే మ్యాచ్‌ల నుండి వైదొలగాలని ఆఫ్ఘన్ క్రికెట్ బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని తాను పూర్తిగా స్వాగతిస్తున్నట్లు రషీద్ ఖాన్ సమర్థించారు. "ఈ కష్ట సమయంలో నేను నా ప్రజలకు అండగా ఉంటాను. మా జాతీయ గౌరవం ముందు ఉండాలి" అని ఆయన ప్రకటించారు. ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని కెప్టెన్ రషీద్ ఖాన్ సమర్థించడంతో, అంతర్జాతీయ క్రికెట్ వేదికపై పాకిస్తాన్-ఆఫ్ఘనిస్తాన్ సంబంధాలు మరింత ఉద్రిక్తంగా మారే అవకాశం ఉంది.



# మహ్మద్ షమీ డేంజరస్ బౌలింగ్

## రంజీ ట్రోఫీలో అద్భుతంగా 7వికెట్లతో రాణింపు

భారత క్రికెట్ జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ, అతని ఫిట్‌నెస్ వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. అతను గత ఏడు నెలలుగా టీం ఇండియా తరపున ఆడలేదు. అతని పేలవమైన ఫిట్‌నెస్ దీనికి కారణమని బీసీసీఐ పేర్కొంది. అయినప్పటికీ, షమీ తన ఫిట్‌నెస్‌ను కొనసాగిస్తున్నాడు. అదే సమయంలో, అతను 2025-26 రంజీ ట్రోఫీలో మొదటి రౌండ్‌లో బెంగాల్ తరపున ఆడాడు. తన డేంజరస్ బౌలింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు.2025-26 రంజీ ట్రోఫీ తొలి రౌండ్‌లో, మహమ్మద్ షమీ ఉత్తరాఖండ్‌తో ఆడాడు. అతను రెండు ఇన్నింగ్స్‌లలోనూ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. మొదటి ఇన్నింగ్స్‌లో, షమీ 14.5 ఓవర్లు బౌలింగ్ చేసి 37 పరుగులకు 3 వికెట్లు తీసుకున్నాడు. విశేషమేమిటంటే, అతను ఈ మూడు వికెట్లను కేవలం నాలుగు బంతుల్లోనే తీసుకున్నాడు. అతను తన 15వ ఓవర్ రెండవ బంతికి తన మొదటి వికెట్‌ను పొందాడు. ఫిల్ దాని తర్వాత మూడవ, ఐదవ బంతుల్లో మరో వికెట్‌ను తీసుకున్నాడు. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో కూడా మహమ్మద్ షమీ విధ్వంసం సృష్టించాడు. అతను 24.4 ఓవర్లు బౌలింగ్ చేసి, 38 పరుగులు ఇచ్చి, నలుగురు బ్యాట్స్‌మెన్‌లను అవుట్ చేశాడు. అంటే మహమ్మద్ షమీ ఈ మ్యాచ్‌లో మొత్తం ఏడు వికెట్లు పడగొట్టాడు. దాదాపు 40 ఓవర్లు బౌలింగ్ చేయడం ద్వారా అతను తన ఫిట్‌నెస్‌ను కూడా పరీక్షించుకున్నాడు. ఈ ఫీట్ చాలా చర్చకు దారితీసింది. ఈ మ్యాచ్‌లో తన జట్టు తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ కూడా అతను. రాబోయే మ్యాచ్‌లలో షమీ తన ఫిట్‌నెస్, ఫామ్‌ను కొనసాగిస్తే, అతను టీమ్ ఇండియాకు తిరిగి వస్తాడని భావిస్తున్నారు.



# దేశీయ క్రికెట్‌లో సత్తాచాటుతున్న రింకూ సింగ్


## ఆంధ్ర జట్టుపై అజేయంగా 165 పరుగులు

ఆస్ట్రేలియాతో త్వరలో జరగబోయే కీలకమైన టీ20 సిరీస్‌కు ముందు టీమిండియా మిడిలార్డర్ బ్యాటర్ రింకూ సింగ్ దేశీయ క్రికెట్‌లో తన సత్తాను చాటాడు. కాన్పూర్‌లో జరిగిన రంజీ ట్రోఫీ ప్రారంభ మ్యాచ్‌లో ఉత్తరప్రదేశ్ తరఫున ఆడిన రింకూ.. ఆంధ్ర జట్టుపై అసాధారణమైన పోరాట పటిమతో అజేయంగా 165 పరుగులు చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఈ మెగా ఇన్నింగ్స్‌లో 13 ఫోర్లు, 2 సిక్సర్లు ఉన్నాయి. ఇది కేవలం యూపీ జట్టును కష్టాల నుంచి గట్టెక్కించడమే కాకుండా అక్టోబర్ 29 నుంచి ప్రారంభమయ్యే ఆస్ట్రేలియా టీ20 సిరీస్‌కు ముందు రింకూ అద్భుతమైన ఫామ్‌ను భారత క్రికెట్ మేనేజ్‌మెంట్‌కు స్పష్టంగా చాటి చెబుతోంది.మొదట బ్యాటింగ్ చేసిన ఆంధ్ర జట్టు 470 పరుగుల భారీ స్కోరు సాధించింది. దీనికి బదులివ్వడంలో యూపీకి దారుణమైన ప్రారంభం లభించింది. ఒకానొక దశలో యూపీ జట్టు కేవలం 178 పరుగులకే ఐదు కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయింది. ఇలాంటి అత్యంత క్లిష్టమైన సమయంలో ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన రింకూ సింగ్ ఓపికతో, పట్టుదలతో క్రీజులో నిలబడ్డాడు. రింకూ సింగ్ దాదాపు 260కి పైగా బంతులు ఎదుర్కొని ఆంధ్ర బౌలర్ల వ్యూహాలను చిత్తు చేశాడు. రింకూ ఈ ఇన్నింగ్స్ కేవలం భారీ షాట్లకే పరిమితం కాకుండా, వికెట్‌ను కాపాడుకోవడానికి, జట్టును పతనం నుంచి నిలబెట్టడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చింది.రింకూ సింగ్‌కు మరో యువ ఆటగాడు విప్రజ్ నిగమ్ (42 పరుగులు) నుంచి అద్భుతమైన సహకారం లభించింది. వీరిద్దరూ కలిసి ఏడో వికెట్ కోసం 122 పరుగుల అత్యంత ముఖ్యమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ విలువైన భాగస్వామ్యం కారణంగానే ఉత్తరప్రదేశ్ జట్టు చివరికి 450 పరుగుల మార్కును దాటగలిగింది. మ్యాచ్‌లో తమ పోరాటాన్ని కొనసాగించగలిగింది. ఈ సెంచరీతో రింకూ సింగ్ తన ఫస్ట్-క్లాస్ క్రికెట్ కెరీర్‌లో 3400 కంటే ఎక్కువ పరుగులు పూర్తి చేసుకున్నాడు. అతని సగటు 55 కంటే ఎక్కువగా ఉంది. ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో ఇది అతని 8వ సెంచరీ కావడం విశేషం. రింకూ సింగ్ 22 అర్ధ సెంచరీలు కూడా నమోదు చేశాడు. ఈ ఇన్నింగ్స్ ఆడిన సమయం టీమిండియాకు చాలా అనుకూలంగా ఉంది. స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా గాయం కారణంగా జట్టుకు అందుబాటులో లేకపోవడంతో, జట్టుకు ఒక నమ్మకమైన 'ఫినిషర్' అవసరం ఉంది. ఇలాంటి కీలక సమయంలో రింకూ సింగ్ దేశీయ క్రికెట్‌లో చూపిన ఈ అద్భుతమైన ప్రదర్శన, టీమ్ మేనేజ్‌మెంట్‌కు గొప్ప భరోసా ఇచ్చింది. రింకూ ఇప్పుడున్న ఫామ్ చూస్తుంటే, ఆస్ట్రేలియా జట్టు రాబోయే టీ20 సిరీస్‌లో అతన్ని ఎదుర్కోవడానికి కచ్చితంగా ప్రణాళికలు మార్చుకోవాల్సి వస్తుంది.





# ద రాజాసాబ్ మరోమారు విడుదల వాయిదా

ప్రభాస్ హీరోగా మారుతీ డైరెక్షన్ లో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టి.జి. విశ్వప్రసాద్ నిర్మించిన 'ద రాజాసాబ్' మూవీ పలు రిలీజ్ డేట్స్ మార్చుకుంది. ప్రస్తుతం సంక్రాంతి కానుకగా జనవరి 9వ తేదీన 'ద రాజాసాబ్' రానుందని వినిపిస్తోంది. అయితే ఈ డేట్ కూడా మారే అవకాశం ఉందని, ఈ సినిమా ఏకంగా సమ్మర్ కు షిఫ్ట్ అవుతోందని ఓ టాక్ వినిపిస్తోంది. దీంతో ప్రభాస్ ఫ్యాన్స్ అయోమయంలో పడ్డారు. ఎందుకంటే ఈ సినిమాతో పాటు ప్రభాస్ అంగీకరించిన చిత్రాల పరిస్థితి ఏంటనీ అభిమానులు తికమకలో ఉన్నారు. అయితే ప్రభాస్ ఓ పక్కా ప్రణాళికతో ముందడుగు వేస్తున్నారని కాబట్టి ఏ లాంటి ఆందోళన చెందవలసిన పనిలేదని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. 'ద రాజాసాబ్' పోస్ట్ పోన్ అవుతుందన్న మాట వినిపించడానికి ఓ కారణం ఉందని కొందరు చెబుతున్నారు. ఈ చిత్ర నిర్మాత టి.జి.విశ్వప్రసాద్ తమ నిర్మాణ సంస్థ ద్వారా టాప్ స్టార్స్ తో సినిమాలు తీసే ప్రయత్నంలో ఉన్నారు. అందులో భాగంగానే పవన్ కళ్యాణ్ తో ఓ మూవీ తీస్తాననీ అన్నారు. అంతేకాదు, పవన్ కళ్యాణ్ 'ఓజీ మూవీ రిలీజ్ అయినప్పుడు, సూపర్ హిట్ టాక్ తో సాగుతోన్న తమ 'మిరాయ్' మూవీని ఎత్తేసి మరీ 'ఓజీ' షోస్ వేయడానికి ఓకే చెప్పారు విశ్వప్రసాద్. ఈ నేపథ్యంలోనే రాబోయే సంక్రాంతి బరిలో చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబోలో వస్తోన్న 'మన శంకర వరప్రసాద్ గారు' కోసం తమ 'ద రాజాసాబ్'ను పోస్ట్ పోన్ చేస్తున్నారనీ వినిపిస్తోంది. అయితే ప్రభాస్ మాత్రం 'ద రాజాసాబ్'ను పూర్తి చేసిన వెంటనే హను రాఘవపూడి డైరెక్షన్ లో తాను నటిస్తున్న 'ఫౌజీ' షూటింగ్ లో పాల్గొంటారు. ఆ తరువాత నవంబర్ లో సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్ లో 'స్పిరిట్' మూవీలో ప్రభాస్ నటించబోతున్నారు. ఈ రెండు సినిమాలలో ఒకటి 2026 ద్వితీయార్ధంలో, మరోటి 2027లో వస్తుందనీ అంటున్నారు. ఫౌజీ, స్పిరిట్' మూవీస్ తరువాత గతంలోనే తాను అంగీకరించిన 'కల్కి -2', 'సలార్-2' చిత్రాలనూ ప్రభాస్ పూర్తి చేయవలసి ఉంది. వీటిలో ఓ సీక్వెల్ ను 2026లోనే ఆరంభిస్తారట. ఆ తరువాత 2027లో మరో సీక్వెల్ కు ముహూర్తం పెడతారు. అంటే ఈ సీక్వెల్స్ లో ఒకటి 2027లో విడుదలవుతుంది, మరోటి 2028లో వస్తుందని తెలుస్తోంది. వీటితో పాటే ప్రశాంత్ వర్మ డైరెక్షన్ లో ప్రభాస్ ఓ మూవీ చేయనున్నారని సమాచారం. ఇదిలా ఉంటే 'ద రాజాసాబ్' రిజల్ట్ ను బట్టి ఆ సినిమాకు కూడా సీక్వెల్ చేసే యోచన ఉందని అంటున్నారు.. ఇదే జరిగితే తెలుగునాట ప్రభాస్ 'సీక్వెల్ స్టార్'గా జేజేలు అందుకొనే పరిస్థితి నెలకొంటుంది.



# జోరు కొనసాగిస్తోన్న రష్మిక

ప్రస్తుతం పాన్ ఇండియా స్థాయిలో రష్మిక జోరు కనిపిస్తోంది. గతేడాది చివర్లో 'పుష్ప 2'తో బాక్సాఫీస్ బరిలో మెరుపులు మెరిపించిన ఈ నాయిక.. ఈ ఏడాది ఇప్పటికే 'ఛావా', 'కుబేర' చిత్రాలతో వరుస విజయాలు ఖాతాలో వేసుకుంది. ఇప్పుడామె రెండు వారాల వ్యవధిలోనే వరుసగా రెండు సినిమాలతో సినీప్రియుల్ని మురిపించేందుకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం ఆమె.. ఆయుష్మాన్ ఖురానా జంటగా ఆదిత్య సర్పోత్దార్ తెరకెక్కించిన బహుభాషా చిత్రం 'థామా'. 'ముంజ్యా', 'స్త్రీ 2' విజయాల తర్వాత మడాక్ హారర్ యూనివర్స్ నుంచి వస్తున్న కొత్త సినిమా కావడం.. ఇందులో రష్మిక బేతాళ ప్రపంచానికి సుందరిగా కనిపించనుండటం అందరిలోనూ ఆసక్తి రేకెత్తిస్తోంది. మరి ఈ చిత్రంతో ఆమె మరో విజయాన్ని ఖాతాలో వేసుకుంటుందా? లేదా? తెలియాలంటే ఈ నెల 21వరకు వేచి చూడక తప్పదు. ఈ సినిమా విడుదలైన మరో రెండు వారాలకే 'ది గర్ల్‌ఫ్రెండ్'గా మరో విభిన్నమైన చిత్రంతో సినీప్రియుల్ని పలకరించనుంది రష్మిక. ఇది ఆమెకి తొలి నాయికా ప్రాధాన్య సినిమా. రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించారు. దీక్షిత్ శెట్టి హీరో. భావోద్వేగాలతో నిండిన ఆహ్లాదకరమైన ప్రేమకథతో రూపొందిన ఈ చిత్రం నవంబరు 7న విడుదల కానుంది. ఇటీవలే విజయ్ దేవరకొండతో లవ్ ట్రాక్÷-ను ఎక్కించిన రష్మటిక సినిమాల్లో జోరు కొనసాగిస్తోంది.



# సరదాగా సాగే ప్రేమకథ కిరణ్ అబ్బవరం..కె ర్యాంప్



జయాపజయాలతో సంబంధం లేకుండా వరుస చిత్రాలు చేసుకుంటూ పోతున్నాడు హీరో కిరణ్ అబ్బవరం . ఇండస్ట్రీలో అడుగుపెట్టిన ఐదేళ్లలోనే పది చిత్రాలు పూర్తి చేశాడు. తన కథల ఎంపిక బాగా ఉన్నా ఏదో కలిసి రావడం లేదు. గతేడాది 'క' తో సూపర్ హిట్ అందుకున్న కిరణ్ తదుపరి 'దిల్‌రుబా'తో ఘోర పరాజయం ఎదుర్కొన్నాడు. ఇప్పుడు 'కె-ర్యాంప్' అంటూ వచ్చాడు. యుక్తి తరేజా కథానాయికగా జైన్స్ నాని దర్శకత్వంలో రాజేష్ దండా-శివ బొమ్మకు నిర్మించిన ఈ చిత్రం దీపావళి కానుకగా శనివారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. కుమార్ అబ్బవరం (కిరణ్ అబ్బవరం) పెద్ద వ్యాపారవేత కృష్ణ (సాయికుమార్) గారాల బిడ్డ. పెద్దగా చదువు అబ్బట్లేదని, అల్లరి చిల్లరిగా తిరుగుతున్నాడని కేరళలోని కాలేజ్ లో జాయిన్ చేస్తాడు తండ్రి. అక్కడ తొలి చూపులోనే మెర్సీ జాన్ (యుక్తి తరేజా)తో ప్రేమలో పడతాడు కుమార్. ఆమెకు జీవితకాలం తోడుంటానని వరమిచ్చేస్తాడు. అసలు మెర్సీ ఎవరు? ఏంటి? అని చూడకుండా ప్రేమలో దిగిన కుమార్ తన ప్రేయసికి ఉన్న సమస్యతో ఇబ్బందులకు గురవుతాడు. అసలు జాన్ కున్న సమస్య ఏంటి? వారిద్దరూ ఒకటయ్యారా? లేదా? అల్లరి చిల్లరిగా తిరిగే కుమార్‌కు తండ్రి విలువ తెలిసివచ్చిందా? అనేది ఈ సినిమా . చదువురాని కుర్రాడు, అతని ప్రేమ, ఆ తర్వాత వచ్చే చిక్కుముడులు రొటీన్ గా ఉండే సినిమా కథే. అయితే ఈ ప్రేమకథలో సమస్య అమ్మాయితోనో, అమ్మాయి కుటుంబంతోనో కాదు. అమ్మాయికి ఉన్న మానసిక రుగ్మత. దానిని హీరో ఎలా పరిష్కరించాడు. తన ప్రేమను ఎలా నిలబెట్టుకున్నాడు అన్నది ఎంటర్‌టెయిన్‌మెంట్ యాంగిల్ లో చూపించాడు దర్శకుడు. లాజిక్కులు వెతకొద్దని ముందుగానే చెప్పేశాడు. నిజం చెప్పాలంటే లాజిక్కులు లేకుండా నవ్వుకోవడానికి తీసిన సినిమా ఇది. ఫస్టాఫ్ అంతా కాలేజ్, ప్రేమాయణం, హీరోయిన్ సమస్యను రివీల్ చేయడంతో సోసోగా సాగింది. సెకండాఫ్ నుంచి స్పీడ్ అందుకుంది. ఫస్టాఫ్, సెకెండాఫ్ రెండింటిలో కూడా నరేశ్ పై చిత్రీకరించిన ట్రాక్ థియేటర్లలో నవ్వులు పూయించింది. నిజానికి ఈ ట్రాక్ నరేశ్ నిజజీవితానికి కూడా కనెక్ట్ అయ్యేలా ఉండటంతో మరింతగా పండింది. సెకండాఫ్ లో కామెడీ తో పాటు క్లైమాక్స్ లో ఎమోషన్స్ ఉండటంతో థియేటర్ నుంచి బయటకు వచ్చే ఆడియన్ ఫీల్ తో బయటకు వస్తాడు. ఇక హీరోయిన్, హీరో తండ్రికి సంబంధించిన సీన్స్ భావోద్వేగాన్ని కలిగిస్తాయి. ఇక అడల్ట్ జోక్స్ బోలెడు. అయితే చివరలో హీరోయిన్ మానసిక రుగ్మతకు చూపించిన సొల్యూషన్ కన్విన్ స్సింగ్ గానే ఉంది. జీవితంలో ఓ లక్ష్యం లేకుండా అల్లరి చిల్లరిగా తిరిగే కుర్రాడి పాత్రలో కిరణ్ అబ్బవరం బాగానే నటించారు. ఫస్ట్ టు లాస్ట్ కుమార్ పాత్రకు తగిన న్యాయం చేశాడు. ఈ చిత్రంలో భుజాలు కదుపుతూ ఓ కొత్త మేనరిజం మెయి÷-టనైన్ చేశాడు. నిజానికి అదొక ఎలివేషన్ లా ఉంది. మెర్సీ జాన్ పాత్రలో యుక్తి తరేజా కూడా చక్కగా చేసింది. సాధారణంగా కనిపిస్తూ.. తను అనుకున్నది సమయానికి జరగకపోతే నానా యాగీ చేసేసే డిజార్డర్ ఉన్న అమ్మాయిగా మెప్పించింది. గ్లామర్ గాను ఉంది, హీరోతో కెమిస్ట్రీ కూడా పండించింది. నరేష్ ఎప్పటిలాగే తన పని తాను చేసుకుపోయారు. ఆ పాత్రకు రాసిన సైటెర్లు, కామెడీ ట్రాక్స్ కి నవ్వని వారుండరు. దానికి తోడు మంచి ఎమోషనల్ సీన్స్ కూడా పడ్డాయి. హీరోకి తండ్రిగా, వ్యాపారవేత్తగా సాయి కుమార్ డీసెంట్ రోల్ ప్లే చేశారు. మెప్పించారు కూడా. హీరోయిన్ కి పెదనాన్నగా మురళీధర్ గౌడ్ ఇమిడిపోయారు. వెన్నెల కిశోర్ కనిపించింది కాసేపే అయినా రచ్చ రచ్చ చేశాడు. సతీష్ రెడ్డి మాసం సినిమాటోగ్రఫీ బావుంది. కేరళ విజువల్స్ బాగా క్యాప్చర్ చేశారు. సంగీత దర్శకుడు చేతన్ భరద్వాజ్ ఆర్ఆర్ పతాక సన్నివేశాల్లో ఎలివేట్ అయింది. పాటలు బాగుండి విజువల్గా ఆకట్టుకున్నాయి. రొటీన్ లవ్ స్టోరీ ని దర్శకుడు తెరకెక్కించిన విధానం బాగుంది. ఇక వినోదాన్ని, భావోద్వేగాలను మేళవిస్తూ సినిమా జైన్స్ నాని సినిమా తీసిన విధానం అందరినీ అలరిస్తుందనే చెప్పవచ్చు.

# కావాలనే ఐటమ్ సాంగ్ చేశా

## నిర్మొహమాటంగా చెప్పేసిన సమంత

ఇండస్ట్రీలో సమంత స్టార్ హీరోయిన్ గా ఏ రేంజ్ కు ఎదిగిందో అందరికీ తెల్సిందే. గత కొంతకాలంగా ఆమె సినిమాలకు దూరంగా ఉన్నా కూడా ఆమె స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని చెప్పవచ్చు. ఇక కొంతమంది హీరోయిన్లు తమ తప్పులను ఒప్పుకోవడానికి కష్టపడుతుంటారు. కానీ, సామ్ అలా కాదు.. తాను తప్పులు చేశానని బహిరంగంగా ఒప్పుకుంది. ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్ లో పాలుపంచుకున్న సమంత తన మనసులోని భావాలను ఏ మాత్రం దాచుకోకుండా చెప్పుకొచ్చింది. తన కెరీర్ బిగినింగ్ నుంచి ఇప్పటివరకు తన జీవితంలో జరిగిన ప్రతి విషయం ప్రజలకు తెలిసేలాగే జరిగిందని, ట్రోల్స్ ఎన్ని వచ్చినా ఎదుర్కొని నిలబడినట్లు తెలిపింది. ప్రతి ఒక్కరికీ ఓ ఆశయమంటూ ఉండాలని, అందుకు తగ్గ సదుద్దేశం కూడా తోడవ్వాలని సమంత చెప్పుకొచ్చింది. ఇక సామ్ కెరీర్ ను మార్చిన విషయం పుష్ప లో ఐటెం సాంగ్ చేయడం. ఇది ఆమెపై ట్రోలింగ్ ను మరింత పెంచింది. నాగ చైతన్యతో విడాకులు తీసుకున్నాకా బయట ఎక్కడా కనిపించని సామ్.. ఊ అంటావా.. ఊఊ అంటావా సాంగ్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అది పూర్తిగా తన డెసిషన్ అని చెప్పుకొచ్చింది. ఇప్పటివరకు మూస పాత్రలు చేసి కొత్తగా ఏదైనా చేయాలనుకున్నప్పుడు ఈ సాంగ్ ఆఫర్ వచ్చిందని, ఐటెంసాంగ్ చేస్తే ఎలా ఉంటుందో చూడడానికే ఆ సాంగ్ చేసినట్లు తెలిపింది. ఇక సామ్ తన బాడీ గురించి చెప్పుకొచ్చింది. తాను సెక్సీగా ఉంటానని నాకే అనిపించదని, అందుకే డైరెక్టర్స్ సైతం బోల్డ్ రోల్స్ ఇవ్వలేదని చెప్పుకొచ్చింది. ఇప్పటివరకు తన జీవితంలో ఎదురైన ఎదురుదెబ్బలను పాఠాలుగా గుర్తు చేసుకుంటూ ముందుకు సాగుతాననీ తెలిపింది. ప్రస్తుతం సామ్ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNIVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**